# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

ఆదివారం 24, నవంబర్ 2024 | 16 పేజీలు


## కాంగ్రెస్ ఐరన్ లెగ్ పార్టీ కులగణన పెద్ద బోగస్



- కాంగ్రెస్ సర్కార్‌పై బీజేపీ యుద్ధం ప్రకటించబోతోంది
- మహారాష్ట్రలో పట్టిన గతే రాష్ట్రంలో కాంగ్రెస్‌కు పట్టబోతుంది
- మోదీ అభివృద్ధి మంత్రం పనిచేసింది
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

2లో...

కరీంనగర్,ప్రభాతవార్త: కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో ప్రజా తిరుగుబాటు రాబోతోందన్నారు.

# ఎక్సైజ్ కనుసన్నల్లో బెల్ట్ షాపులు



**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త:** ఎవరి వాటా ఎంత.. ఎవరికి ఎంత ముడుపులు నెలనెలా వెళ్తున్నాయి. ఈ మామూళ్ల లెక్కలపై విచారణ జరిపే ఉన్నతాధికారులు ఆ శాఖలో కరువయ్యారు అనే సంకేతాలు కనిపిస్తున్నాయి. పాలకుల పుణ్యమా అని మంచినీళ్ళు దొరకని గల్లీలు ఉన్నాయేమో కానీ మందు దొరకని సందులు లేవు అని చెప్పడంలో అతిశయోక్తి లేదు. కరీంనగర్ జిల్లాలో మద్యం బెల్టు దుకాణాల వ్యాపారం మూడు పువ్వులు, ఆరు కాయలుగా విరాజిల్లుతోంది. వ్యాపారుల లాభాపేక్ష,అధికారుల అవినీతి పుణ్యమా అని బెల్టు వ్యాపారం జిల్లాలో జోరుగా సాగుతోంది. వాటిని అడ్డుకోవాల్సిన కరీంనగర్ జిల్లా మద్యనిషేధ,అబ్కారీ శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుండటం విమర్శలకు తావిస్తోంది.. జిల్లాలో 94 మద్యం దుకాణాలు ఉండగా, సుమారు వెయ్యికి పైగా బెల్టు దుకాణాలు నడుస్తున్నాయి.

ఎక్సైజ్ శాఖ,మద్యం వ్యాపారుల ప్రోత్సాహంతో కోట్లలో మద్యం అమ్మకాలు జిల్లాలో నడుస్తున్నాయి.

## ఎవరి వాటా ఎంత, లెక్కలు తెలేదేన్నడో..?

## స్పందించని ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్

2లో..

# విద్యార్థులకు పౌష్టికమైన ఆహారం అందజేయాలి

2లో...

- ఆహారంలో నాణ్యత లోపిస్తే కఠిన చర్యలు
- జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త** : విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందజేయాలని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ పేర్కొన్నారు.జిల్లా అధికారులతో ఫుడ్ సేఫ్టీ పైన సమీక్ష సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్. శనివారం రోజున కలెక్టరేట్ మిని కాన్ఫరెన్స్ హాల్‌లో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.

# రైతు సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రచారం చేయాలి

- మిగిలిన రైతులకు త్వరలోనే రుణ మాఫీ నిధులు జమా
- రైతుకు ప్రభుత్వం అందించే ప్రతి సహాయాన్ని వివరిస్తూ బోర్డులు ఏర్పాటు
- ధాన్యం కొనుగోలుపై అధికారులతో సమీక్షించిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు



2లో...

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: రైతులకు ప్రభుత్వం అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రచారం చేయాలని, సన్నాలకు బోనస్ ఎంత పడిందో ప్రజలకు తెలియజేయాలని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు.

# కాంగ్రెస్ ఐరన్ లెగ్ పార్టీకులగణన పెద్ద బోగస్





మొదటి పేజీ తురువాయి..

కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై బీజేపీ యుద్ధం ప్రకటించబోతోందన్నారు. మహారాష్ట్రలో ఎన్ని అబద్ధాలు ప్రచారం చేసినా కాంగ్రెస్ కూటమిని నమ్మలేదన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ అభివృద్ధి మంత్రమే పనిచేసిందన్నారు.గతంలో కంటే ఎక్కువ మెజారిటీ సీట్లు బీజేపీ కూటమికి కట్టబెట్టడమే ఇందుకు నిదర్శనమ్నారు. కాంగ్రెస్ ఐరన్ లెగ్ పార్టీ అని, ఆ పార్టీతో జతకట్టిన పార్టీలన్నీ మునిగిపోతున్నాయన్నారు. కాంగ్రెస్ కూటమి ముక్కలు కావడం ఖాయమన్నారు. తెలంగాణలోనూ కాంగ్రెస్ పార్టీలో లుకలుకలు మొదలుకాబోతున్నాయని జోస్యం చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టే అవకాశం, అవసరం బీజేపీకి లేదన్నారు....కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆ పార్టీ ఎమ్మెల్యేలు కూల్చుకుంటారని ఆరోపించారు.మహారాష్ట్ర ఎన్నికల ఫలితాల నేపథ్యంలో,శనివారం కరీంనగర్ లోని మహాశక్తి ఆలయ ఆవరణలో బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు...మహారాష్ట్ర ఎన్నికల్లో బీజేపీ కూటమి విజయ దుందుబి మోగించిందన్నారు.తెలంగాణలోని సర్వే సంస్థ"పీపుల్స్ పల్స్ చెప్పినట్లుగా ఎన్డీఏ కూటమికి అద్భుతమైన మెజారిటీ లభించిందన్నారు. మ్యాజిక్ ఫిగర్ దాటి 220పైగా సీట్లలో ఎన్డీఏ కూటమి విజయం సాధించబోతోందన్నారు.బీజేపీ గతంలో 105 స్థానాలు గెలిస్తే,ఈసారి 120 దాటబోతున్నయాన్నారు .కాంగ్రెస్ పార్టీకి గతం కంటే తక్కువ సీట్లు వచ్చినయన్నారు.. కాంగ్రెస్ కూటమి అడ్రస్ గల్లంతైందన్నారు. ఎన్ని అబద్ధపు ప్రచారాలు చేసినా జనం నమ్మలేదన్నారు. నరేంద్రమోదీ అభివృద్ధి మంత్రం పనిచేసిందన్నారు. మహారాష్ట్రలో గతంకంటే ఎక్కువ మెజారిటీ సీట్లు ఎన్డీఏ కూటమికి వచ్చాయన్నారు..కాంగ్రెస్ పార్టీ ఓట్లను చీల్చేందుకు ఎన్ని కుట్రలు చేసినా జనం నమ్మలేదన్నారు. మహారాష్ట్ర ప్రజలు ఐక్యత ప్రదర్శించి,హిందుత్వవైపు నిలబడ్డారన్నారు.. తెలంగాణ నుండి కాంగ్రెస్ పార్టీ డబ్బు సంచులు తీసుకెళ్లి మహారాష్ట్ర ఎన్నికల్లో ఖర్చు చేశారనీ తెలిపారు. అబద్దాలు, డబ్బుతో గెలవాలని చూశారు కానీ అవేమీ పని చేయలేదన్నారు.. ఒక్క మాటలో చెప్పాలంటే ఇచ్చిన హామీలను అమలు చేయకుండా తెలంగాణ, కర్నాటక ప్రభుత్వాల వైఫల్యాలే మహారాష్ట్రలో కాంగ్రెస్ కూటమి ఓటమికి ప్రధాన కారణమని స్పష్టం చేశారు. ఆయా రాష్ట్రాల్లో ఒక్క హామీని అమలు చేయకుండానే....అన్నీ చేసినట్లుగా కోట్లాది రూపాయల యాడ్స్ ఇచ్చి అబద్ధపు ప్రచారం చేయాలని చూసినా జనం నమ్మలేదన్నారు. తెలంగాణ కాంగ్రెస్ నేతలు మహారాష్ట్రలో తిష్టవేసి పోలింగ్ బూత్ ల వారీగా ప్రచారం చేసినా పట్టించుకోలేదన్నారు..వాస్తవాలు గ్రహించి కాంగ్రెస్ కూటమిని చావు దెబ్బ కొట్టారనీ తెలిపారు..మహారాష్ట్ర ప్రజలకు హ్యాట్సాఫ్ అన్నారు..కాంగ్రెస్ ఐరన్ లెగ్ పార్టీ అని,ఆ పార్టీతో జతకట్టిన పార్టీలన్నీ నిండా మునిగిపోతున్నయన్నారు.. కాంగ్రెస్ కూటమి చీలడం ఖాయమన్నారు..కూలిపోవడం తథ్యం,ఎందుకంటే ఐరన్ లెగ్ పార్టీతో ఎవరూ ఉండే అవకాశం లేదన్నారు.. తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి కూడా మహారాష్ట్రలో పట్టిన గతే పడుతుందన్నారు.. ఎందుకంటే ఒక్క హామీలను అమలు చేయలేదన్నారు..ఇప్పటికైనా ఇచ్చిన హామీలను ఎప్పుడు అమలు చేస్తారో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. మహిళలకు తులం బంగారం, స్కూటీ, నెలనెలా రూ.2500 లు ఎప్పుడు ఇస్తారో సమాధానం చెప్పాలన్నారు.రైతులకు ఇచ్చిన హామీలను ఎప్పుడు అమలు చేస్తారో చెప్పాలి, లేకుంటే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు తిరుగుబాటు చేయడం తథ్యమన్నారు...ఓటు అనే ఆయుధంతో కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెప్పడం ఖాయమన్నారు..తెలంగాణ ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయడానికి పైసల్లేవని చెబుతున్న కాంగ్రెస్ పార్టీ ఇక్కడ సొమ్మును తీసుకుపోయి మహారాష్ట్రలో ఖర్చు చేసిందన్నారు..కాంగ్రెస్ ప్రభుత్వంపై యుద్ధం ప్రకటించబోతున్నామన్నారు..రాష్ట్ర ప్రభుత్వంపై ప్రజా తిరుగుబాటు రాబోతోందన్నారు.. హామీలను ఎందుకు అమలు చేయడం లేదని ప్రజలు ఇప్పటికే ఎమ్మెల్యేలను నిలదీస్తున్నారనీ అన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ప్రస్తుతం గ్రామాల్లో తిరగలేని పరిస్థితి ఏర్పడిందనీ,ఒక్క పని కావడం లేదని ఎమ్మెల్యేలు కూడా అసంతృప్తితో ఉన్నారనీ తెలిపారు.. అందుకే ఆ పార్టీలో లుకలుకలు రాబోతున్నాయన్నారు.. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మేం కూల్చబోం,మాకు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఆ అవకాశం కూడా ఇవ్వరనీ ఎద్దేవా చేశారు.ఆ అవసరం కూడా మాకు లేదు,కాంగ్రెస్ ఎమ్మెల్యేలే వాళ్ల ప్రభుత్వాన్ని కూల్చేస్తారన్నారు. .కులగణన పెద్ద బోగస్, కులగణన ఫారంలపై పెన్సిల్ తో రాస్తున్నారాన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సర్కార్ సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించింది కదా,ఆ రిపోర్ట్ బయటపెట్టాలన్నారు..ఆ రిపోర్ట్ లేకపోతే,దానికైన సొమ్మంతా కేసీఆర్ నుండి రికవరీ చేయాలన్నారు..ఈవీఎంలపై ఆరోపణలు చేయడం సిగ్గు చేటన్నారు..ఈవీఎంలు మా చేతుల్లో ఉంటే జార్ఖండ్ లో బీజేపీ గెలిచేది కదా అని ప్రశ్నించారు..గతంలో తెలంగాణ, కర్నాటక, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ ఎట్లా గెలిచింది? ఇలాంటి ఆరోపణలను జనం నమ్మరన్నారు.

## జిల్లా కోర్టులో చోరీకి యత్నం

### కోర్టులో బయోమెట్రిక్ మిషన్ ధ్వంసం

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** ఎవరో గుర్తుతెలియని వ్యక్తి కరీంనగర్ జిల్లా కోర్టులోని రికార్డు గదిని, బయోమెట్రిక్ మిషన్‌ను ధ్వంసం చేసి, కోర్టు ఆవరణలో దొంగతనానికి ప్రయత్నించారని సీనియర్ సూపరింటెండెంట్ మజీద్, శనివారం కరీంనగర్ రెండవ పట్టణ పోలీసులకు పిర్యాదు చేశారు...పిర్యాదులో ఉన్న వివరాల ప్రకారం...శనివారం ఉదయం కోర్టు కార్యాలయానికి వచ్చినప్పుడు,రికార్డ్ రూమ్ తలుపు తాళం వంగి ఉందని, రికార్డు గదిని ఎవరో తెరిచేందుకు ప్రయత్నించినట్లు తెలిపాడు...అదేవిధంగా ఫ్యామిలీ కోర్టు దగ్గర బిగించిన బయోమెట్రిక్ మెషిన్ ధ్వంసమైందని, లేడీస్ వాష్ రూమ్‌లో కొంత బూడిద ఉందని తెలియజేశారు.ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు తగలబెట్టారని తెలిపారు.. కరీంనగర్ జిల్లా కోర్టు రికార్డు గది, ఫ్యామిలీ కోర్టు ఆవరణకు వెళ్లి సిబ్బందిని విచారించి పిర్యాదు చేశామన్నారు.. సీసీటీవీ ఫుటేజీని పరిశీలించగా శుక్రవారం రాత్రి సుమారు 8:45 గంటలకు ఎర్రచొక్కా, నీలిరంగు జీన్స్ ధరించిన ఓ వ్యక్తి సుత్తి, సీసా తదితరాలతో కోర్టు ఆవరణలో తిరుగుతూ ఫ్యామిలీ కోర్టు సమీపంలో బయోమెట్రిక్ మిషన్, సామగ్రిని ధ్వంసం చేసి కోర్టు ఆవరణలో చోరీకి ప్రయత్నించినట్లు గుర్తించమన్నారు.. ప్రిన్సిపల్ జిల్లా జడ్జి కరీంనగర్ అనుమతి తో పోలీసులకు పిర్యాదు చేశామన్నారు..పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ఎక్సైజ్ కనుసన్నల్లో బెల్ట్ షాపులు

మొదటి పేజీ తురువాయి..

ఎక్సైజ్ శాఖ,మద్యం వ్యాపారుల ప్రోత్సాహంతో కోట్లలో మద్యం అమ్మకాలు జిల్లాలో నడుస్తున్నాయి.బెల్టు వ్యాపారులు రోజుకు లక్ష కౌంటర్ వ్యాపారం



నిర్వహిస్తున్నారంటే ఏ స్థాయిలో అబ్కారీ అధికారుల అవినీతి మత్తు వుందో తెలుస్తుంది.జిల్లాలో కరీంనగర్ అర్బన్, రూరల్ ,తిమ్మాపూర్,హుజురాబాద్,జమ్మికుంట ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయాలు వుండగా అన్ని ప్రాంతాల్లో బెల్టు దుకాణాలు నడుస్తున్నాయి.అందులో గ్రామీణ ప్రాంతాలలో బెల్ట్ జోరు విస్తృతంగా కొనసాగుతున్నట్లు సమాచారం..బెల్టు షాపుల నుంచి ఎక్సైజ్ అధికారులకు,ప్రతినెల భారీగా మామూళ్ళు వస్తుడటంతోనే చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నట్లు విమర్శలు సైతం లేకపోలేదు . ఎక్సైజ్ అధికారులు టార్గెట్ లే లక్ష్యంగా వ్యాపారుల ద్వారా మద్యం అమ్మకాలు జరిపిస్తూ,వాటిని అమ్ముకునేందుకు అనధికారికంగా అనుమతులు ఇస్తున్నారు. అబ్కారీ శాఖ అధికారులు జిల్లాలో ఇంతలా బెల్ట్ షాపులు ప్రోత్సహిస్తున్న ఉన్నతాధికారులు స్పందించి,ఇంతవరకు విచారణ జరిపి, చర్యలు తీసుకోకపోవడంతో వారి ముడుపుల,వాటాలు ఎంత అనే అనుమానాలు ఉత్పన్నం అవుతున్నాయి. ఈ విషయమై జిల్లా ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులను వివరణ కోరేందుకు కార్యాలయానికి వెళ్ళగా అందుబాటులో లేరు.దీంతో పోన్ లో సంప్రదించే ప్రయత్నం చేయగా అధికారులు స్పందించలేదు..కేవలం రివ్యూకు మాత్రమే హాజరై,అనంతరం కార్యాలయాలకు అధికారులు రావడం లేదని సమాచారం.

## రైతు సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రచారం చేయాలి



మొదటి పేజీ తురువాయి..

శుక్రవారం రాత్రి మంత్రి శ్రీధర్‌బాబు సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ధాన్యం కొనుగోలుపై ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు, అదనపు కలెక్టర్ డి.వేణులతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పెద్దపల్లి రైతుల జిల్లా అని, ఇక్కడ పరిస్థితులు చాలా సున్నితంగా ఉంటాయని, ఇక్కడ ఎటువంటి ఇబ్బందులు రావద్దని అన్నారు. ధాన్యం కొనుగోలు అంశంపై ప్రభుత్వం చేస్తున్న పని క్షేత్ర స్థాయిలో రైతులను కనెక్ట్ అయ్యేలా చూడాలని మంత్రి ఆదేశించారు. సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ ప్రకటించడంతో రైతులకు అధికంగా లాభం చేకూరుతుందని, ప్రభుత్వం అమలుచేస్తున్న రైతు సంక్షేమ పథకాల ద్వారా ప్రతి రైతు ఎంత లబ్ధి పొందుతున్నాడో వివరాలతో గ్రామాలలో బోర్డులను ఏర్పాటు చేయాలని మంత్రి సూచించారు. రైతులకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రాధాన్యతను సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని, 2లక్షల రుణ మాఫీ, సన్న రకం వడ్లకు 500 రూపాయల బోనస్ పథకాల లబ్ధి పొందుతున్న రైతులతో వీడియోలు చేసి ప్రచారం చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. జిల్లాలో 51వేల 827 రైతులకు 372 కోట్ల 59లక్షల రూపాయల రుణ మాఫీ చేశామని అన్నారు. ఫ్యామిలీ గ్రూపింగ్, రేషన్ కార్డు వంటి సాంకేతిక కారణాల వల్ల రుణ మాఫీ కానీ రైతులకు కూడా త్వరలో రుణ మాఫీ అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ప్రస్తుత వానాకాలం 82శాతం మేర సన్న రకం వడ్ల పంట వస్తుందని అన్నారు. రైతులకు సన్న రకం వడ్ల బోనస్ వల్ల అధికంగా లబ్ధి చేకూరుతుందని అన్నారు. జిల్లాలో తేమ శాతం వచ్చిన నాణ్యమైన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి 24గంటల వ్యవధిలో రైస్ మిల్లులకు తరలించి ఓపిఎంఎస్ వెబ్‌సైట్‌లలో నమోదు చేస్తున్నామని, ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతులకు త్వరితగతిన చెల్లింపులు జరిగేలాచూస్తున్నామని అన్నారు. యూనియన్ బ్యాంక్‌లో 3వేల రైతులకు సాంకేతిక కారణాల వల్ల రుణ మాఫీ కాలేదని, ఈ అంశాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొని వెళ్లామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి ఆదిరెడ్డి, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి రాజేందర్, జిల్లా పౌరసరఫరాల సంస్థ మెనేజర్ శ్రీకాంత్, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

## విద్యార్థులకు పౌష్టికమైన ఆహారం అందజేయాలి

మొదటి పేజీ తురువాయి..

కోఆర్డినేటర్స్ రెస్పాన్స్ ఇన్సిడెంట్‌పై కమీషనర్ ఫుడ్ అండ్ సేఫ్టీ ఆదేశం ఆదేశాల క్రమంగా జగిత్యాల జిల్లాలో ప్రతి పాఠశాలలో ఆహార పదార్థాల నాణ్యత,వారికి ప్రతిరోజు వడ్డించే ఆహార పదార్థాలపై ప్రతి పాఠశాల యందు ఆహారం నాణ్యతగా ఉండేలా కమిటీలను సంబంధిత పాఠశాల విద్యార్థులకు హాస్టల్లో వడ్డించే ఆహార పదార్థాలపై నాణ్యత ఉండాలని,ఎటువంటి పొరపాట్లు చేయకుండా ప్రభుత్వం ద్వారా మీ నిర్దేశించిన ఆహార పదార్థాలను వడ్డించాలని కోరారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో గాని రెసిడెన్షియల్ స్కూల్లో గాని మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు అందించాలని పురుగులు పట్టిన బియ్యాన్ని కాకుండా నాణ్యతమైన బియ్యాన్ని గాని ముడి సరుకులు గాని నాణ్యమైనవి అందించాలని వాటిని అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు.ప్రతి రెసిడెన్షియల్‌లో స్కూల్లో ఫుడ్ సేఫ్టీ కమిటీ టెస్ట్ సేఫ్టీ కమిటీని ఏర్పాటు చేసి క్షేత్రస్థాయిలో ఫుడ్ 5 పాయిజన్ కేసులు జిల్లాలో జరగకుండా కావాల్సినన్ని చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు,బిఎస్ లత,గౌతంరెడ్డి,జిల్లా బిసి ఎస్సీ,వెల్ఫేర్,అధికారులు,ఆర్డీవోలు,మధుసూదన్,దివాకర్‌రెడ్డి,శ్రీనివాస్,డిఆర్డీవో రఘువరన్,జిల్లా సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



# మళ్లీ రగులుకున్న బోనస్ చిచ్చు

- సమ్మె నోటీసు ఇచ్చిన గుర్తింపు కార్మిక సంఘం.
- మాట మార్చిన యాజమాన్యం
- బయ్యపు మనోహర్ రెడ్డి.

పాలకుర్తి ప్రభాతవార్త.

మళ్లీ కేశోరామ్ సిమెంట్ కంపెనీలో బోనస్ చిచ్చు రగులుతుంది. శనివారం సాయంత్రం గుర్తింపు సంఘం అధ్యక్షుడు బయ్యపు మనోహర్ రెడ్డి కంపెనీకి సమ్మె నోటీసు అందజేశారు. సోమవారం నుండి నిరవధికంగా సమ్మె చేయనున్నట్లు ఆయన ప్రకటించారు. దీంతో కంపెనీలో మళ్ళీ బోనస్ స్విచ్ రగులుకుంది. యాజమాన్యం పై నమ్మకంతో తమ శాంతియుతంగా 10 రోజులపాటు నిరసన వ్యక్తం చేస్తే యాజమాన్యం తమను నమ్మించి మాట మార్చిందని ఆయన ఆరోపించారు. గతంలో ఉన్న మాదిరిగా తమ బోనస్ ఇవ్వాలని శాంతియుతంగా పది రోజులపాటు దీక్షలు చేస్తున్న తమను యాజమాన్యం నమ్మించి మోసం చేసిందని ఆయన ఆరోపించారు. దీక్ష శిబిరానికి వచ్చిన అధికారులు టాప్ మేనేజ్మెంట్ తో మాట్లాడుతున్నామని మెరుగైన బోనస్ కొరకు సహకరిస్తామని చెప్పి మాట మార్చడం యాజమాన్యం ద్వంద్వనీతికి నిదర్శనమని ఆయన ఆరోపించారు. కర్ణాటక రాష్ట్రం సేడం సిమెంట్ కంపెనీలో ఉన్న మాదిరిగా ఇవ్వాలని తాము డిమాండ్ చేస్తే అక్కడికి ఇక్కడికి పోలిక లేదంటూ యాజమాన్యం కొత్తరాగం ఎత్తడం సమంజసం కాదని అయినా ఆరోపించారు. తమ ఓపికను సహనాన్ని యాజమాన్యం పరీక్షిస్తుందని ఇది ఎంత మాత్రం న్యాయం కాదని యూనియన్ అధ్యక్షుడు మనోహర్ రెడ్డి ఆరోపించారు. సోమవారం నుండి కార్మికులంతా విధులు బహిష్కరించి కంపెనీ మెయిన్ గేట్ ముందు సమ్మె చేయడం జరుగుతుందని మెరుగైన బోనస్ వచ్చేంతవరకు తాము ఉపేక్షించేది లేదని ఆయన కార్మికులకు హామీ ఇచ్చారు. కొత్త యాజమా న్యంపై ఉన్న నమ్మకం పోయిందని ఆయన ఆరోపించారు. కంపెనీ ఎదుగుదలకు శ్రమిస్తున్న కార్మికులకు న్యాయం చేయరా అని ఆయన యాజ మాన్యాన్ని ప్రశ్నించారు. సోమవారం నుండి చేసే సమ్మెకు యాజమాన్యమే బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు. సోమవారం ఏం జరగబో తుంది. రెండు కార్మిక సంఘాలు సమ్మె నోటీసు ఇవ్వడం సోమవారం నిరవధికంగా కంపెనీ ముందు సమ్మెకు దిగుతున్నట్టు ప్రకటించడంతో సోమవారం కంపెనీలో ఏం జరగబోతుంది అనేది ప్రశ్నార్థకంగా మారింది. యాజమాన్యం రెండు



కార్మిక సంఘాల సమ్మె నోటీసును తేలికగా తీసుకోవడం పై రెండు కార్మిక సంఘాల్లో ఆగ్రహం వ్యక్తం అవుతుంది. శాంతియుతంగా తాము నిరసన కార్యక్రమాలు చేస్తూనే యాజమాన్యానికి సహకరిస్తున్నప్పటికీ యాజమాన్యం వైఖరి లో మార్పు రాకపోవడంపై గుర్తింపు కార్మిక సంఘం అధ్యక్షుడుమనోహర్ రెడ్డి, కాంట్రాక్టు కార్మిక సంఘం అధ్యక్షుడు కౌశిక హరి ఆగ్రహంతో ఉన్నారు. ఒక్కసారిగా గతంలో ఎన్నడు లేని విధంగా రెండు కార్మిక సంఘాలు ఒకేరోజు సమ్మెకు దిగుతున్నట్టు అల్టిమేట్ ఇవ్వడం తో కంపెనీలో పరిస్థితులు అంచనా వేయడం కష్టంగా మారింది. విధులకు హాజరు కాకుండా రెండు కార్మిక సంఘాలు అంటే దాదాపు 1500 మంది కార్మికులు ఒకేరోజు కంపెనీ ముందు నిరసనకుదిగుతుండడం గతంలో ఎన్నడు జరగలేదు. మరి యాజమాన్యం ఈ పరిస్థితిని ఏ విధంగా చక్కదిద్దుకుంటుందో వేచి చూడాల్సిన పరిస్థితి ఉత్పన్నమైంది.

## ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

కరీంనగర్ టౌన్, ప్రభాత వార్త:

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని, ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికే దక్కుతుందని సుడా చైర్మన్ చైర్మన్,నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.శనివారం కరీంనగర్ కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నరేందర్ రెడ్డి మాట్లాడారు..నెలకు 60 లక్షల మంది మహిళలు కరీంనగర్ జిల్లాలో ఉచిత బస్సు పథకాన్ని వినియోగించుకుం టున్నారని చెప్పారు. ఉచిత విద్యుత్ ద్వారా అక్టోబర్ నెల వరకు ఒక లక్షా యాభై ఆరు వేల విద్యుత్ కనెక్షన్ల లబ్దిదారులకు,ఆరు కోట్ల పైబిలుకు సబ్సిడీని ప్రభుత్వం డిస్కంలకు ఉచిత విద్యుత్ కోసం అందించిందన్నారు. 500 రూపాయలకే మహాలక్ష్మి పథకం ద్వారా గ్యాస్ సిలిండరును అందిస్తున్నామన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఆరోగ్యశ్రీ పథకాన్ని ఎత్తివేసే కుట్ర జరిగిందని అంతేగాక కార్పొరేట్ ఆస్పత్రులకు బకాయిలు చెల్లించనందువల్ల పేద మధ్యతగతి ప్రజలు కార్పొరేట్ వైద్యం కోసం విలవిలలాడారని తెలిపారు..కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఐదు లక్షలు ఉన్నా పరిమితిని పది లక్షలకు పెంచి కార్పొరేట్ హాస్పిటలకు ఆరోగ్యశ్రీ బిల్లులను నిత్యం చెల్లిస్తుం డడంతో పేదలు కార్పొరేట్ వైద్యాన్ని ఉచితంగా పొందగలుగుతున్నారని స్పష్టం చేశారు.. రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చిన మేరకు ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లను పేద, మధ్యతరగతి ప్రజల కోసం కేటాయించబోతుందన్నారు. రెండుసార్లు డబుల్ బెడ్రూం ఇండ్లు ఇస్తామని చెప్పి ఇవ్వకుండా మోసం చేసిన చరిత్ర బిఆర్ఎస్ పార్టీదన్నారు. ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ విద్యార్థులు ఒకే చోట కలిసి చదువుకునే విధంగా ఇంటిగ్రేటెడ్ గురుకులాలను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుకు శ్రీకారం చుట్టిందన్నారు.. గురుకులాల్లో విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని సంకల్పంతో ఇటీవలే 40 శాతం డైట్ మెస్ ఛార్జీలను పెంచి విద్యార్థులకు అండగా నిలిచిందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఏనాడు గురుకులాల విద్యార్థుల బాగోగులను పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఇప్పటికీ 60 వేలకు పైగా ఉద్యోగాలను భర్తీ చేసిందన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలు పాలించి ఏ ఒక్క నోటిఫికేషన్ వేయకుండా నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడిందన్నారు.. రేవంత్ రెడ్డి సర్కార్ వచ్చాక ప్రభుత్వ ఉద్యోగాలు రాసే అభ్యర్థులకు వయస్సు పరిమితిని కూడా పెంచిందని గుర్తు చేశారు. ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ ద్వారా ఉద్యోగాలను భర్తీ చేసే ప్రక్రియకు కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. కరీంనగర్ జిల్లాలో



71వేల16వందల మందికి రైతు రుణమాఫీ జరిగిందన్నారు. ఒక్క కరీంనగర్ జిల్లాలోనే సన్నపు వరి ధాన్యానికి 7కోట్ల 90లక్షల రూపాయల బోనస్ ను రైతుల ఖాతాలకు జమ చేశామన్నారు.మద్దతు ధర 216 కోట్ల 25 లక్షల రూపాయలు ఇప్పటివరకు రైతుల ఖాతాలో జమ చేసిందన్నారు.. రైతులను, మహిళలను, అన్ని వర్గాలను ఆదుకుంటున్న ఘనత కాంగ్రెస్ పార్టీదన్నారు. బిఆర్ఎస్ నాయకుల మాటలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు.బిజెపి కేవలం కౌంటర్ ప్రకటనలిచ్చుడు తప్ప కేంద్రంలో అధికారంలో ఉండి కూడా ఏ ఒక్క పని చేయని అసమర్థ పార్టీ అని అన్నారు. బండి సంజయ్ కుమార్ కేంద్ర మంత్రిగా ఉండి కూడా కరీంనగర్ కు ఏమీ చేయలేక పోతున్నారని ఒకసారి ఆత్మ విమర్శ చేసుకోవాలని హితవు పలికారు. ఈ విలేఖరుల సమావేశంలో సమద్ నవాబ్,కొరివి అరుణ్ కుమార్,శ్రవణ్ నాయక్, దండి రవీందర్, పోరండ్ల రమేష్,షబానా మహమ్మద్, రజిత రెడ్డి,మేకల నర్సయ్య,జీడి రమేష్,నెల్లి నరేష్,పెద్దిగారి తిరుపతి, లయక్,సలీం,ముల్కల కవిత, యనమల మంజుల,ఊరడి లత,అస్తపురం తిరుమల,మహా లక్ష్మి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్ష.... జరిమానా తప్పదు

సిఐ వీర ప్రసాద్

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:

మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్ష.... జరిమానా తప్పదని వేములవాడ పట్టణ సిఐ వీర ప్రసాద్ తెలిపారు. వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించగా 24 మంది మందు బాబులు పట్టబడగా వారిని వేములవాడ పోలీసులు శనివారం కోర్టులో ప్రవేశపెట్టగా 24 మందిలో ముగ్గురికి ఒక రోజు జైలు శిక్ష, 1000 రూపాయల జరిమానా, ఇద్దరికి రెండు రోజుల జైలు శిక్ష, రూ. 1500, 19 మందికి ఒక్కొక్కరికి 1500 రూపాయల జరిమానా విధిస్తూ వేములవాడ జెఎఫ్‌సిఎం మెజిస్ట్రేట్ జ్యోతిర్మయి శనివారం తీర్పు వెల్లడించినట్లు టౌన్ సిఐ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ లో డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన మందు బాబులకు పట్టణ సిఐ, ట్రాఫిక్ ఎస్ఐ ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించి వారితో ఇంకెప్పుడు మద్యం సేవించి వాహనాలు నడపమని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ.... ప్రతిరోజు పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, వాహన తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని, మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన వారికి వారి తల్లిదండ్రులు, లేదా కుటుంబ పెద్దల సమక్షంలో కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపి పట్టుబడితే భవిష్యత్తులో వచ్చే ఉద్యోగ అవకాశాలు కానీ, ఉపాధి అవకాశాలకు పోలీస్ వెరిఫికేషన్ సమయంలో ఇబ్బందులు కలుగుతాయని, ట్రాఫిక్, రోడ్డు భద్రత నియమ, నిబంధనలను ఉల్లంఘిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# నేరాలు-దారుణాలు

## అగ్నిప్రమాదంలో ఇల్లు దగ్ధం

మెటుపల్లి, ప్రభాతవార్త:

మండలం లోని జగ్గాసాగర్ గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల శనివారం సార గంగారెడ్డి కి చెందిన ఇల్లు అగ్నిప్రమాదం సంభవించి దగ్ధమైంది.వివరాల్లోకి వెళితే.. బాధితుడు, గ్రామస్తుల కథనం ప్రకారం.. గంగారెడ్డి కుటుంబ సభ్యులు వ్యవసాయ పనుల నిమిత్తం ఇంటికి తాళం వేసి వెళ్లగా.. ఇంట్లో నుండి పొగలు రావడం చుట్టుపక్కల వారు గమనించి ఇంటి యజమాని కి,ఫైర్ స్టేషన్ కు సమాచారం అందించారు. ఫైర్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని ఫైర్ ఇంజన్ సహాయంతో మంటలను ఆర్పీ వేశారు. పెంకుటిల్లు కావడంతో ఇంటి పై భాగం పూర్తిగా దగ్ధమైంది, ఇంట్లో విలువైన వస్తువులు సైతం కాలిపోయాయి. ఇట్టి అగ్నిప్రమాదం లో సుమారు రూ.5 లక్షల వరకు నష్టం వాటిల్లిందని.. ప్రభుత్వం బాధితుణ్ణి ఆదుకోవాలని గ్రామస్తులు వేడుకున్నారు.

## సైబర్ నేరస్తుని అరెస్ట్

కరీంనగర్ టౌన్, ప్రభాత వార్త:

ఢిల్లీ ఎయిర్ పోర్ట్ కస్టమ్స్ విభాగం నుంచి ఫోన్ చేస్తున్నామని కరీంనగర్ లోని ఓ బాధితురాలికి ఫోన్ చేసి, పార్సిల్ వచ్చిందని అందులో ఏటీఎం కార్డులు డ్రగ్స్ లభ్యమయ్యాయని ఢిల్లీ పోలీసులు రమ్మంటున్నారని బెదిరించారు. సైబర్ పోలీసుల కథనం మేరకు... ఫోన్ కాల్ తో భయపడిన ఆ మహిళ వారి మాయ మాటలకు భయపడి రెండుసార్లు వారు చెప్పిన బ్యాంక్ అకౌంట్ లలో 21 లక్షలు ఎనభై వేలు డిపాజిట్ చేసింది.డబ్బులు పంపించే సమయంలో మోసం చేస్తున్నారని గుర్తించలేకపోయిన ఆ మహిళ తర్వాత గుర్తించి వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్లైన్ సెంటర్ 1930 కు కాల్ చేసి ఫిర్యాదు చేసింది. సైబర్ క్రైమ్ కు పిటిషన్ రాగానే కరీంనగర్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ డీఎస్పి నర్సింహారెడ్డి వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. కేసు విచారించే సమయంలో నేరస్తుడు ఒరిస్సా రాష్ట్రానికి సంబంధించిన బ్యాంక్ అకౌంట్లలో డబ్బులను ట్రాన్స్ఫర్ చేశారని గుర్తించి డీఎస్పీ నరసింహారెడ్డి ఆదేశాల మేరకు సైబర్ క్రైమ్ సబ్ ఇన్స్పెక్టర్ వంశీకృష్ణ సిబ్బందితో కలిసి ఒరిస్సా రాష్ట్రంలోని భువనేశ్వర్ జిల్లాలో తలదాచుకున్న సదాన్షు శేఖర్ మహంతిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుడిని విచారించగా భువనేశ్వర్ లో వ్యాపారం చేస్తున్నట్లు నటించి పంజాబ్ నేషనల్ బ్యాంకులో తన అన్న అయిన సర్వేశ్వర్ మహంతి తో కలిసి బ్యాంక్ అకౌంట్ ను ఓపెన్ చేయడం జరిగిందని తెలిపాడు. బాధితులకు పంజాబ్ నేషనల్ బ్యాంక్ అకౌంట్ నంబర్ చెప్పడం ద్వారా వారు డబ్బులను పంజాబ్ నేషనల్ బ్యాంక్ అకౌంట్ కు పంపించేవారని విచారణలో తెలిపారు. నిందితుడు సదాంషు శేఖర్ మహంతి ని కోర్టుల హాజరు పరిచి రిమాండ్ కు తరలించామని పోలీసులు తెలిపారు... అతని అన్న అయిన సర్వేశ్వర మహంతి ఢిల్లీ పోలీసు లో ఆధీనంలో ఉన్నాడని సైబర్ క్రైమ్ ఏసిపి నరసింహారెడ్డి తెలిపారు.నేరం చేయడానికి ఉపయోగించిన పంజాబ్ నేషనల్ బ్యాంక్ అకౌంట్ పైన దాదాపు 24 కేసులు ఉన్నాయని వివరించారు..తెలంగాణ రాష్ట్రంలో మూడు జిల్లాలలో ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ ,తమిళనాడు, బీహార్,హర్యానా, కర్ణాటక , మహారాష్ట్రలో కూడా వీరి పైన కేసులు ఉన్నాయని పోలీస్ అధికారులు తెలిపారు...సైబర్ నేరస్తుడిని చాకచక్యంగా పట్టుకున్న సిబ్బందిని సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ షికాగోయల్ , కరీంనగర్ సైబర్ క్రైమ్ డీఎస్పి నర్సింహారెడ్డి అభినందించారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

వెల్గటూర్,ప్రభాతవార్త :

వెల్గటూర్ మండలంలోని స్తంభంపల్లి వద్ద రాష్ట్ర రహదారిపై శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో పాలకుర్తి మండలంలోని కుక్కలగూడూర్ గ్రామానికి చెందిన ముగ్గురు యువకులకు తీవ్ర గాయాలయ్యాయి.ద్విచక్ర వాహనంపై రాయపట్నం నుండి కుక్కలగూడూర్ వెళ్తున్న క్రమంలో ట్రాక్టర్ బలంగా ఢీకొట్టగా ఈ ప్రమాదంలో ముగ్గురు యువకులు తీవ్రంగా గాయ పడగా,కొన ఊపిరితో ఉన్న వారిని పోలీసులు హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు.ముగ్గురు యువకులు డిగ్రీ చదువుతున్నారు.ఈ ప్రమాదంలో ఒక యువకుడు మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.మిగతా ఇద్దరు ఆసుపత్రిలో ప్రాణాపాయ స్థితిలో ఉన్నట్లు బంధువులు తెలిపారు.ధర్మపురి సిఐ రాంనర్సింహారెడ్డి,ఎస్సై ఉమాసాగర్ వివరాలను సేకరించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఎస్సారెస్పీ కాలువలో గుర్తుతెలియని శవం లభ్యం

చొప్పదండి ప్రభాతవార్త

మండల పరిధిలోని రాగంపేట గ్రామంలోని ఎస్సారెస్పీ కాలువలో గుర్తు తెలియని శవం లభ్యమైనట్లు చొప్పదండి ఎస్సై గొల్లపల్లి అనూష తెలిపారు లష్కర్ గా విధులు నిర్వహిస్తున్న కనకయ్య కాలువలో ఉన్న గుర్తుతెలియని శవాన్ని చూసి రాగం పేటపంచాయతీ కార్యదర్శి అనిల్ కు సమాచారం అందించగా ఆయన పోలీసులకు సమాచారం అందించినట్లు తెలిపారు శవం పూర్తిగా కూలిపోయి ఉందని ముఖము భాగము అస్తిపంజరంగా గుర్తుపట్ట లేకుండా ఉన్నట్లు తెలిపారు పురుషుని శవముగా తెలిపారు వయస్సు సుమా రుగా 40 సంవత్సరాల నుండి 50 సంవత్సరాల వరకు ఉండవచ్చుని తెలి పారు నలుపు రంగు తో పుట్టించబడిన ప్యాంటు ఉన్నట్లు తెలిపారు.

# శ్రీసత్యసాయిబాబా 99వ జయంతి వేడుకలు

కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త



పట్టణంలోని శ్రీభగవాన్ సత్యసాయి సేవా ట్రస్ట్ కల్లూర్ రోడ్డు రైల్వే కోరుట్ల శ్రీభగవాన్ సత్యసాయి సేవా ట్రస్ట్ సమితి ఆధ్వర్యంలో భగవాన్ శ్రీసత్యసాయిబాబా 99 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ నర్సింగరావు, సీనియర్ నాయకులు కృష్ణారావు తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. సత్యసాయి మందిర భూదాత వేముల మాణిక్యం-లక్ష్మీబాయిలను ఘనంగా సత్కరించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ఫౌండర్ వేముల మాణిక్యం, గుండేటి ఆనంద్, ఉప్పులకు సత్యనారాయణ, గోనె సదానందం, సదాశివరాజ్, చింత రూపలత, చింత అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## మేడిపల్లిలో...

మేడిపల్లి : శ్రీశ్రీశ్రీసత్యసాయి బాబా 99వ జన్మదిన కార్యక్రమం మండలంలోని కొండాపూర్ గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జన్మదిన కేక్‌కట్ చేశారు. అనంతరం కొండాపూర్ సమితి ఆధ్వర్యంలో పల్లకి ఊరేగింపు చేపట్టారు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ కన్వీనర్ గణేష్, యూత్ కోడినేటర్ శ్రీగాదె రత్నాకర్‌చారి, గ్యాదే చంద్రశేఖర్, జగదీశ్వర్, రాజయ్య, మహిళా కన్వీనర్ మేన్నేని గంగమ్మ, గిరిజా, అనుమల్ల గంగమ్మ, హరిత, సుమలత, హాసిని తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త



## కియో స్టేట్ ఉపాధ్యక్షునిగా అబ్దుల్ మొయిస్

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



పట్టణంలోని కియో స్టేట్ జనరల్ సెక్రటరీ మల్యాల రామస్వామి ఆదేశాల మేరకు జిల్లా కరాటే బాడీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఛైర్మన్ మరిపల్లి లింగయ్య, పల్లెపు మెగిలి, ఉపాధ్యక్షులుగా అబ్దుల్ మొయిన్, సామల ప్రవీణ్‌కుమార్, సలహాదారులుగా అరుమల రమేష్, అడ్వకేట్ అడ్వైసర్ గమ్ముల హరీష్, యాటకర్ల నవీన్, నెలగిరి వికాస్‌రావ్, నరేష్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎలక్షన్ అబ్జర్వర్‌గా బొల్లి ఐలయ్య గారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ఎన్నికకు పూర్తి బాధ్యత అయోధ్య స్పోర్ట్ కరాటే డో ద్వారా జరిగింది.

## హిందూధర్మం, దేశం పట్ల దిశానిర్దేశం

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని శ్రీసరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో విద్యార్థులకు హిందూ ధర్మం, దేశ ధర్మం పట్ల ఎలాంటి భూమిక వహించాలో విద్యార్థులకు వేముల సంతోష్ దిశా నిర్దేశం చేశారు. భవిష్యత్‌లో యువకులు సమాజంలో దేశ ధర్మ కోసం పోరాడే విధంగా ఎందరో మహనీయుల చరిత్రను విద్యార్థులకు తెలియజేశారు. అమ్మాయిలు, అబ్బాయిలు విద్యతో పాటూ సంస్కారం నేర్చుకుంటూ మన శ్రీసరస్వతీ విశ్వమందిర్ విద్యార్థులు బయట ప్రపంచంలో ఎక్కడ చెడు మార్గంలో ప్రయాణించిన వారికి మంచి దిశా నిర్దేశం కలిగేలా సంస్కృతి, సాంప్రదాయాలు చెప్పవలసిన బాధ్యతపై విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపు వెంకటేష్, కరస్పాండెంట్ నీలి శ్రీనివాస్, ప్రబంధకారిని కార్యదర్శి వనపర్తి చంద్రమోహన్, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప ఆలయ అభివృద్ధి పనులకు విరాళం

కోరుట్ల, ప్రభాతవార్త



మా స్రో విద్యాసంస్థల కరస్పాండెంట్ ఆకుల రాజేష్ కథలాపూర్ మాస్రో ప్లే స్కూల్‌లో నిర్వహించిన అయ్యప్ప పడిపూజ సందర్భంగా కోరుట్ల అయ్యప్ప దేవాలయ అభివృద్ధి పనులకు గానూ రూ. 21వేల 116లు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్ గురుస్వామి మాట్లాడుతూ సుమారు 60లక్షల వ్యయంతో నిర్మిస్తున్న అయ్యప్ప దేవాలయ ప్రహరీగోడ, అర్చకులు, సిబ్బందికి, స్వాముల నిలయం ఏర్పాటుకు పనులను ప్రారంభించామని దాతలు, శాశ్వత సభ్యులు ధన, వస్తు , రూపేణా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కోశాధికారి జుంబర్తి రమేష్, ఉపాధ్యక్షులు గట్ల ఆనంద్, సహాయ కార్యదర్శి కాసు క్రాంతి కుమార్, సాంస్కృతిక, ప్రచార కార్యదర్శులు ఆరె లక్ష్మీనారాయణ, చలిగంటి వినోద్‌కుమార్, ఆడిటర్ నీలి శ్రీనివాస్, గౌరవ సలహాదారు రాజగోపాల్, గురుస్వామి చిన్నారెడ్డి, అయ్యప్ప దీక్షాపరులు పాల్గొన్నారు.

## ఈపి ఆపరేటర్ల సమస్యను స్ట్రక్చర్ సమావేశంలో మాట్లాడుతాం

గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణిలో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేసే స్ట్రక్చర్ మీటింగ్ ఈ నెల 28న కొత్తగూడెంలో జరుగుతాయని, అందులో ఈపి ఆపరేటర్ల సమస్యలను కూడా మాట్లాడుతామని గుర్తింపు సంఘం ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి వైవి.రావు, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామిలు అన్నారు. గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. సింగరేణిలో గత పది సంవత్సరాల నుంచి స్ట్రక్చర్ సమావేశాలు జరగలేదని, దాని వల్ల కార్మికుల అనేక సమస్యలు పరిష్కారం కాక పెండింగ్‌లో ఉన్నాయని వారు పేర్కొన్నారు. ఈ సమావేశంలో నాయకులు జూపాక రాంచందర్, కందుకూరి రాజారత్నం, జిగురు రవీందర్, ఎం.రాంచంద్రా రెడ్డి, గండి ప్రసాద్, గుర్రం ప్రభుదాస్, ఏలేశ్వరం సత్యనారాయణ, రాంమోహన్, తదితరులున్నారు.

## ఈ నెల 26న దేశవ్యాప్త నిరసనను జయప్రదం చేయాలి

కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త



రైతులు, కార్మికులు ప్రజల జీవనోపాదుల రక్షణకు 26న దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని కేంద్ర, రాష్ట్ర కార్మిక రైతు సంఘాల పిలుపును జయప్రదం చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాయింట్ ప్లాట్ ఫ్రామ్ ఆఫ్ గ్రేడ్ యూనియన్ సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా కోరుట్ల డివిజన్ కేంద్రంలోని సి.ప్రభాకర్ భవన్‌లో జిల్లా నేతలతో సదస్సు జరిగింది. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేయటం నిలిపివేయాలని 8గంటల నుండి 12గంటల పని విధానాన్ని పరోక్షంగా లేబర్ కోడ్‌లను అందుబాటులో తెచ్చిందన్నారు. కనీస వేతనాలు రూ. 26వేల పెన్షన్ రూ. 10వేలు అందరికీ ఇవ్వాలని గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని 200రోజులకు పెంచాలని రైతు భరోసాను వానాకాలం యాసంగి పంటలకు ఇవ్వాలని మేనిఫెస్టో ప్రకారం పంటల బోనస్ ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుతారి రాములు, ముక్రమ్, తిరుపతినాయక్, శంకర్, రాంబాబు, భూమేశ్వర్, లక్ష్మీ, మౌలానా, విశ్వనాథం, భీమయ్య, చౌదరి, సమీర్ తదితరులు పాల్గొన్నారు.

## హమాలీ కార్మికుల ఆందోళనకు మద్ధతుగా ప్లేకార్డులతో నిరసన

గోదావరిఖని, ప్రభాతవార్త.

గోదావరిఖని కూరగాయల మార్కెట్‌లో హమాలీ కార్మికులకు కూలీ రేట్లు పెంచాలని అడిగితే పెంచకుండా హోల్ సేల్ వ్యాపారులు హమాలీ కార్మికులను దొంగలుగా చిత్రీకరిస్తూ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం, వారిని బూతులు తిట్టడం ఏం సంస్కృతని, హమాలీ కార్మికులపై చేసిన ఫిర్యాదు వెనక్కి తీసుకొని వారికి కూలీ రేట్లు పెంచాలని సిపిఐ అనుబంధ సంస్థ దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ మద్దెల దినేష్ డిమాండ్ చేశారు. శనివారం గోదావరిఖని కూరగాయల మార్కెట్‌లో హమాలీ వర్కర్స్ చేస్తున్న ఆందోళనకు ఆయన మద్దతు తెలుపుతూ హోల్ సేల్ వ్యాపారుల కార్మిక వ్యతిరేక విధానాలపై ప్లేకార్డులతో నిరసన తెలిపారు. అనంతరం డిహెచ్‌పిఎస్ నగర కార్యదర్శి ఎర్రల రాజయ్య, హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు, ఎఐటియుసి నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.ఎ.గౌస్‌తో కలిసి మాట్లాడారు. హమాలీలకు కూలీరేట్లు పెంచకుంటే ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కండె లక్ష్మయ్య, రాంచందర్, సతీష్, జానిమియా తదితరులున్నారు.



## కుక్కల బెడద తీర్చిన కమీషనర్ తిరుపతి

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త

పట్టణంలోని 31వ వార్డులో గత కొద్ది రోజులుగా కుక్కల బెడదతో వార్డు ప్రజలు భయభ్రాంతులకు గురౌతున్నారు. ఇట్టి విషయాన్ని సంబంధిత వార్డు కౌన్సిలర్ పెండెం గణేష్ మున్సిపల్ కమీషనర్ బట్టు తిరుపతికి విన్నవించారు. స్పందించిన ఆయన సనాంత్ర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కుక్కలను పట్టుకొని జగిత్యాలలోని ఎనిమల్ కేంద్రానికి తరలించారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్‌పెక్టర్ అశోక్, జవాన్ రాజుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీసరస్వతీ శిశుమందిర్ విద్యార్థుల ఫీల్డ్ ట్రిప్

కోరుట్ల, ప్రభాతవార్త

పట్టణంలోని శ్రీసరస్వతీ శిశుమందిర్ విద్యార్థులు ఫీల్డ్ ట్రిప్‌లో భాగంగా



మెట్‌పల్లి పట్టణంలోని ఫైర్ స్టేషన్‌ను శనివారం సందర్శించారు. విద్యార్థులు మొదటగా ఫైర్ స్టేషన్ యొక్క అధికార యంత్రాంగాన్ని కలిసి ఫైర్ ఇంజన్ వాహనం యొక్క ప్రత్యేకత, వారి విధులను అత్యవసర పరిస్థితుల్లో అగ్ని ప్రమాదం జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మంటలను ఆర్పడానికి ఉపయోగించే పరికరాలను ఎలా వాడాలో, ధైర్యంతో ఎలా పోరాడాలి అనే విషయాలపై విద్యార్థులకు వివరించారు. వ్యవసాయ భూములు కానీ మామిడి తోటలలో గానీ అగ్నిప్రమాదం జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, గృహాలలో జరిగే షార్ట్ సర్క్యూట్ జరిగే అగ్ని ప్రమాదాల నివారణకు చేపట్టే తక్షణ చర్యలను విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు అన్నింటికి సందర్శించిన తర్వాత వారికి వచ్చిన సందేహాలను అన్నింటినీ ఫైర్ సేఫ్టీ అధికారులు సమాధానాలు చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బైక్ ప్రమాదంలో సదానందం అనే వ్యక్తి మృతి

కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ మండలం శనిగరం గ్రామానికి చెందిన మాదాసి సదానందం (50) నవంబర్ 18న రాత్రి శనిగరంలోని వెంగళ సాంబమూర్తి ఇంటి ముందు రోడ్డు పక్కన నిలబడి ఉన్నాడు. అప్పుడు ఏపి 36 ఏసి 8770 నంబర్ గల టూ వీలర్ బైక్ ను రాగల రాజు అతివేగంగా, అజాగ్రత్తగా నడుపుతూ వచ్చి మాదాసి సదానందం ని ఢీకొట్టాడు. దీని ఫలితంగా సదానందం కు తలకు, ముఖానికి తీవ్ర గాయాలు అయ్యాయి. అతనిని 108 అంబులెన్స్‌లో వరంగల్ లోని ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శనివారం మరణించాడు. ఈ సంఘటన పై సదానందం సోదరుడు మాదాసి కుమారస్వామి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిందితుడు రాగల రాజు పై కేసు నమోదు చేసినట్లు సిఐ హరికృష్ణ తెలిపారు.

# తల్లిదండ్రులను విస్మరిస్తే జైలుకే

## జగిత్యాల ఆర్డీవో మధుసూదన్

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



వయోవృద్ధులైన కన్నతల్లి దండ్రుల పోషణ,సంరక్షణ బాధ్యత పిల్లలదే అని విస్మరిస్తే శిక్షార్హులేనని,జైలు శిక్ష,జరిమానా తదితర చట్టప రమైన చర్యలు తప్పవని జగి త్యాల డివిజన్ ఆర్డీవో, వయోవృద్ధుల ట్రిబ్యునల్ చైర్మన్ పి.మధుసూదన్ హెచ్చరిం చారు. శనివారం ఆర్డీవో ఛాంబర్లో వయోవృద్ధుల పోషణ,సంరక్షణ చట్టం సెక్షన్ 2బి,సెక్షన్ 4(1),సెక్షన్ 24 కింద నమోదు అయిన కేసుల్లో కొడుకులు,కోడళ్ళు, కూతుర్లు, మనుమలు ఆర్డీవో ట్రిబ్యునల్ కోర్టు ముందు విచారణకు హాజరయ్యారు.విచారణల్లో మల్యాల మండలం రామన్నపేట గ్రామానికి చెందిన పంజాల దుంపేటి,జగిత్యాల రూరల్ మండలం వెల్దుర్తి గ్రామానికి చెందిన బోధనవు లక్ష్మిరాజం, సారంగాపూర్ మండలం సారంగాపూర్ గ్రామానికి చెందిన ఆశిరెడ్డి సుగుణమ్మ,మల్యాల మండలం మల్యాల గ్రామానికి అరికొప్పుల శంకరమ్మల ఫిర్యాదులపై వారి కొడుకులను, కూతుర్లను, మనుమలను, ఆర్డీవో విచారించారు. తమ కుమారుల నుంచి పోషణ,వైద్య ఖర్చులు, ఆస్తులు తిరిగి ఇప్పించాలనే కేసుల్లో ఆ వృద్ధుల తరపున సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ తన వాదనలు ఆర్డీవోకు వినిపించారు. కొడుకులు, కోడళ్లకు, మనుమలకు ఆర్డీవో ఫిర్యాదుదారుల, కొడు కులు,కోడళ్లకు, మనుషులకు ఆర్డీవో కౌన్సిలింగ్ చేశారు. అనంతరం ఆర్డీవో ఫిర్యాదుదారుల, కొడుకుల, కోడళ్ళ,కూతుర్ల,మనుమల వాం గ్మూలంలను విని సాక్ష్యాధారాలను పరిశీలిం చారు. అనంతరం సంరక్షణ చట్టం 2007 సెక్షన్ 24 ప్రకారం వృద్ధులైన తల్లిదండ్రులను పోషించక నిరాధరిస్తూ వేధింపులకు గురిచేస్తున్న వారికి నోటీసులు ఇచ్చినా హాజరు కాని వారికి తీర్పులు పాటించని వారికి 6 నెలల వరకు జైలుశిక్షతో పాటు జరిమానా విధించే వీలుందని కొడుకులను, కోడళ్లను, కూతుర్లను,మనుమలను హెచ్చరిస్తూ తల్లిదం డ్రుల పోషణకు,సంరక్షణకు ఆర్డీవో ఆదేశిం చారు. ఈ విచారణలో ఆర్డీవో కార్యాలయ ఏవో,తఫజుల్ హుస్సేన్,సీనియర్ సిటిజెన్స్ జిల్లా కమిటీ అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్, కౌన్సిలింగ్ ప్రతినిధులు,గోరిశెట్టి విశ్వనాథం, వెల్ముల ప్రకాష్‌రావు,సీనియర్ సహాయకులు పద్మజ,ఎఫ్ఆర్ఓ కొండయ్య తదితరులున్నారు.

# జగిత్యాల వార్త

## జ్యోతి ప్లే స్కూల్‌లో వింటర్ కార్నివాల్

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణంలోని జ్యోతి ప్లే స్కూల్‌లో వింటల్ కార్నివాల్ పేరిట కార్యక్రమం శనివారం నిర్వహించారు.దీనిలో విద్యార్థులకు శీతాకాలం గురించి వివరించారు.ఈ శీతాకాలంలో పగటి సమయం తక్కువగా ఉండి రాత్రి సమయం ఎక్కువగా ఉంటుందని చెప్పారు.ఈ సీజన్ చాలా ఆరోగ్యక రమైన పండ్లు,కూరగాయలను తెస్తుంది.ప్రజలు తాజా ద్రాక్ష, యాపిల్స్, క్యారెట్లు,కాలీఫ్లవర్,జామ,మరిన్ని తినడానికి అవకాశం పొందు తారు.ఇంకా ఈ సీజన్‌లో చాలా అందమైన పువ్వులు వికసిస్తాయి అని అన్నారు. అదే విధంగా శీతాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు ధరిం చాల్సి న దుస్తువుల గురించి విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు, ఉపాధ్యాయ బృందం,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## సిఎంకు ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల మండలం రూరల్ గ్రామాలలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ మంజూరు చేయాలని సిఎం రేవంత్‌రెడ్డిని కోరగా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ మంజూరు చేసినందుకు అదే విధంగా కోరగానే జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులు రెవెన్యూ అధికారులు జగిత్యాల రూరల్ మండలం గుట్రాజ్‌పల్లి మెయిన్ రోడ్డుపైన ఉన్న 25 ఎకరాల భూమి సర్వే చేసి కాంటూరు మ్యాప్‌తో సహ చల్‌గల్ వాలంతరి స్థలాన్ని సైతం విద్యాశాఖ కార్యదర్శికి పంపించడం జరిగిందని రెండింటిలో ఒకచోట నిర్మించడానికి దాదాపు 100 కోట్లపైన ఖర్చుపెట్టి నిర్మించబోయే ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ మంజూరు చేసిన రేవంత్‌రెడ్డికి జగిత్యాల నియోజకవర్గ జిల్లా ప్రజల పక్షాన హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపిన డాక్టర్ సంజయ్ కుమార్.

## ఐకెపి కార్యక్రమాలు వేగవంతం చేయాలి

-జిల్లా ఫైనాన్స్ డిపియం

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :



జగిత్యాల మండలం ఐకెపి కార్యాలయంలో మండల సిబ్బం దితో జిల్లా ఫైనాన్స్ డిపియం విజయభారతి సమీక్ష సమావేశం నిర్వహించడం జరి గింది.సెర్ప్ ఐకెపి ద్వారా అమలు చేసే అన్ని రకాల కార్యక్రమాలు వేగవంతం చేయాలని అన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్స రంలో బ్యాంక్ లింకేజీ మహిళా శక్తి కార్యక్రమాలు సంఘాలలో లేని సభ్యులను సంఘాల్లో చేర్పించడం ఎంటర్ ప్రైజెస్ లకపతి దీదీ లోకోస్ యాప్ ఎంట్రీ తదితర అంశాలపై సిబ్బంది ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని గ్రామ సంఘాలు స్వశక్తి సంఘాల పుస్తకాల నిర్వహణ సక్రమంగా ఉండేలా చూడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏపియం వి.గంగాధర్,సిసిలు పి.గంగారాం,బి.మరియా,బి.రవీందర్,పి.విద్యాసాగర్,బి.శ్రీనివాస్,తదితరు లు ఉన్నారు.

## బీఆర్ఎస్ గ్రామ కమిటీ ఏర్పాటు

బీర్‌పూర్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలంలో బిఆర్ఎస్‌పార్టీ అధ్యక్షుడు నేరెళ్ల సుమన్ ఆధ్వర్యంలో మంగేళ గ్రామ శాఖ కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు.గ్రామ అధ్యక్షుడిగా గురునాథం మల్లేష్,ప్రధాన కార్యదర్శిగా ఆరే నారాయణ,ఉప అధ్యక్షునిగా నారపాక గంగరాజం,మోతె లింగయ్య, ప్రచార కార్యదర్శిగా చుంచు అరుణ్,కార్యదర్శులుగా పాసి కొము రయ్య,గురునాథం నడిపి మల్లేశంను ఏకగ్రీవంగా ఎన్నిక చేసి నియామక పత్రం అందజేశారు.నూతనంగా ఎన్నికైన కార్యవర్గం తమ ఎన్నికకు సహకరించినటువంటి బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు విద్యాసాగర్‌రావు,ఎమ్మెల్సీ ఎల్.రమణ,మాజీ ఎమ్మెల్సీ కవిత,తాజా మాజీ జెడ్పీచైర్‌పర్సన్ దావ వసంత సురేష్,అధ్యక్షులు సుమన్,సీనియర్ నాయకులు రమణకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటిసి కొలుముల రమణ, మెరుగు రాజేశం,జక్కుల వెంకటేష్,వొల్లాల శేఖర్,గడ్డమీద రామచంద్రం, వివిధ గ్రామాల బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జాతీయస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థి

ఎండపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలోని గుల్లకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన గొల్లపల్లి మణితేజ ఈనెల 8 తేది నుండి 10వ తేది వరకు సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో జరిగినటువంటి యు/14 ఇయర్స్ రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలలో పాల్గొని అత్యంత ప్రతిభ కనబరిచి ఈనెల 25 నుండి 29 వరకు చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని మహాసముంద జిల్లాలో జరిగే జాతీయస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ భూమేష్ తెలిపారు.తన ఎంపిక పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎంఈవో జి.రామచంద్రం జగిత్యాల జిల్లా ఎస్‌జిఎఫ్ సెక్రెటరీ లక్ష్మిరాం నాయక్ మాజీ సైనికులు ఎంఆర్ఎఫ్ ఫౌండర్ ముదిగంటి రమణారెడ్డి హ్యాండ్ బాల్ అసోసియేషన్ ఆఫ్ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి జిట్టవేణి శ్రీను,సిఐ ఎస్ ఎఫ్ బాస మహేష్,పిఈటిలు సాయికుమార్,మౌనిక,సన గౌతమి,సీనియర్ క్రీడాకారులు,అక్షయ్,జీవన్ గాయత్రి ఉపాధ్యాయ బృందం గ్రామ ప్రజాప్రతినిధులు,గ్రామస్తులు అభినందనలు తెలియజేశారు.

## వైభవంగా గోదావరి హారతి

ధర్మపురి,ప్రభాతవార్త :



కార్తీకమాసం సందర్భంగా ధర్మపురి శ్రీలక్ష్మి నరసింహస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో శనివారం గోదావరి హారతి కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు.సాయంత్రం వేళలో అర్చకులు,వేద పండితులు,అధికారులు,భక్తులు దేవస్థానం నుండి మంగళ వాయిద్యాలతో గోదావరి నది వద్దకు వెళ్లారు.అనంతరం అర్చకులు గోదావరి తీరాన ప్రత్యేక పూజలు నిర్వహించారు.అందరం గోదావరి నదికి హారతి కార్యక్రమ నిర్వహించి నదిలో దీపాలను వదిలారు.

## హలో మాల ఛలో హైదరాబాద్ మాలల గర్జన పోస్టర్ ఆవిష్కరణ

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :

జగిత్యాల మండలం రూరల్ హైదరాబాద్‌లో డిసెంబర్ 1వ తేదిన సింహగర్జనకు మాలల జాతీయ అధ్యక్షుడు పిలుపునిచ్చిన మేరకు తిప్పన్నపేట గ్రామంలో మాల సంఘాల నాయకులు స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద హలో మాల చలో హైదరాబాద్ పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సింహగర్జనను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్,మాల సంఘ నాయకులు లక్ష్మినర్స య్య,వెంకటేష్,నారాయణ,గంగన్న,తిరుపతి,చందు,గంగాధర్,గంగ రాజు,రాజన్న,రమేష్,దేవన్న,రమేష్,రాజేష్,తిప్పన్నపేట,మాల సంఘ నాయకులు పెద్ద మనుషులు తదితరులు పాల్గొన్నారు.



## మహారాష్ట్రలో బిజెపి గెలుపుపై హర్షం

ముత్తారం, ప్రభాతవార్త.



మహారాష్ట్ర శాసన సభ ఎన్నికల్లో బిజెపి ఘన విజయం సాధించడం పట్ల బిజెపి ముత్తారం మండల అధ్యక్షుడు నాగినేని జగదీశ్వర్ రావు హర్షం వ్యక్తం చేశారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి కూటమి 200కు పైగా సీట్లు గెలుచుకోవడం శుభ పరిణామమని, దేశ ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వాన్ని దేశ ప్రజలందరూ స్వాగతిస్తున్నారని అన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో కూడా బిజెపి పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. మూడు సార్లు కేంద్రంలో అధికారం చేపట్టిన ఎన్‌డిఎ ప్రభుత్వం రాబోయే రోజుల్లో అన్ని రాష్ట్రాల్లో అధికారం చేపడుతుందని ధీమా వ్యక్తం చేశారు. బిజెపిని గెలిపించిన మహారాష్ట్ర ప్రజలకు ఈ సందర్భంగా జగదీశ్వర్ రావు కృతజ్ఞతలు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

గంభీరావుపేట, ప్రభాతవార్త:



రోడ్డు ప్రమాదంలో యువకుడు మృత్యువాతకు గురైన సంఘటన శుక్రవారం రాత్రి గంభీరావుపేట మండలంలో చోటు చేసుకుంది. మండల పరిధిలోని రాజేశ్వరరావు నగర్ కు చెందిన చెల్ల రమేష్(35) యువకుడు రాత్రి 11 గంటల సమయంలో పొలం వద్ద పనులు ముగించుకొని ద్విచక్ర వాహనంపై ఇంటికి వెళ్తుండగా, సిరిసిల్ల నుండి కామారెడ్డి జిల్లా బిక్కనూర్ కు ద్విచక్ర వాహనంపై వెళ్తున్న సందీప్ అను వ్యక్తి ద్విచక్ర వాహనం ఢీకొట్టింది. తీవ్ర గాయాలతో రమేష్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య రజిత ఇరువురు కుమార్తెలు, ఒక కుమారుడు కలిగి ఉన్నారు. శవ పంచనామా జరిపి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.

# ఘనంగా డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలు

మెట్‌పల్లి అర్బన్ ప్రభాతవార్త



తెలంగాణ సోషల్ వెల్ఫేర్ సంక్షేమ విద్యాసంస్థల కార్యదర్శిగా డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ ఉన్నప్పుడు మీరు అందించిన సేవలు చిరస్మీనీయం ఈరోజు మా పిల్లలు గురుకులల్లో చదువులతోపాటు కోడింగ్ నేర్చుకోవడం, ఫైన్ ఆర్ట్స్ ఫిలిం టెక్నాలజీ నేర్చుకోవడం, సైనిక్ స్కూల్ లో, ఐఐటీ, నిట్, ఎగ్జామ్స్ రాసి డాక్టర్లు ఇంజనీర్లు పైలెట్లుగా విదేశాలలో విద్యాభ్యాసం విదేశాల ఉద్యోగాలు చేస్తున్న మా పిల్లలు పేదరికంలో పుట్టిన మా కుటుంబాలకు విద్యను అందించి పిల్లలు ఈ స్థాయికి రావడనికి కారణం మీరు రాష్ట్రంలో ఉన్న గురుకులలలో చదువు తున్న పిల్లల తల్లిదండ్రుల అందరం ఏప్పటికీ మిమ్మల్ని మర్చిపోము రాష్ట్ర ప్రగతిశీల తల్లిదం డ్రుల సంఘం పిలుపుమేరకు జగిత్యాల జిల్లా మెట్పల్లి పట్టణంలో ఘనంగా డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకల సందర్భంగా శనివారం కేక్ కట్ చేసి పేదలకు పండ్ల పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గోరు మంతుల సురేందర్, రాష్ట్ర కమిటీ మెంబర్ తరి స్వామి ఉమ్మడి కరీంనగర్ జిల్లా కమిటీ మెంబర్ తాండ్ర అరవింద్, దాసరి భూమేశ్వర్ ఫైన్ ఆర్ట్స్ స్కూల్ వైస్ ప్రెసిడెంట్, మోర్తాటి శ్రీనివాస్ మేడిపల్లి గురుకుల ప్రెసిడెంట్, పొట్ట రాజ మోహన్ జగిత్యాల గర్ల్స్ స్కూల్ మెంబర్, కొత్తూరు రాజేష్ ఫైన్ ఆర్ట్స్ స్కూల్ మెంబర్, పలేపు రమేష్ గాజుల రవి, నారాయణ, డబ్బా నారాయణ, ఈ కార్యక్రమాలు పాల్గొన్నారు

# మెట్‌పల్లి వార్త



## అమ్మక పేటలో ఆర్డీవో పర్యటన

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



మండలంలోని అమ్మకపేట గ్రామంలో శనివారం మెట్ పల్లి ఆర్డీవో శ్రీనివాస్ పర్యటించారు. ప్రభుత్వ పాఠశాల పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. పరిశుభ్రంగా వంటలు చేయాలని సూచించారు. ఓటర్ నమోదు కేంద్రాన్ని పరిశీలించి బిఎల్ఓ లకు సూచనలు చేశారు. అనంతరం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలో ఇప్పటివరకు ఎంత కొనుగోలు జరిగింది, ఎంత ధాన్యాన్ని మిల్లుకు తరలించారు అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట తహసిల్దార్ ప్రసాద్ ఉన్నారు.

## భారతీయ జనతా పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం

మెట్పల్లి అర్బన్, ప్రభాతవార్త :



భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు డిసెంబర్ నెలలో ఆదివారం నుండి గురువారం వరకు వరకు చేపట్టబోయే కార్యక్రమాలను కోరుట్ల నియోజకవర్గ స్థాయి మీటింగును మెట్ పల్లి పట్టణంలోని పట్టణ అధ్యక్షుడు బొడ్ల రమేష్ ఆధ్వర్యంలో బిజెపి ఆఫీస్ వద్ద శనివారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ప్రముఖ వడ్డేపల్లి శ్రీనివాస్ బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి యాదగిరి బాబు అసెంబ్లీ కన్వీనర్ చెట్లపల్లి సుఖేందర్ గౌడ్ నియోజకవర్గం ప్రముఖ ఎర్ర రాజేందర్ పాల్గొని జరగబోయే కార్యక్రమాల సరలి గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుంటుక సదాశివ్, ఏలేటి నరేందర్ రెడ్డి ,ధోనికెల నవీన్, తోకల సత్యనారాయణ, సుంకేటి విజయ్, వెంకట్ రెడ్డి, మండల అధ్యక్షులు కొమ్ముల రాజ్ పాల్ రెడ్డి, పించరి విజయ్, బాయ్ లింగారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సౌజన్య, లావణ్య ,రజిని, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇరుకు రోడ్డులో.. ఇరుకున పడ్డ లారీ..!

మెట్‌పల్లి, ప్రభాతవార్త:



మెట్‌పల్లి మండలం లోని వెల్లుల్ల గ్రామంలో ప్రధాన ఇరుకు రహదారి లో ఎరువుల లోడుతో వెళ్తున్న లారీ ఇరుకున పడి, డ్రైనేజీ లోకి దిగబడి న ఘటన శనివారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే..మెటుపల్లి నుండి వెల్లుల్ల శివారు దొంగల మర్రి వరకు ఆర్ బి రోడ్డు వెడల్పు చేయాలి కానీ.. అంతటా వెడల్పు చేసి, వెల్లుల్ల గ్రామంలో మాత్రం ప్రజాప్రతినిధులు వారి స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం ప్రధాన రహదారి మాత్రం వెడల్పు చేయలేదని ప్రజల నుండి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.దీంతో ప్రజలు, వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులకు గురవుతుండగా..ఇదే ఇరుకురోడ్డు ప్రాంతంలో తరచూ ప్రమాదాలు సంభవిస్తున్నాయి.ఇకనైనా అధికారులు నిబంధనల ప్రకారం రోడ్డు వెడల్పు చేసి ప్రజల ఇబ్బందులు తీర్చాలని పలువురు ప్రజలు కోరుతున్నారు.

## అక్రమంగా మట్టిని తరలిస్తున్న జెసిబి , టిప్పర్ సీజ్

పెద్దపల్లి రూరల్ ప్రభాతవార్త:



మండలంలోని తుర్కల మద్దికుంట గ్రామంలో శుక్రవారం రాత్రి అక్రమంగా మట్టిని ట్రాక్టర్లు ,టిప్పర్లలో తరలిస్తున్నారని సమాచారం అందుకున్న మైనింగ్ శాఖ ఏడి శ్రీనివాస్ సంఘటన స్థలానికి చేరుకొని అక్ర మంగా వాహనాల్లో తరలి వెళ్తున్న మట్టి వాహనాలను జెసిబి ని సీజ్ చేశారు. అనుమతులు లేకుండా మట్టి, ఇసుక వ్యాపారాలను ఎవరైనా కొనసాగిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకొని కేసు నమోదు చేస్తామని తెలిపారు. ఆర్ ఐ రెవిన్యూ అధికారి ,ఎస్ఆర్ఓ లు ఉన్నారు

## వృద్ధులను వేధిస్తే చర్యలు తప్పవు

-మెట్‌పల్లి డిఎస్పీ రాములు

మెటుపల్లి, ప్రభాతవార్త:



వృద్ధులను వేధిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని మెట్ పల్లి డీఎస్పీ రాములు అన్నారు. మెటుపల్లి డివిజన్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ ప్రతినిధులు జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో డీఎస్పీని శనివారం ఆయన కార్యాలయంలో కలిసి, డీఎస్పీ గా బాధ్యతలు తీసుకున్న సందర్భంగా పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ.. సీనియర్ సిటిజన్లను వేధించే వారిపై పోలీసు శాఖ పరంగా చర్యలు తీసుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,జిల్లా ఉపాధ్యక్షుడు వేల్పుల ప్రకాష్ రావు,మెట్ పల్లి డివిజన్ సీనియర్ సిటీజేన్స్ అధ్యక్షుడు ఒజ్జల బుచ్చిరెడ్డి,కార్యదర్శి సొడాల కమలాకర్,ప్రభాకర్ రావు,పబ్బా శివానందం,తదితరులు పాల్గొన్నారు.

## గ్రామోత్సవం క్రీడలను ప్రారంభించిన అడిషనల్ కలెక్టర్

మానకొండూర్, ప్రభాతవార్త:



మానకొండూర్ మండల కేంద్రంలోని బాలుర ప్రభుత్వ హైస్కూల్లో ఈషా ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామోత్స వం క్రీడా పోటీలను శనివారం నిర్వహించారు. క్రీడా పోటీల ప్రారంభోత్స వానికి అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ ముఖ్యఅతిథిగా పాల్గొని క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతంలోని ప్రజల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికి తీయడానికే ఈషా ఫౌండేషన్ గ్రామోత్స వ క్రీడలను నిర్వహించడం అభినందనీయం అన్నారు. క్రీడలకు వాలీబాల్ 22 జట్లు, త్రోబాల్ లో 8 జట్లు పాల్గొన్నాయ ని తెలిపారు. క్రీడాలతో మానసిక ఉల్లాసం పెంపొందిస్తుందన్నారు. ముం దుగా ముఖ్య అతిథిగా విచ్చేసిన అడిషనల్ కలెక్టర్ కు ఈషా వాలంటీర్స్ గూడూరి మమత, ప్రదీప్ రావుల నాగరాజు,సుశాంత్,శ్రవణ్,సుచరిత్, ఆకాష్, మధు, మేధా, శ్రవణ్, రమ్య పూలమాలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమం లో తాసిల్దార్ రాజేశ్వరి, ఎంపిడిఓ వద్దూరి వెం కట వరలక్ష్మి, ఎమ్ఈఓ మధుసూదనచారి, పాఠశాల ప్రధానోపా ధ్యాయులు శ్రీనివాస్, గ్రామీణ క్రీడాకారులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు అందరు పాటుపడాలి

మెటుపల్లి టౌన్ ,ప్రభాతవార్త:



మున్సిపల్ కమిషనర్ టి మోహన్ ఆదేశాలతో పట్టణంలో పలు కిరాణా షాపులపై శనివారం దాడులు నిర్వహించి రూ. 4000 జరిమానా విధించడం జరిగింది. కమిషనర్ మాట్లాడుతూ పలు షాపులలో ప్లాస్టిక్ కవర్స్ వాడుతున్నట్టు దృష్టికి వచ్చినందున షాపులపై దాడులు నిర్వహించి నాలుగువేల జరిమానా విధించడం జరిగిందని , షాప్ యజమానులు ప్లాస్టిక్ కవర్ కాకుండా జూట్ బ్యాగులు వాడాలని తెలిపినారు. ప్లాస్టిక్ కవర్స్ వాడినచో ఐదు వేల నుండి 20 వేల వరకు జరిమానా విధించబడునని, ప్రజలు ఇంటి నుంచి వచ్చేటప్పుడు కూరగాయలకు గాని ఇంటి సామానుకు గాని జ్యూట్ బ్యాగు తెచ్చుకోవాలని షాపు యజమానులు జూట్ బ్యాగుల ద్వారా అమ్మకం చేయాలని లేకుంటే జరిమానా విధించబడునని అన్నారు. ప్లాస్టిక్ కవర్స్ వాడటం వలన పర్యావరణానికి ముప్పు కలుగుతుందని, ప్రజలు, షాప్ యజమానులు సహకరించాలని కోరినారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్ హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్ ,జూనియర్ అసిస్టెంట్ విజయ్ , అశోక్ పాల్గొన్నారు.

## క్రీడాకారులకు దుస్తుల పంపిణీ

మల్లాపూర్, ప్రభాతవార్త:

క్రీడలను ప్రోత్సహించేందుకు క్రీడాకారులకు దుస్తులను శనివారం అందించారు. మల్లాపూర్ మండలం వాల్గోండ తండాకు చెందిన బానావత్ శ్రీనివాస్ ఉపాధి నిమిత్తం గల్ఫ్‌లో ఉంటూ స్వగ్రామ క్రీడాకారులకు దుస్తులు అందించారు. యువకులు చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా క్రీడా స్ఫూర్తితో పలు పోటీలలో పాల్గొని రాణించాలని యువకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు వెంకటేష్, రజిన్, కిరణ్, సతీష్, విజయ్, పవన్ తదితరులు ఉన్నారు.



# అభివృద్ధి సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

చందుర్తి నవంబర్ 23 ప్రభాతవార్త :



గ్రామాల్లో అభివృద్ధి సంక్షేమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు, చందుర్తి మండలం సనుగుల గ్రామంలో రుద్రంగి లోని రేడ్క్ నుంచి లచ్చపేట తండా రిజర్వాయర్ ని నీటితో నింపడానికి కాలువ నిర్మాణానికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శనివారం భూమి పూజ చేశారు, ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ సుదీర్ఘ కాలంగా పెండింగ్ లో ఉన్న పనులను నేటి ప్రభుత్వంలో ప్రారంభించుకోవడం జరుగుతుందన్నారు ఆనాడు అప్పటి ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 1737 కోట్ల తో వేములవాడ నియోజకవర్గ లో 1 లక్ష ఎకరాలకు నీరు అందించడానికి అభివృద్ధి పనులు చేపట్టాడని గుర్తు చేశారు, 2009 ముందు రుద్రంగి ప్రాజెక్టు చందుర్తి, బండపల్లి జోగాపూర్ పంప్ హౌస్ ఫాజల్ నగర్ రిజర్వాలను పూర్తి చేసుకున్నామన్నారు, గత ప్రభుత్వంలో గెలిచినవారు మన ప్రాంత ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేశారన్నారు, 10 సంవత్సరాలుగా నిర్మాణానికి నోచుకోని పడవబద్ద ప్రాజెక్టు, కాలువ ల నిర్మాణం ప్రారంభిస్తున్నామన్నారు,. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు నీరు అందించే ప్రాజెక్టులలో శ్రీ పాద ఎల్లం పల్లి ప్రాజెక్టు మొదటి ప్రాధాన్యత లో పెట్టడం జరిగిందన్నారు మొన్నటి బడ్జెట్ లో 325 కోట్లు కేటాయించామని, నన్ను ఓడగొట్టడానికి ఆనాడు హరీష్ రావు 201 కోట్లతో భూమి పూజ చేసి తట్టెడు మట్టి కూడా తీయలేదన్నారు, ఆనాడు కలికోట కోట సూరమ్మ చెరువు కోసం అనేక ఆందోళనలు చేశామన్నారు, మళ్ళీ నిన్నటి రోజున మేమే భూమి పూజ చేసే పనులను ప్రారంభించామని తెలిపారు, ఎర్ర చెరువు పటేల్ చెరువు కు నీళ్లతో నింపుతమన్నారు, లచ్చపేట తండా ప్రాజెక్టు త్వరలోనే పూర్తి చేస్తామని గుర్తు చేశారు, మొన్నటి రోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిలో మన ప్రాంత ప్రాజెక్టుల ను పూర్తి చేస్తామని మాట ఇచ్చారని తెలిపారు, వేములవాడ పట్టణంలో ఆలయానికి విస్తరణ శంకుస్థాపన,నిత్యాన్నదాన సత్రం, రోడ్ల వెడల్పు లాంటి అనేక కార్యక్రమాలు చేపడుతున్న మన్నారు, గత ప్రభుత్వం సూరమ్మ చెరువు పనులకు 80 కోట్లు బకాయి పెడితే మేము బిల్లులను విడుదల చేశామన్నారు, కలికోట సూరమ్మ చెరువు కుడి ఎడమ కాల్వల భూసేకరణ కూడా చెయ్యలేదని తెలిపారు, మేము మొన్నటి రోజు 526 ఎకరాలకు భూసేకరణ కోసం నోటిఫికేషన్ ఇవ్వడం జరిగిందన్నారు, మార్చి లోపు కలికోట సూరమ్మ చెరువు ప్రాజెక్టుల పూర్తి చేస్తామని, రైతులు ఎవరు కూడా ఆందోళనలు చెందకుండా ప్రతి ఒక్కరికి నష్ట పరిహారం ఇస్తామన్నారు, ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి నాగం కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతపటి రామస్వామి, రుద్రంగి మార్కెట్ కమిటీ చైర్మన్ చేలు కల తిరుపతి నాయకులు ముస్కు ముకుంద రెడ్డి,ఎగోలపు శ్రీనివాస్,బొజ్జ మల్లేశం, బొల్లిపల్లి చిరంజీవి, తాహసిల్దార్ శ్రీనివాస్, ఆర్ ఐ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉత్తమ ప్రతిభను ప్రదర్శించాలి

సిరిసిల్ల ప్రభాతవార్త:

పద్మశాలి అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ రాజన్న సిరిసిల్ల జిల్లా ఆధ్వర్యంలో యెన్.యం.యం. యెస్ (నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్ కోసం శిక్షణ కార్యక్రమాన్ని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రారంభించినట్లు పోపా ప్రధాన కార్యదర్శి కసుకుంట్ల పున్నం చందర్ తెలిపారు.ఆదివారం రోజు రాజన్న సిరిసిల్ల జిల్లాలో 987 మంది విద్యార్థులు ఈ ఎలిజిబుల్ టెస్ట్ వ్రాత పరీక్ష కోసం ఫీజు కట్టారు. సిరిసిల్లలో నాలుగు సెంటర్లలో వేములవాడలో రెండు సెంటర్లలో పరీక్ష నిర్వహించనున్నారు.ఈ సందర్భంగా పున్నంచందర్ మాట్లాడుతు 8వ తరగతి చదువుతున్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఈ శిక్షణ తీసుకుని ప్రభుత్వం అందించే స్కాలర్షిప్ ను పొందాల్సి వుంటుందని అన్నారు.ప్రతిభ ఆధారంగా ఈ స్కాలర్షిప్ ఎంపిక జరుగుతుంది. కాబట్టి పోపా ఆధ్వర్యంలో 10 రోజుల గైడెన్స్ కార్యక్రమాన్ని విషయ నిపుణులతో ఏర్పాటు చేసినట్లు తెలిపారు.పోపా సభ్యులు గాజుల ప్రతాప్ మాట్లాడుతు 9 వ తరతి నుండి 12వ తరగతి వరకు ప్రతి సంవత్సరం రూ.12000 రూపాయలు అనగా మొత్తం రూ.48000/ రూపాయలు విద్యార్థి పొందుతారని తెలిపారు. మేథమెటిక్స్ ఎక్స్ పెర్ట్ బైరి రవీందర్ మాట్లాడుతు విద్యార్థిలోని ప్రతిభకు ప్రేరణ కల్గి ఉన్నత చదువుల వైపు మల్లుతారని అన్నారు.ఈ సందర్భంగా పోపా ద్వారా విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో యెన్. ఎమ్.ఎమ్. యేస్ విద్యార్థులు 80 మంది శిక్షణలో పాలుపంచుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో పోపా ప్రతినిధులు గాజుల ప్రతాప్ పతప్, బైరి రవీందర్, మచ్చ ఆనందం, చేరాల తిరుపతి, దూడం మనోహర్, ఇప్పకాయల ప్రకాష్, తోట శ్రీనివాస్, కసుకుంట్ల తిరుమల, ఆంకరపు జ్ఞానోభ, గుండెల్లి రవీందర్,గద్దల మోహన్, ద్యావనపెల్లి పరమేశ్వర్ విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులను విస్మరిస్తుంది

**ఏ ఐ ఎఫ్ టి యు (న్యూ) జాతీయ అధ్యక్షుడు గుర్రం విజయ్**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:

కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులను విస్మరిస్తుందని ఏఐఎఫ్టియు న్యూ జాతీయ అధ్యక్షులు కామ్రేడ్ గుర్రం విజయ్ కుమార్ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యాలయంలో నిర్వహించిన సమా వేశంలో రాష్ట్ర అధ్యక్షుడు మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లాలోని చేనేత మరియు పవర్లూమ్ సైజింగ్ అండ్ డయింగ్ కార్మికులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం వలన వస్త్ర పరిశ్రమ సంక్షోభంలో కూరుకుపోవడం జరిగిందన్నారు. కార్మికుల ఆత్మహత్యల పరంపర కొనసాగుతూ ఉండన్నారు. ఆత్మహత్యల నివారణ కోసం అధికారంలో ఉన్న ప్రభుత్వాలు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. కార్మికుల పట్ల నిర్లక్ష్యం వహించడం వలన వస్త్ర పరిశ్రమ అనేక ఒడిదుడుకులు ఎదు ర్కొంటూ, సంక్షోభంలో కురుకపోయిందన్నారు . పవర్ లుం కార్మికులను , రైతులను మోసం చేస్తుందన్నారు. నల్ల చట్టాలను తీసుకువచ్చి కేంద్ర ప్రభుత్వం నియమించిన స్వామినాథన్ కమిషన్ సిఫారసును అమలు చేయకుండా అనేక ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. దీనిని నిరసిస్తూ ఈనెల 26వ తేదీన దేశవ్యాప్త సమ్మెలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లాలోని అన్ని వర్గాల కార్మికులు రైతులు నిరసన కార్యక్రమాలు చేపడతారు ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల కోసం రైతుల కోసం వారి శ్రేయస్సు కోసం తగిన రకమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో నాయకులు సోమిశెట్టి దశరథం తదితరులు పాల్గొన్నారు







## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన ఫ్యాక్స్ డైరెక్టర్ మీరాల భాస్కర్ యాదవ్

తంగళ్ళపల్లి,నవంబర్ 23,ప్రభాతవార్త:



తంగళ్ళపల్లి మండలం తాడూర్ గ్రామంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్యాక్స్ డైరెక్టర్ మిరాల భాస్కర్ యాదవ్ సందర్శించి కొనుగోలు జరిగే తీరును నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులకు ఇబ్బంది కలగకుండా ధాన్యాన్ని త్వరితగతిన కొనుగోలు చేయాలని నిర్వాహకులకు సూచించారు. ధాన్యాన్ని కొనుగోలు కేంద్రంలో అమ్ముకొని మద్దతు ధర పొందాలని రైతులకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఏవో సంజయ్,ఏఈఓ లక్ష్మణ్,సిబ్బంది,రైతులు తదితరులు ఉన్నారు.

## డిజిపి చేతుల మీదుగా మూడు రివార్డ్లు అందుకున్న ఎస్ఐ సిరిసిల్ల అశోక్

రుద్రంగి ప్రభాతవార్త:



రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలంలో విధులు నిర్వహిస్తున్న .ఎస్ఐ సిరిసిల్ల అశోక్ కు గంజాయి కేసులలో ఉత్తమ ఇన్వెస్టిగేషన్ మరియు 2020 సం. లో మరిపెడ పోలీసు స్టేషన్ నందు వివిధ కేసులలో గంజాయి ని పట్టుకొని నిందితులను అరెస్టు చేయటం జరిగింది, ఆ కేసులలో మూడు కేసులు 2024 సం. లో నిందితులకు శిక్ష పడినందున రాష్ట్ర డిజిపి జితేందర్ ఐపీఎస్ చేతుల మీదుగా శనివారం నాడు హైదరాబాద్ డీజీపీ కార్యాలయం నందు మూడు ప్రశంస పత్రాలు, మరియు నగదు రివార్డ్ ను అందుకున్నారు.

# ధాన్యం కొనుగోలు పూర్తి

తంగళ్ళపల్లి,నవంబర్ 23,ప్రభాతవార్త:

తంగళ్ళపల్లి మండలం మండేపల్లి గ్రామంలో 12600 క్వింటల్ల వరి ధాన్యాన్ని సిరిసిల్ల ప్యాక్స్ ఆధ్వర్యంలో కొనుగోలు చేశామని ప్యాక్స్ చైర్మన్ బండి దేవదాసు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిరిసిల్ల ప్యాక్స్ ఆధ్వర్యంలో ఇప్పటి వరకు 97560 క్వింటల్ల వరి ధాన్యం కొనుగోలు చేశామని అన్నారు.మండపల్లి గ్రామంలో త్వరితగతిన కొనుగోలు పూర్తి అవడం సంతోషంగా ఉందన్నారు.మిగతా గ్రామాల్లో కూడా ధాన్యం కొనుగోలు తొందరగా పూర్తి అయ్యేలా చొరవ తీసుకుంటామన్నారు.ధాన్యం కొనుగోలుకు సహకరించిన రైతులకు,అధికారులకు, హమాలీలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# ట్రాఫిక్,రోడ్డు భద్రతా నియమాలను పాటించాలి

**-విద్యార్థుల చే ట్రాఫిక్, రోడ్ భద్రత నియమలపై ఫ్లాష్ మాబ్ పట్టణ సీఐ కృష్ణ**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :

ట్రాఫిక్ రోడ్ భద్రతా నియమాలను పాటించాలని పట్టణ సీఐ కృష్ణ తెలిపారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు సిరిసిల్ల పట్టణంలోని నేతన్న చౌక్ వద్ద శనివారం శ్రీ చైతన్య స్కూల్ కి చెందిన విద్యార్థుల చేత ఫ్లాష్ మాబ్ కార్యక్రమం ఏర్పాటు చేసి ట్రాఫిక్ నియమాలు ,రోడ్ ప్రమాదాల నిర్మూలన అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం సి.ఐ గారు మాట్లాడుతూ ప్రతి వాహన దారుడు ఇంటి నుండి బయటకు వెళ్ళేటప్పుడు తప్పని సరిగా రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని అన్నారు. అనుకొని ప్రమాదాల వల్ల కుటుంబాలు ఇంటి పెద్ద దిక్కును కోల్పోతే కుటుంబం మొత్తం రోడ్డున పడుతుందని అన్నారు. కావున వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలను పాటించాలన్నారు.ప్రతి వాహన దారుడు తప్పకుండా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలని , అతి వేగం, ర్యాష్ డ్రైవింగ్, మద్యం త్రాగి డ్రైవింగ్ చేయటం, మొబైల్స్ వినియోగిస్తూ డ్రైవింగ్ చేయటం వంటివి చేయవద్దని,రాంగ్ రూట్ లో వాహనాలు నడుపవద్దని సుచించారుప్రతి ఒక్కరు విధిగా ట్రాఫిక్ ,రోడ్ భద్రత నియమాలు పాటించాలి అన్నారు.సి.ఐగారి వెంట ట్రాఫిక్ ఎస్.ఐ దిలీప్ ఉన్నారు.



# కబర్దార్ కౌశిక్‌రెడ్డి.. ఒడితల ప్రణవ్, బీఆర్ఎస్ పార్టీపై ఆగ్రహం

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** హుజురాబాద్ నియోజకవర్గంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా 33జిల్లాలలో దళితులను మోసం చేసింది. బిఆర్ఎస్ పార్టీ అని, దళితబంధు హుజురాబాద్ నియోజకవర్గంలో ఆగి పోవడానికి కారణం బిఆర్ఎస్ పార్టీ, కౌశిక్‌రెడ్డి అని హుజురాబాద్ నియోజకవర్గ కాం గ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ కౌశిక్‌రెడ్డిపై నిప్పులు చెరిగారు. శాసనసభ్యునిగా గెలిచి, సంవత్సరం కాలం గడుస్తున్న నియోజకవర్గంలో ఒట్టేసిన ప్రజలకు కౌశిక్‌రెడ్డి ఒరగపెట్టింది ఏమిలేదని, ఎక్కడ ప్రజలు ప్రశ్నిస్తారోనన్న భయంతో, రాజకీయ లబ్దికోసం దళితబంధు విషయంలో, పూటకో మాట మాట్లాడే కౌశిక్‌రెడ్డి ముందు తాను సామాజిక మాధ్యమాల్లో వైరల్ చేస్తున్న అధికారులు జారీ చేసిన ఉత్తర్వుల కాపీని, మరోసారి చదవుకోవాలని ప్రణవ్ హితవు పలికారు. శనివారం నియోజకవర్గంలోని వీణవంక మండలం బొంతుపల్లి గ్రామంలో విలేకరులతో ప్రణవ్ మాట్లాడుతూ చదువురాని వ్యక్తి చేసే పనులు, అన్ని ఇలాగే ఉంటాయని, ఎమ్మెల్యే చెప్పున్నట్టుగా ఆ కాపీలో దళితబంధు ఇవ్వమని.. ఆపమని, ఎక్కడ లేదని, అందుకు సంబంధించిన డబ్బులకు వడ్డీ పడే విషయంలో సైబర్ క్రైం నేరగాళ్లు దోచుకునే అవకాశం ఉన్నందున, అలాంటి సైబర్ క్రైం బారిన పడకుండా ఉండేందుకు ప్రభుత్వం అకౌంట్లను పరిశీలించి, స్టేటస్ కో మెయింటెన్ చేయమని ఆ ఉత్తర్వులు జారీ చేసారని ప్రణవ్ అన్నారు. రాజకీయ పబ్బం గడుపుకోవడానికి జూన్ నెలలో వచ్చిన లెటర్‌ను ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో వైరల్ చేస్తూ, దళితులను తప్పుదోవ పట్టిస్తున్నాడని ఒడితల ప్రణవ్ ఆగ్రహం వ్యక్తం చేసారు. కాంగ్రెస్ పార్టీ నేయకులను కాదు నిలదీసేది.. ముందు కౌశిక్‌రెడ్డిని హుజురాబాద్ నుండి బహిష్కరించాలని, హుజురాబాద్‌లో దళితబంధు ఆగిపోవడానికి ప్రధాన కారణం కౌశిక్‌రెడ్డి అని, ప్రణవ్ విలేకరులతో తెగేసి చెప్పారు.



బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఒక్ బుల్ బెడ్‌రూం ఇవ్వనందుకు, దళితబంధు ఇవ్వనందుకు, కొత్త రేషన్ కార్డులు ఇవ్వనందుకు, దళితులకు మూడెకరాల భూమి ఇవ్వనందుకు, నిరుద్యోగులకు ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వనందుకు గ్రామాలలో బిఆర్ఎస్ నేతలను తిరగనియ్యదని ప్రణవ్ నియోజకవర్గ నేతలకు పిలుపునిచ్చారు. ప్రజల విశ్వాసం కోల్పోయి, అధికారం పోయి, పార్లమెంట్ ఎన్నికల్లో గుండు సున్న వచ్చిన, బిఆర్ఎస్ పార్టీ నేతల అధికారం దాహం వాళ్ల నైజంలో మార్పు రావడం లేదని ప్రణవ్ అన్నారు. మరోసారి కాంగ్రెస్ పార్టీ నాయకులపై, కాంగ్రెస్ పార్టీపై కౌశిక్‌రెడ్డి ఆయన నాయకులు విమర్శలు చేస్తే ఊరుకోబోమని ప్రణవ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్ర భగవాన్‌రెడ్డి, దేశిని కోటి, జమ్మికుంట మార్కెట్ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్‌రెడ్డి, పుల్లూరి సదానందం, తిరుపతిరెడ్డి, బుడిగె శ్రీకాంత్‌లతో పాటు పలువురు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# 8 కోట్ల 46లక్షల రూపాయల సన్నరకం బోనస్ సొమ్ము రైతుల ఖాతాలో జమా

**- అదనపు కలెక్టర్ డి.వేణు**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** పెద్దపల్లి జిల్లాలో సన్న రకం వడ్లకు బోనస్ కింద ఇప్పటి వరకు 8కోట్ల 46లక్షల రూపాయలు చెల్లించడం జరిగిందని అదనపు కలెక్టర్ డి.వేణు తెలిపారు. శనివారం అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ధాన్యం కొనుగోలుపై పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలో 329 ధాన్యం కొనుగోలు ప్రతిపాదించి, 320 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని, ఇప్పటి వరకు 268 కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలు ప్రారంభమైందని అన్నారు. రామగుండం, మంథని మొదలగు ప్రాంతాల్లో కోతల ఆలస్యంగా జరుగుతాయని, అక్కడ మినహా ప్రతి చోట ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రారంభమైందని అన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 12వేల 829 మంది రైతుల నుంచి 189 కోట్ల 15లక్షల రూపాయల విలువ గల 81వేల 537.94 మెట్రిక్ టన్నుల (దొడ్డు రకం 31వేల 701, సన్న రకం 49వేల 836) కొనుగోలు చేసి ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేశామని, రైతులకు 80శాతం మేర అనగా 151 కోట్ల 20లక్షల రూపాయల ధాన్యం డబ్బులు వారి ఖాతాలలో జమా చేశామని తెలిపారు. సన్నరకం ధాన్యం క్వింటాలు ధాన్యానికి ప్రభుత్వం 500 రూపాయల బోనస్ ప్రకటించిందని, జిల్లాలో ఇప్పటి వరకు 4051 మంది రైతులకు 15కోట్ల 34 లక్షల రూపాయలు బోనస్ ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేశామని, ఇప్పటి వరకు 8కోట్ల 46లక్షల బోనస్ రైతులకు చెల్లించిందని అన్నారు. ప్రతి మండలానికి 2 ప్రత్యేక అధికారులను నియమించి ధాన్యం కొనుగోలు ప్రక్రియ పర్యవేక్షిస్తున్నామని, రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు చేపట్టామని అన్నారు. ప్రభుత్వ మార్గ దర్శకాల ప్రకారం 33 రకాల సన్న రకం ధాన్యాన్ని వ్యవసాయాధికారులు సర్టిఫై చేస్తున్నారని అన్నారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ప్యాడ్ క్లీనర్, తేమ యంత్రాలు, 334 హాజ్ క్లీనర్, అవసరమైన గన్ని సంచులు అందుబాటులో పెట్టామని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద తాగునీరు, విద్యుత్ సౌకర్యం కల్పించామని అన్నారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, తదితరులున్నారు.

# ధాన్యం వెంటనే తూకం వేయాలి





**రైతుల డాటా నమోదు చేయాలి**

**తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే లారీలలో తరలించాలి**

**జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** రైతులు పరిధాన్యం కేంద్రాలకు తెచ్చిన వెంటనే తూకం వేసి రైతుల డాటా నమోదు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత అధికారులను ఆదేశించారు. శనివారం జగిత్యాల జిల్లాలోని కొడిమ్యాల మండలంలో పూడూర్, కొడిమ్యాల, రామకిష్టాపూర్, కొండాపూర్ గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు సెంటర్లను జగిత్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ బిఎస్ లత వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లతతో మాట్లాడుతూ మ్యాచర్ వచ్చిన వెంటనే దాన్యంను తూకం వేసి డేటా నమోదు చేసి వెంటనే లారీలలో లోడ్ చేసి వెంటనే రైస్ మిల్లులకు వంపాలని పేర్కొన్నారు. దాన్యం కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సంబంధిత అధికారులు అందుబాటులో ఉండి ఎప్పటికప్పుడు పరిశీలించి రైతులకు ధాన్యం తూకం విషయంలో ఏమైనా అవసరం ఉంటే సలహాలు సూచనలు అందజేస్తూ ఎప్పటికప్పుడు తూకం వేసిన ధాన్యాన్ని త్వరగా రైస్ మిల్లులకు తరలించాలని పేర్కొన్నారు.

# రూ. 17.14 కోట్లతో అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు సిద్ధం

**వారం రోజుల్లో అభివృద్ధి నిర్మాణ పనులు చేపడతాం**

**మానకొండూర్. ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ**

**మానకొండూరు, ప్రభాతవార్త:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం(ఎంజీఎన్ఆర్ఈజీ) పథకం ద్వారా రూ. 17.14 కోట్ల రూపాయల అంచనాలతో మానకొండూరు నియోజకవర్గంలోని అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేపట్టినట్లు మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మూడు జిల్లాల కలెక్టర్ లకు ప్రతిపాదనలు అందజేసినట్లు శనివారం ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి మాట్లాడుతూ.. మానకొండూర్ మండలానికి రు.3 కోట్ల 2 లక్షలు, శంకరపట్నం మండలానికి రూ. మూడు కోట్లు, తిమ్మాపూర్ మండలానికి రూ. మూడు కోట్లు, గన్నేరువరం మండలానికి రూ. రెండు కోట్ల 21 లక్షలు, బెజ్జంకి మండలానికి రూ.2. కోట్ల 87 లక్షలు, ఇల్లంతకుంట మండలానికి రూ.3 కోట్ల నాలుగు లక్షల రూపాయల మంజూరు కోసం జిల్లా కలెక్టర్లకు ప్రతిపాదనలు పంపినట్లు ఎమ్మెల్యే తెలిపారు. పాలనాపరమైన అనుమతులు మంజూరు కాగానే నియోజకవర్గంలో పనులను వచ్చే వారంలో నిర్మాణ పనులు చేపడతామని పేర్కొన్నారు. నియోజకవర్గంలో నూతనంగా ఏర్పడిన గ్రామపంచాయతీలకు నూతన పంచాయతీ భవనాలు, అంగన్ వాడీ కేంద్రాలకు భవనాలు, ప్రభుత్వ పాఠశాలల్లో టాయిలెట్లు, ప్రహరీ గోడల నిర్మాణం చేపడతామన్నారు. రహదారులతో ఇబ్బందులు పడుతున్న ప్రజల సమస్యలను దృష్టిలో పెట్టుకుని రవాణా సౌకర్యాలు మెరుగుపర్చడం కోసం గ్రామాల్లో అంతర్గతంగా సీసీ రోడ్లు నిర్మిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. అతి త్వరలో నియోజకవర్గంలో చేపట్టే పలు అభివృద్ధి పనులకు ప్రజలందరూ సహకరించాలని ఎమ్మెల్యే కవ్వంపల్లి కోరారు.



# బీఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్

**- తెలంగాణ సొమ్మును ఇతర రాష్ట్రాల ఎన్నికలలో ఖర్చు**

**- రాజకీయ వైషమ్యాలు సృష్టిస్తున్న కాంగ్రెస్**

**- హామీల అమలులో ప్రజలకు మొండి చేయి**

**- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్**

**- రూ. 23కోట్ల కేంద్ర నిధులతో పూర్తయిన అభివృద్ధి పనులు ప్రారంభం**

**గంభీరావుపేట, ప్రభాతవార్త:** రాజకీయ వైషమ్యాలతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం కుట్రలు చేసిన విధంగానే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా బీఆర్ఎస్ బాటలోనే నడుస్తుందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఆరోపించారు. శనివారం రూ. 23 కోట్ల కేంద్ర నిధులతో పూర్తయిన గంభీరావుపేట మండలం లింగన్నపేట-కోరుట్లపేట రోడ్డు, గంభీరావుపేట-మల్లారెడ్డిపేట నూతన బ్రిడ్జిని మంత్రి చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ గతంలో మండల ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు రూ.15కోట్లతో లింగన్నపేట-కోరుట్లపేట రోడ్డు, రూ. 8.30కోట్లతో మల్లారెడ్డిపేట బ్రిడ్జిని నిర్మించుకుని నేడు ప్రారంభించుకోవడం సంతోషకరమన్నారు. గతంలో కేంద్ర ప్రభుత్వం సిరిసిల్ల నియోజకవర్గ అభివృద్ధికి ఎన్నో నిధులిచ్చిన వాటిని బీఆర్ఎస్ ప్రభుత్వం తమ సొమ్ముగా ప్రచారం చేసుకున్నాయన్నారు. రాజకీయ వైషమ్యాలతో గత ప్రభుత్వం కుట్రలు చేసిందని, ప్రస్తుతం కాంగ్రెస్ కూడా బీఆర్ఎస్ తోవలో నడుస్తుందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ రాజకీయ వైషమ్యాలు సృష్టించి అభివృద్ధి జరుగకుండా కేంద్రంతో వైరం పెట్టుకుంటున్నారు. రాజకీయ పరంగా విమర్శించుకోవాలి కాని వ్యక్తిగతంగా ప్రధానిని విమర్శించడం సరైన పద్దతి కాదన్నారు. పేరు ప్రఖ్యాతులకై మొండి పట్టుకు పోయి షో పాలిటిక్స్ చేస్తుందన్నారు. ఇది మంచి పద్దతి కాదని, మితిమీరి విమర్శలు చేసి తెలంగాణ ప్రజలకు అన్యాయం చేయవద్దన్నారు. తెలంగాణ సొమ్మును ఇతర రాష్ట్రాల ఎన్నికల కోసం ఖర్చు పెట్టడం సరైంది కాదన్నారు.



గతంలో కేసీఆర్ తెలంగాణ డబ్బును తెలంగాణలో ప్రజలు లేనట్టు పంజాబ్,కర్నాటక రాష్ట్రాల్లో ఖర్చు చేస్తే, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం సైతం తెలంగాణ సొమ్మును మహారాష్ట్ర ఎన్నికలలో ఖర్చు చేసిందని ఆరోపించారు. ఇక్కడి ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మొండి చేయి చూపిందని ఎద్దేవ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్ని చేసిన మహారాష్ట్ర ప్రజలు వాస్తవాలు గమనించి అక్కడ కాంగ్రెస్‌ను ఓడించి బీజేపీకి పట్టం కట్టారన్నారు. అక్కడ వార్ వన్‌సైడ్ అయ్యిందన్నారు. జార్ఖండ్‌లో టఫ్‌ఫైట్ నడుస్తుండగా, ఇతర రాష్ట్రాల్లో జరిగిన ఉప ఎన్నికలలో బీజేపీ మెజార్టీ సీట్లు సాధించిందన్నారు. ప్రధాన మంత్రి నరేంద్రమోదీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు ఆమోదం తెలిపారన్నారు. ప్రతి ఒక్క పార్టీ రాజకీయ వైషమ్యాలను పక్కనపెట్టి తెలంగాణ అభివృద్ధికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, రాష్ట్ర బీజేపీ నాయకులురాలు రాణి రుద్రమదేవి, కొక్కు దేవేందర్‌యాదవ్, మండల బీజేపీ అధ్యక్షులు గంట అశోక్, జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డబోయిన గోపి, అధికార ప్రతినిధులు దేవసాని కృష్ణ, గడ్డమీది ప్రసాద్‌రెడ్డి, పత్తి స్వామిరాజ్, మంద లక్ష్మణ్, కొడె రమేష్, కృష్ణకాంత్ యాదవ్, సర్వోత్తం, కాట నరేష్, శ్రావణ్‌యాదవ్, గణేష్‌రెడ్డిలతో పాటు పలువురు నాయకులు అధికారులు పాల్గొన్నారు.

# మహారాష్ట్ర గెలుపుపై బీజేపీ శ్రేణుల సంబరాలు

**బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** మహారాష్ట్రలో ఎన్డీఏ కూటమి ఘన విజయం సాధించడంతో శనివారం జిల్లా కేంద్రంలో కరీంనగర్ బిజెపి జిల్లా శాఖ పట్టణంలోని తెలంగాణ చౌక్ లో భారీ సంబరాలు నిర్వహించారు. డప్పులు వాయించి, టపాసులు పేల్చి , స్వీట్లు పంపిణీ చేశారు..ఈ సంబరాల్లో పాల్గొన్న బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ యావత్ దేశం మహారాష్ట్ర ఎన్నికల వైపు చూసిందన్నారు.. ఉత్కంఠ పోరులో మరాఠా ప్రజలంతా మోడీ ఎన్డీఏ ప్రభుత్వం పైనే విశ్వాసముంచి ఘనవిజయాన్ని అందించినందుకు కరీంనగర్ బిజెపి జిల్లా శాఖ పక్షాన ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. కాంగ్రెస్ కూటమి తప్పుడు ప్రచారాలు, కుల, మత రాజకీయాలను మహారాష్ట్ర ప్రజలు తిప్పి కొట్టారన్నారు..ఈ ఫలితాలు కాంగ్రెస్ కూటమికి చెంపపెట్టు లాంటివన్నారు. ముఖ్యంగా మారాట ప్రజలు కులగనను వ్యతిరేకించారని , ప్రధాని మోడీ ఇచ్చిన ఏక్ హై తో సేఫ్ హై నినాదాన్ని విజయవంతం చేశారని తెలిపారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ గ్రాఫ్ పడిపోయిందన్నారు.. కేవలం ఉచిత పథకాలు, అడ్డగోలు హామీలతో ప్రజలను నమ్మించి మోసం చేసి తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్, కర్ణాటకలో మాత్రమే రాజ్యమేలుతుందన్నారు. అధికారం కోసం అడ్డగోలు హామీలు ఇచ్చి రాష్ట్రాలను దివాలా తీయిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. దేశవ్యాప్తంగా ఎన్డీఏ ప్రభుత్వ గ్రాఫ్ పెరిగిందని, ప్రజలంతా మోడీ ప్రభుత్వంపై విశ్వాసం నమ్మకంతో



ఉన్నారని తెలిపారు. ఈ సంబరాల్లో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మాడ వెంకటరెడ్డి, కార్పొరేటర్లు పెద్దపెల్లి జితేందర్ , కొలగాని శ్రీనివాస్, పవన్ , బండ రమణారెడ్డి మీడియా కన్వీనర్ కటకం లోకేష్ , బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు దురిశెట్టి సంపత్ , సత్యనారాయణ రెడ్డి, ఏన్నం ప్రకాష్ , రాజిరెడ్డి , మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు చొప్పరి జయశ్రీ, బండారు గాయత్రి, శిల్ప వేదం, వరాల జ్యోతి , పుప్పాల రఘు, శ్రీనివాస్ , ప్రవీణ్ రెడ్డి, సుధాకర్, లడ్డు ముందడ, రాజు, శివానందం, మొండన్న లు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాల సంఖ్య పెంచాలి





**- గర్భిణీల్లో రక్తహీనత నివారించాలి - కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్,ప్రభాత వార్త:** కరీంనగర్ జిల్లాలోనీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాల సంఖ్య పెంచాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి వైద్యాధికారులను ఆదేశించారు. శనివారం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో వైద్యశాఖ అధికారులు, మెడికల్ ఆఫీసర్లతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మొత్తం ప్రసవాల్లో 20 శాతం ప్రసవాలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో జరిగేలా చూడాలన్నారు. గర్భిణీ అయినప్పటి నుంచి వారిపట్ల వైద్య సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాల కోసం అన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు. గర్భిణీలకు సాధారణ ప్రసవంపై నమ్మకం కలిగేలా కౌన్సిలింగ్ నిర్వహించాలని అన్నారు. 100 శాతం గర్భిణీల రిజిస్ట్రేషన్లు నమోదు చేయాలని, వారికి చేస్తున్న వైద్య పరీక్షలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని ఆదేశించారు. హిమోగ్లోబిన్ పరీక్షలు క్రమం తప్పకుండా నిర్వహించి గర్భిణీకి తగిన మోతాదులో మందులు అందజేసి రక్తహీనత నివారించాలని అన్నారు. ప్రైవేట్ ఆస్పత్రులు నిబంధనలను తప్పకుండా పాటించేలా తగు చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్యాధికారిని ఆదేశించారు. ఆర్ఎంపి క్లినిక్ లను రెండు నెలలకు ఒకసారి సందర్శించాలని తెలిపారు. ఆర్ఎంపిలు వారికి అనుమతి ఉన్నవేరకు మాత్రమే వైద్యం చేయాలన్నారు. ఆశాలు, ఏఎన్ఎంలు గర్భిణీలకు సంబంధించిన ఎల్ఎంపి సర్వేను పకడ్బందీగా చేయాలన్నారు.. వైద్యశాఖ నుండి ఒక ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో ఈ సర్వే తీరును సమగ్రంగా పరిశీలించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ ప్రపుల్ దేశాయి, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, అడిషనల్ డీఎంహెచ్ఓ సుజాత, ప్రోగ్రాం ఆఫీసర్ సనా, డిటిసీవో రవీందర్, డిఐఓ సాజిదా, ఉమశ్రీ పాల్గొన్నారు.

# నిరుపేద కార్మికులకు బ్లాంకెట్లు పంపిణీ

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** కరీంనగర్ పరిసర ప్రాంతాల్లో ఇటుక బట్టీలో కూలీ పని చేస్తున్న నిరుపేద కుటుంబాలకు ప్రస్తుతం చలికాలం సందర్భంగా,శనివారం కరీంనగర్ ఆర్యవైశ్య జిల్లా మహాసభ మహిళా ఆధ్వర్యంలో బ్లాంకెట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా స్వప్న మాట్లాడుతూ చలి తీవ్రత ఎక్కువగా ఉంటుంది కనుక అందరూ తగు జాగ్రత్తలు తీసుకుంటూ ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు చకిలం స్వప్న శ్రీనివాస్, లావణ్య తదితరులు పాల్గొన్నారు.



## అచీవర్స్‌లో బాలల దినోత్సవ ముగింపు వేడుకలు

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** కరీంనగర్ కోతిరాంపూర్ లోని అచీవర్స్ ఆక్టివ్ పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకల ముగింపు కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రిన్సిపాల్, డైరెక్టర్ సంయుక్తంగా జ్యోతి ప్రజలను చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా విద్యార్థులు నృత్యాలు,మొబైల్ ఫోన్ల వాడకము సమాజంపై వాటి ప్రభావం వంటి సందేశాత్మకమైన నాటికలతో అలరించారు. అనంతరం గతవారం రోజుల నుండి నిర్వహిస్తున్న పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ సి.హెచ్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గత వారం రోజుల నుంచి విద్యార్థులకు బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని చిత్రలేఖన, వ్యాసరచన ,పాటల, ఉపన్యాస పోటీలు నిర్వహించామని తెలియజేశారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ సి.హెచ్. పల్లవి మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని , విద్యార్థులను అన్ని రంగాలలో తీర్చి దిద్దుతున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు ,పాఠశాల సిబ్బంది , తల్లిదండ్రులు పాల్గొన్నారు.




# కరీంనగర్ వార్త

## ప్రియాంక గాంధీ విజయంతో కాంగ్రెస్‌కు పునర్ వైభవం

**జార్ఖండ్‌లో రెండోసారి ఇండియా కూటమి విజయం**

**కాంగ్రెస్ నాయకుడు వెలిచాల రాజేందర్‌రావు**

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త** వాయనాడ్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి బరిలోకి నిలిచిన కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంక గాంధీ అఖండ మెజార్టీతో విజయం సాధించడంతో రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి పునర్ వైభవం రాబోతున్నదని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు అన్నారు. శనివారం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడారు.. జార్ఖండ్ రాష్ట్రంలో రెండోసారి ఇండియా కూటమి అధికారంలోకి రావడం హర్షనీయమని తెలిపారు... అక్కడి ప్రజలు కాంగ్రెస్ పార్టీని నమ్మి ఓట్లు వేసి ఇండియా కూటమిని గెలిపించారని తెలిపారు. ఇండియా కుటుంబంతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని ప్రజలు నమ్మి ఓట్లు వేశారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ కరిష్మా వల్లే జార్ఖండ్లో ఇండియా కూటమి విజయం సాధించిందని స్పష్టం చేశారు.మహారాష్ట్ర ఎన్నికల్లో ఓటమిని అంగీకరిస్తున్నామని తెలిపారు.. మహారాష్ట్రలో లాడ్లీ బెహనాతో పాటూ అన్నీ స్కీమ్ లు తూచ్ అనకుండా తూచా తప్పకుండా అమలు చేయాలని ఎన్డీఏ పక్షాలను కోరారు. కాంగ్రెస్ పార్టీ, ఇండియా కూటమి ఓటమికి గల కారణాలపై సమీక్షించుకుంటామన్నారు. గ్రౌండ్ లెవెల్ లో మరింత కష్టపడి పనిచేసి తిరిగి మహారాష్ట్రలో ప్రజల ఆమోదం పొందుతామని ధీమా వ్యక్తం చేశారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రధాని మోడీ ఓడిపోవడం ఖాయమని, తిరిగి కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇండియా కూటమి అధికారంలోకి రావడం ఖాయమని రాజేందర్ రావు ధీమా వ్యక్తం చేశారు. మహారాష్ట్రలో ఓటమిపై పార్టీ అధిష్టానం సమీక్షిస్తుందని, అందుకు గల కారణాలను విశ్లేషించి పార్టీ పునర్వైభవానికి ప్రత్యేక కృషి చేస్తుందని చెప్పారు. గ్రౌండ్ లెవెల్ నుంచి పార్టీని బలోపేతం చేసే అంశాలపై అధిష్టానం చర్యలు తీసుకుంటుందన్నారు.., నాయకులు, కార్యకర్తలను సంసిద్ధులు చేస్తుందని తెలిపారు.. తొలిసారి ప్రత్యక్ష ఎన్నికల్లో బరిలో దిగిన ప్రియాంక గాంధీ వాయనాడు పార్లమెంట్ నియోజకవర్గం నుంచి దాదాపు 3 లక్షల పైగా మెజార్టీతో విజయం సాధించడం ఖాయమని రాజేందర్ రావు ధీమా వ్యక్తం చేశారు. ఇది దేశ రాజకీయాలనే కీలక మలుపు తిప్పబోతుందనన్నారు..కాంగ్రెస్ పార్టీలోనే పెద్ద ఎత్తున జోష్ నింపబోతున్నదన్నారు.. ఆదానీ అవినీతి వ్యవహారాల వల్ల అంతర్జాతీయంగా దేశానికే చెడ్డ పేరు వస్తుందన్నారు..ఆదానీని ప్రధాని వెనకేసుకు రావడం సరైంది కాదని తెలిపారు.. దీనిపై గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీ విస్తృతంగా ప్రజలకు అవగాహన కల్పిస్తుందన్నారు.. కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఎండగడుతామని రాజేందర్ రావు మరోసారి స్పష్టం చేశారు.

## ఓటరు నమోదుకు గడువు పెంపు ఎమ్మెల్సీ అభ్యర్థి

**అల్ఫోర్స్ నరేందర్‌రెడ్డి**



**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త** ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ జిల్లాల పరిధిలోని ఓటు నమోదు చేసుకొని, వివిధ కారణాలతో తిరస్కరణ కు గురైన పట్టభద్రులకు ఎన్నికల కమీషన్ మరో అవకాశం కల్పించిందని ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి అన్నారు.. ప్రతి ఒక్క పట్టభద్రుడు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.. శనివారం కరీంనగర్ పట్టణంలో పలువురు పట్టభద్రులను కలసి రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మద్దతు తెలుపాలని ఆయన కోరారు.. అనంతరం అయ్యప్ప దీక్ష పరులకు అన్నదానం (బీక్ష కార్యక్రమం )లో పాల్గొన్నారు..ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పట్టభద్రుడు అల్ఫోర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినమిస్డ్ కాల్ క్యాంపియన్ అవకాశాన్ని ఉపయోగించుకొని, ఓటరు నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు.. గడువు పొడిగించిన రాష్ట్ర ఎన్నికల కమీషన్ కు ధన్యవాదలు తెలిపారు..రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రంథాలయాలల్లో ప్రభుత్వం తరుపున ఉచితంగా మధ్యాహ్నం భోజనం తో పాటు, మహిళలకు, పురుషులకు వేర్వేరు రీడింగ్ రూమ్ లు ఏర్పాటు చేసే విధంగా తన మేనిఫెస్టో లో పెట్టుకున్నట్లు వెల్లడించారు..ఓటు నమోదు చేసుకొని వారి కోసం నవంబర్ 23 నుండి డిసెంబర్ 9 వరకు ఎన్నికల కమిషన్ మరో అవకాశం కల్పించిందన్నారు.ప్రతి ఒక్కరూ తమ ఓటు నమోదు చేసుకొని రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో తనను గెలిపించాలని కోరారు..తెలంగాణ రాష్ట్రంలో అల్ఫోర్స్ సంస్థలను స్థాపించి క్రమశిక్షణ విలువలతో కూడిన విద్యను అందిస్తూ లక్షలాది మంది విద్యార్థులను డాక్టర్లుగా, ఇంజనీర్లుగా,,భావి భారత పౌరులుగా తీర్చిదిద్దనని అన్నారు.. డిగ్రీ, పీజీ కాలేజీల నిర్వాహకుల పరిస్థితిని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ఫీజు రియంబర్స్ మెంటు బకాయిలు వీలైనంత త్వరగా మంజూరు చేసేందుకు తనవంతు బాధ్యతగా తీసుకుంటానన్నారు. తెలంగాణా లో ప్రైవేటు ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించేలా చొరవ చూపుతామని, వివిధ రంగాల్లో పనిచేస్తున్న గెస్ట్ ఫ్యాకల్టీల సమస్యలను సిఎం రేవంత్రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన తెలిపారు. వచ్చే ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనను ఆశీర్వదించి అవకాశం కల్పించాలని ఆయన కోరారు.

# అక్రమ అరెస్టులతో దళితుల పోరాటాన్ని ఆపలేరు.. దళిత నేత గాజుల భాస్కర్

జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ),

ప్రభాతవార్త: ప్రజాస్వామ్యంలో పలు రాజకీయ పార్టీలు అధికారంలో వస్తుంటాయి.. పోతుంటాయి. ఏ పాలక ప్రభుత్వమైన ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేసి, భావితరాలకు చేయుతనిచ్చే సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఆ తర్వాత వచ్చే పాలక ప్రభుత్వాలు, రాజకీయ దురుద్దేశంతో సంక్షేమ పథకాలను అపద్దని, ఇప్పుడు హుజురాబాద్ నియోజకవర్గంలో జరిగింది. రేపు జరగబోతున్నది దళితులను దగా చేయడమని, దళిత బంధు పథకంలో రెండోవ విడుత నిధులు బ్యాంకులో లబ్దిదారుల ఖాతాలను ఫ్రీజింగ్ చేయమంటూ 29.06.2024వ తేదిన, కాంగ్రెస్ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను ఇంత కాలం బయట ప్రపంచానికి తెలియకుండా ఆపింది ఎవరు..? అంటూ దళిత సంఘాల నేత, జమ్మికుంట మున్సిపల్ కౌన్సిల్ సభ్యుడు గాజుల భాస్కర్ ఆగ్రహం వ్యక్తం చేసారు. ఈ విషయాన్ని కాంగ్రెస్ నేతలను అడిగి, దళిత బంధు నిధులను విడుదల చేయాలని అన్న పాపానికి, ముందస్తుగా తనను జమ్మికుంట పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి, జమ్మికుంట పోలీస్ స్టేషన్‌లో నిర్బందించడం, కాంగ్రెస్ పార్టీ నాయకుల అధికార బలం కాదా..? అంటూ గాజుల భాస్కర్ ఆవేదన వ్యక్తం చేసారు. హుజురాబాద్ నియోజకవర్గంలోని ప్రతి ఊరిలో, రెండోవ విడుత దళితబంధు విషయంలో దళిత సొదరులు కాం గ్రెస్ నేతలను నిధులకోసం నిలదీసి అడగాలని, తాను అన్న పాపానికి ముందస్తుగా అరెస్టు చేసి, స్టేషన్‌లో నిర్బందించారని గాజుల భాస్కర్ ప్రభాతవార్తతో ఎకరువు పెట్టారు. దళితబంధు పథకంలో అర్హులైన దళితులందరికి ప్రభుత్వ అధికార



యంత్రాంగం, సూక్ష్మ పరిశీలన చేసి, వారిని ఎంపిక చేసి, వారు పెట్టుకున్న యూనిట్లను మంజూరు చేసి, మొదటి విడుత 5లక్షలు విడుదల చేసి, రెండోవ విడుత 5లక్షల రూపాయలు అసెంబ్లీ సాధారణ ఎన్నికల అనంతరం లబ్దిదారులకు ఎంపిక చేయవల్సి ఉంది. అలాంటిది బిఆర్ఎస్ పార్టీ తరుపున ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిని గెలిపించారని కక్ష కట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం దళితులకు నిధులు రాకుండా, జిల్లా కలెక్టర్‌కు చీకటి కోణంలో ఉత్తర్వులు జారీ చేసి, ఎన్నికలు అయిపోయి యాడాది గడుస్తున్న, ఎందుకు దళితబంధు రెండోవ విడుత నిధులు విడుదల చేయడం లేదని, గాజుల భాస్కర్ సూటిగా ప్రశ్నించారు. ఇప్పటికైన హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నేతలు జిల్లా మంత్రితో మాట్లాడి, ఫ్రీజింగ్ చేసిన దళితబంధు నిధులను తక్షణమే విడుదల చేసే విధంగా చర్యలు తీసుకోవాలని లేకుంటే రేపు రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో దళితులు కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెబుతామని గాజుల భాస్కర్ హెచ్చరించారు.

# ఘనంగా శ్రీ సత్య సాయి బాబా 99వ జయంతి వేడుకలు

జమ్మికుంట, ప్రభాత వార్త:

ఓం శ్రీ సాయిరాం భగవాన్ శ్రీ సత్యసాయి బాబా 99వ జయంతి సందర్భంగా స్థానిక సాయి మందిర్ లో శ్రీ సత్య సాయి బాబా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉదయం 5 గంటలకు ఓంకారం, సుప్రభాతం, నగర సంకీర్తన అనంతరం పతాకావిష్కరణ చేశారు. స్థానిక బస్టాండ్ లో అందరికి అల్పాహారం అందజేశారు. ఉదయం 10.30 గంటలకు రుద్ర పారాయణం, అభిషేకం, భజన హారతి స్వామివారి అమృత ఆహారం సుమారు 800 మందికి అందజేశారు. స్వామివారి జన్మదిన వేడుకల సందర్భంగా జమ్మికుంట మున్సిపల్ కార్మికులు 150 మందికి చెద్దర్లు, స్వామి వారి ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ఎండి. అయాజ్ ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ.... కార్మికుల సేవలను గుర్తించి వారికి చిరు కానుకలను సత్యసాయి సంస్థ అందజేయడం చాలా అభినందనీయం అని



అన్నారు. సాయంత్రం కార్యక్రమాలలో భాగంగా సంగీత విభావరి, భజన, బాలవికాస, పిల్లల చేత కూచిపూడి నృత్యాలు ఆ తర్వాత డోలారోహణం, స్వామివారి సందేశం, హారతి తదనంతరం ప్రసాద వితరణతో కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవా సమితి కన్వీనర్ గన్ను సతీష్, డాక్టర్ సత్యం సావిత్రి, చందా విశ్వనాథం, పారిజాతం, గన్ను ఉపేందర్, శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

# సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన వొడితల ప్రణవ్ ఎవరు ప్రజా ప్రతినిదా. ప్రభుత్వ నామినేటేడ్ వ్యక్తా..

వీణవంక, ప్రభాత వార్త:

హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ నేత వొడితల ప్రణవ్ బాబు సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేయడాన్ని బిజెపి మండల అధ్యక్షులు రామిడి ఆదిరెడ్డి తీవ్రంగా తప్పుపట్టారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ.... సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన వొడితల ప్రణవ్ అసలు ఆయన ఎవరిని ఆయన ప్రశ్నించారు. ఎన్నికల్లో గెలిచిన ప్రజాప్రతినిదా లేదా కాంగ్రెస్ ప్రభుత్వం నామినేట్ చేసిన వ్యక్తా...? అనే విషయం తెలియడం లేదని, ఎందుకంటే వీణవంకలో సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ సందర్భంగా ఏ ప్రోటోకాల్ ప్రకారం ప్రణవ్ కు ఎస్కార్ట్, బందోబస్తు కల్పించిందనే విషయం ప్రజలకు అర్థం కావడం లేదన్నారు. ప్రభుత్వ అధికారులు పార్టీ వ్యక్తుల కోసం పనిచేయడం పై ఆత్మ విమర్శ చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నర్సింహా రాజు, బిజెపి సీనియర్ నాయకులు పెద్ది మల్లారెడ్డి, ముత్యాల రవీందర్, ఐటి సెల్ కన్వీనర్ వినోద్, ఎనగంటి శ్రీనివాస్, మంతెన శ్రీనివాస్, శివరాత్రి శంకర్, నవీన్, హరీష్, శివ, సదానందం తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ సేన మండల గిరిజన మహాసభ

తరిగొప్పుల, నవంబరు 23 ప్రభాతవార్త :

సేవాలాల్ సేన మండల అధ్యక్షుడు సభావత్ అల్పతినాయక్ ఆధ్వర్యంలో మండల మహాసభ సందర్భంగా మండలకేంద్రంలో బైక్‌ర్యాలీ నిర్వహించారు. అనంతరం జాలుబాయ్ తండా, అమర్గడ్ క్షేత్రం, జ్వాలాముఖి దేవాలయ ప్రాంగణంలో శనివారం సభ ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథులుగా సెంట్రల్ కమిటీ, సేన వ్యవస్థాపక అధ్యక్షుడు ధరావత్ ప్రేమ్‌చంద్‌నాయక్, జాతీయ అధ్యక్షుడు చినబాబునాయక్, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఇస్లావత్ లక్ష్మణ్‌నాయక్ పాల్గొని మాట్లాడారు. మ జాతి గిరిజనులకు రాజ్యాంగంలో కల్పించిన హక్కుల సాధనకై మా తండాలో మా రాజ్యం అనే నినాదంతో ఏర్పడ్డ సేవాలాల్ సేన 9సంవత్సరాలుగా కొనసాగిన సుదీర్ఘమైన పోరాటంతో తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పర్చుకోవడం జరిగిందన్నారు. తెలంగాణలో 40లక్షల జనాభా ఉన్న గిరిజన సమాజం రాజ్యాధికారమే లక్ష్యంగా అందరూ ఏకతాటిపైకి వచ్చి కలిసి కట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు బానోతు మహేందర్‌నాయక్, మల్కాజ్‌గిరి జిల్లాప్రధానకార్యదర్శి సభావత్ రామచంద్రనాయక్, సాంస్కృతిక కళాకారుడు ఎస్సీనాయక్, కోయల్‌ఘడ్ పీఠాధిపతి రమేష్‌గిరి మహారాజ్, జనగామ జిల్లా అధ్యక్షులు ధరావత్ శంకర్‌నాయక్, మాజీ ఎంపీటీసీ భూక్యా జూంలాలన, మాజీ సర్పంచ్‌లు, తండాల సేవాలాల్‌సేన అధ్యక్ష ఉపాధ్యక్షులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న డాటా ఎంట్రీ

రామగిరి ప్రభాతవార్త

కమాన్ పూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సమగ్ర కుటుంబ సర్వే డాటా ఎంట్రీ జోరుగా కొనసాగుతోంది. మండలంలో గల గుండారం ,జూలపల్లి, కమాన్ పూర్ ,పెంచికలపేట్ గొల్లపల్లి నాగారం ,రొంపికుంట ,సిద్ది పల్లె ,పేరపల్లి గ్రామాల్లో ఎన్యుమరేటర్లు ఇంటింటికి తిరుగుతూ వివరాలు సేకరించారు. ప్రస్తుతం వాటిని కంప్యూటర్లలో ఆపరేటర్లు డాటా ఎంట్రీ చేసే పనిలో నిమగ్నమయ్యారు. కాగా శనివారం తహసిల్దార్ వాసంతి మరియు ఇన్చార్జి ఎంపీడీవో కాటం భాస్కర్ ఎంట్రీని పరిశీలించారు. మొత్తం 8306 దరఖాస్తుల రాగా శుక్రవారం నుండే దరఖాస్తుల ఎంట్రీ ప్రారంభమైంది. త్వరితగతిన ఎంట్రీ పూర్తి చేయాలని పై అధికారులు సూచించారు. శనివారం సాయంత్రం వరకు కమాన్ పూర్ మండలంలో 239 డాటా ఏంటి అయినట్లు సమాచారం.

హుజూరాబాద్ వార్త

# మృతుని కుటుంబ సభ్యులకు పరామర్శ

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:



జమ్మికుంట మండలంలోని మాచనపల్లి గ్రామంలో ఇటీవల మృతి చెందిన అశోక్ యాదవ్ కుటుంబ సభ్యులను బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, జమ్మికుంట మాజీ జడ్‌పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యాం, బిజెపి ఓబిసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, రమేష్ యాదవ్, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా ఇసుక రవాణా



# చేస్తున్న రెండు ట్రాక్టర్లు పట్టివేత

జమ్మికుంట, ప్రభాత వార్త:

మానేరు వాగు నుండి ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లు శనివారం జమ్మికుంట పోలీసులు పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.... శనివారం ఉదయం జమ్మికుంట పెట్రోలింగ్ సిబ్బంది, ఏఎస్ఐ దామోదర్, హెడ్ కానిస్టేబుల్ సంపత్ లు కలిసి పెట్రోలింగ్ చేస్తుండగా జమ్మికుంట పట్టణంలోని కూరగాయాల మార్కెట్ దగ్గరకు వచ్చేసరికి రెండు ఇసుక ట్రాక్టర్లు ఇసుకను రవాణా చేస్తుండగా వాటిని ఆపి పేపర్లు పరిశీలించగా ఎలాంటి అనుమతులు పేపర్లు లేనందున అక్రమంగా రవాణా చేస్తున్నారని గుర్తించి విలాసాగర్ గ్రామానికి చెందిన అడగాని యాదగిరి, గరిగంటి రాజు లపై కేసు నమోదు చేసినట్లు జమ్మికుంట సిఐ వరంగంటి రవి తెలిపారు.

# బిజెపి నేతల సంబరాలు

బోయినిపల్లి, ప్రభాత వార్త:

మహారాష్ట్రలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి అత్యధిక మెజార్టీతో విజయం సాధించిందని, రాబోయే రోజుల్లో దేశమంతా బిజెపి విజయ దుందుభి మోగిస్తుందని బిజెపి మండల శాఖ అధ్యక్షులు గుడి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో బోయినిపల్లి మండల కేంద్రంలో టపాసులు కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి చొప్పదండి వర్గ జాయింట్ కన్వీనర్ ఉదా నరసింహ చారి, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి వార్త

## ఈనెల 27న వేములవాడకు ఉద్యమకారుల పాదయాత్ర

**పాదయాత్రను విజయవంతం చేయాలని పిలుపు**

పెద్దపల్లి రూరల్ ప్రభాతవార్త:



ఈనెల 27న కరీంనగర్ నుండి వేములవాడ వరకు తెలంగాణ ఉద్యమకారుల విజయ మహాసంకల్ప పాదయాత్రలో ఉద్యమకారులందరూ పాల్గొని విజయవంతం చేయాలని రాష్ట్ర ఫోరం కన్వీనర్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు గుండేటి ఐలయ్య యాదవ్ పిలుపునిచ్చారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్తూపం వద్ద సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులను గుర్తించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, కరీంనగర్ పట్టణంలోని అమరవీరుల స్తూపం వద్ద ఉదయం 11 గంటలకు పాదయాత్ర ప్రారంభమవుతుందని, తొలి మలి దశ ఉద్యమకారులందరు తరలి రావాలన్నారు . అనంతరం వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి వారికి మొక్కులు సమర్పించడం జరుగుతుందన్నారు. మంత్రి శ్రీధర్ బాబు ,ఎంపీ గడ్డం వంశీ పెద్దపెల్లి జిల్లాకు చెందిన ఎమ్మెల్యేల సహకారంతో ఉద్యమకారుల సంక్షేమాన్ని సాధిస్తామని దీమా వ్యక్తం చేశారు మంత్రి పొన్నం ప్రభాకర్ ఇటీవలే సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాశారని, పొన్నంకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దబ్బెడ చంద్రకళ , పోతు జోతి రెడ్డి , పిడుగు కృష్ణ , శ్రీమాన్ , కందుల సదాశివ , బింగి రాజు, లలిత ఠాగూర్ , కర్నాటి సీతక్క ,అక్క పాక లక్ష్మి ,కళావతి ,హరిత ,బూర్ల ధనంజయ్ , మారం మల్లేశం , మద్దెల సంజీవ్ , తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతలను పరిరక్షించటమే మాబ్ ఆపరేషన్ డ్రిల్ ముఖ్య లక్ష్యం

**- రామగుండం కమిషనరేట్‌లో మాబ్ ఆపరేషన్ మాక్ డ్రిల్ ప్రాక్టిస్**

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త.





శాంతి భద్రతలను పరిరక్షించటమే మాబ్ ఆపరేషన్ డ్రిల్ ముఖ్య లక్ష్యమని ఎఆర్ ఎసిపి సుందర్ అన్నారు. అక్రమంగా గుమ్మిగుడిన జన సమూహాలను కంట్రోల్ చేసేందుకు, అవాంఛనీయ సంఘటలు పోలీసుల దృష్టికి వచ్చినప్పుడు, (144) 163బిఎన్ఎస్ఎస్ సెక్షన్ అమలులో ఉన్న సందర్భంలో ప్రజల శాంతి భద్రతల నేపథ్యంలో పోలీసులు ఏ విధంగా స్పందించాలి, అక్రమ జన సమూహాలను ఏ విధంగా చెదరగొట్టాలనే వ్యూహంలో భాగంగా రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఆదేశాల మేరకు రామగుండం పోలీస్ కమిషనరేట్ పరేడ్ గ్రౌండ్‌లో ఎఆర్ ఎసిపి సుందర్ ఆధ్వర్యంలో గోదావరిఖని, పెద్దపల్లి సబ్ డివిజన్ సివిల్, ఎఆర్ పోలీసులకు మాబ్ ఆపరేషన్-మాక్ డ్రిల్ ప్రాక్టీస్ నిర్వహించారు. ప్రజల, ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేస్తూ విధ్వంసానికి పాల్పడుతున్న సందర్భాల్లో సమయ స్ఫూర్తితో వ్యవహరిస్తూ, జన సమూహాలను నియంత్రించి శాంతి భద్రతలను ఎలా నియంత్రించాలన్న వాటిపై ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశాన్ని సిబ్బందికి ఎసిపి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ ఎసిపి సుందర్ రావు, గోదావరిఖని టూటౌన్ సిఐ ప్రసాద్ రావు, ఇన్‌స్పెక్టర్, ఆర్ఐలు దామోదర్, మల్లేశం, సంపత్, గోదావరిఖని సబ్ డివిజన్ ఎస్ఐలు, పెద్దపల్లి సబ్ డివిజన్ ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు అనిల్, పోచలింగం, ఎఆర్, సివిల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మహారాష్ట్రలో గెలుపు పై బిజెపి సంబరాలు

పెద్దపల్లి టౌన్ ప్రభాతవార్త



మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో బిజెపి కూటమి అఖండ మెజార్టీతో గెలవడంతో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ ఆదేశాల మేరకు పట్టణంలోని జెండా చౌరస్తా వద్ద మండల శాఖ కావేట్ రాజగోపాల్, మేకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో టపాసులు పేల్చి , స్వీట్లు పంపిణీ చేసి విజయోత్సవ వేడుకలు జరిపారు. బిజెపి నాయకులు మాట్లాడుతూ మహారాష్ట్ర లో బిజెపి 141 సీట్లలో పోటీ చేస్తే 130 లో బిజెపి గెలిసి విజయ డంకా మోగించిందన్నారు. కాంగ్రెస్ ను ప్రజలు నమ్మే స్థితిలో లేరని అన్నారు. మోడీ హవా భారత దేశంలో కొనసాగుతున్న దనటానికి ఎన్నికల ఫలితాలే నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ దాడి సంతోష్, తంగేడ రాజేశ్వరరావు, పోల్సాని సంపత్ రావు, ఒల్లే తిరుపతి ,వేల్పుల రమేష్, పింజర్ల రాకేష్ ,ఉప్పు కిరణ్, సోడా బాబు, ముంజ రాజేందర్ ,పడాల శ్రీనివాస్, గుడ్ల సతీష్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు

## రచ్చపల్లిలో పొలం బాటలో విద్యుత్ అధికారులు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.




ధర్మారం మండలంలోని రచ్చపల్లి గ్రామంలో విద్యుత్ అధికారులు పొలం బాట కార్యక్రమాన్ని శనివారం ననిర్వహించారు. సూపరింటెండింగ్ ఇంజనీర్ కంకటి మాధవ రావు వినియోగదారులతో మాట్లాడుతూ విద్యుత్ సమస్యలున్నాయా అని రైతులతో అడిగి తెలుసుకున్నారు. రైతులు వారి పొలాల వద్ద స్టార్టర్లు, ఫ్యూజులు, స్టార్టర్ బాక్సులు నాణ్యతగా ఉండేలా చూసుకోవాలని అన్నారు. మోటార్‌లకు కెపాసిటర్లు బిగించుకోవాలని సూచించారు. విద్యుత్ పరంగా ఏమైనా సమస్యలుంటే విద్యుత్ సిబ్బందికి, టోల్ ఫ్రీ నెంబర్ 1912కు సమాచారం అందించాలని సూచించారు. లోవోల్టేజీ సమస్య రాకుండా కెపాసిటర్లు బిగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డివిజనల్ ఇంజనీర్ దాసరి తిరుపతి, డివిజనల్ ఇంజనీర్ టెక్నికల్ బి.రవి, ఎడిఇ విజయ్ గోపాల్ సింగ్, ఏఈ మహిపాల్ రెడ్డి, సెక్షన్ సిబ్బంది, రైతులున్నారు.

## రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌కు ఆహ్వానం

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్‌ను ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం గోదావరిఖనిలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ఆమోదం పొంది 75 సంవత్సరాలు గడుస్తున్న సందర్భంగా రామగుండం అసెంబ్లీ నియోజక వర్గ పరిధిలో నవంబర్ 26 నుంచి డిసెంబర్ 6 వరకు చేపట్టే కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు. కలిసిన వారిలో సీనియర్ జర్నలిస్ట్, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు, జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్, టిఆర్ఎస్, టిబిజికెఎస్ నాయకులు పర్లపల్లి రవి, నారాయణదాసు మారుతి, చెలకపల్లి శ్రీనివాస్, తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ వైస్ చైర్మన్ శనిగరపు రామస్వామి, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఎండి.నవాబు, టిఆర్ఎస్ నాయకులు చింటూ, ఇరువురాల శ్రావణ్, తాండ్ర సంతోష్, కొమ్ము మహేందర్ తదితరులున్నారు.



## క్రీడాకారులకు టీ షర్ట పంపిణీ

జూలపల్లి,ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా అల్లీపూర్ లో నేటి నుండి ప్రారంభం కాను న్న వాలీబాల్ టోర్నమెంట్ కు బయలుదేరి వెళుతున్న జూలపల్లి జట్టు కు క్రీడా దుస్తులను అందించిన మాజీ ఉప సర్పంచ్ కొప్పుల మహేష్.ఈ సందర్భంగా మహేశ్ మాట్లా డుతూ వాలీబాల్ క్రీడకు పెట్టింది పేరు. జూలపల్లి గ్రామం సీని యర్ క్రీడా కారులు చాల కష్టపడి రాష్ట్రస్థాయిలో మన ఊరి పేరు నిలబె ట్టారు. ఈ టోర్నమెంట్ లో కూడా మన జట్టు విజయ కేతనం ఎగురు వేయాలన్నారు.ఈ కార్యక్రమంలో గుడిపాటి సంతోష్ రెడ్డి, బుసారపు రవీందర్, మేరుగు రమేష్ ,కోడూరి రాజు,దీకొండ వెంకటేష్, అజయ్, సాయి,వేణు, సలీం,అశోక్,క్రీడాకారులు కోడూరి రాజశేఖర్, మహేష్ ,కేతన్, సాగర్ , రాకేష్ పాల్గొన్నారు.

## జనగణనలో కులగణన చేయాలి

పెద్దపల్లి టౌన్ ప్రభాతవార్త:



జనగణనలో కులగణన చేసి పార్లమెంటులో బీసీ బిల్లు ప్రవేశపెట్టాలని బీసీ సంఘం ఉమ్మడి జిల్లా ఇంచార్జి ఆది మల్లేశం, జిల్లా అధ్యక్షుడు మనోజ్ డిమాండ్ చేశారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో శనివారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ బిసి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని, ఇందుకు రాజ్యాంగ సవరణ చేయాలని కోరారు. చట్ట సభల్లో బిసి రిజర్వేషన్లను 50 శాతంకు పెంచాలని, పార్లమెంటులో తక్షణమే బీసీ బిల్లు ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేశారు. ఈనెల 25 న హైదారాబాద్ రవీంద్రభారతిలో జరగనున్న బిసిల సమరభేరికి జిల్లా నుండి అన్ని వర్గాల బీసీలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం సమరభేరి పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సమావేశంలో తాడూరి శ్రీమాన్, సరోజ సత్యనారాయణ, నోమూరి శ్రీధర్ రావు, ఆకుల స్వామి వివేక్ పటేల్, భూషణ వేణి రమేష్ , పొన్నం ప్రసాద్, మేడగోని శ్రీనివాస్ , వేల్పుల మల్లికార్జునరావు, ఇల్లందుల అంజిబాబు, తూముల శ్రీనివాస్, కంకటి శ్రీనివాస్, మంద భాస్కర్, బొద్దుల అరుణ, శైలజ, బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలు

పెద్దపల్లి టౌన్ ప్రభాతవార్త:

బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద బిఆర్ఎస్ నాయకులు మొలుమూరి శేఖర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా శేఖర్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, దళితుల ఆరాధ్య దైవం ప్రవీణ్ కుమార్ తన ఉద్యోగానికి రాజీనామా చేసి బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల కొరకు రాజకీయాల్లోకి రావడం సంతోషమని వారికి మేము పూర్తి మద్దతు అందిస్తున్నట్లు తెలిపారు. అరికెళ్ల ప్రసాద్, మొలుమూరి కోటేష్ , కల్వల సదయ్య ,దాసరి సతీష్, చిన్నూ తదితరులు పాల్గొన్నారు



## ఘనంగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలు

చొప్పదండి ప్రభాతవార్త

టిఆర్ఎస్ నాయకులు గురుకుల మాజీ ప్రిన్సిపల్ సెక్రెటరీ డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలను పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఘనంగా నిర్వహించారు ఈ మేరకు స్వేరోస్ ఫిట్ ఇండియా ఆధ్వర్యంలో ఈ వేడుకలను నిర్వహించగా పలువురు వక్తలు పాల్గొని మాట్లాడారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గురుకుల విద్యా విధానంలో పెను మార్పులను తీసుకువచ్చారని అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించారని పేర్కొన్నారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదినాన్ని ప్రతిజ్ఞ దినంగా జరుపుకుంటామని వారు తెలిపారు. ఉద్యోగంలో, రాజకీయాల్లో ఆర్.ఎస్.పి తనదైన ముద్ర వేస్తూ ముందుకు సాగుతున్నారని అన్నారు. ఆయన పోలీస్ పదవి కాలంలోనే అత్యున్నత సేవలకు రాష్ట్రపతి పోలీస్ మెడల్ ని



అందుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వేరోస్ అంబేద్కర్ యువజన సంఘం మండల ప్రధానకార్యదర్శి కళ్లేపల్లి అరవింద్, స్వేరోస్ పట్టణ అధ్యక్షులు కొత్తూరి శ్రవణ్, ఇరుగురాళ్ళ రమేష్, మాచర్ల రోహిత్, తడగొండ ప్రవీణ్ కుమార్, కనకం శ్రీను, తాంద్ర లూకా, కళ్లేపల్లి రిషి, స్వేరోస్ ఫిట్ ఇండియా సభ్యులు పాల్గొన్నారు.




## ప్రజా పాలన పై సారథి కళాకారుల ఆట,పాట

చొప్పదండి ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం మొదటి వజ్రోత్సవాలలో భాగంగా ప్రవేశపెడుతున్న ఆరు గ్యారంటీల అమలు పై జిల్లా కలెక్టర్ పమేలసత్పతి సూచన మేరకు సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి లక్ష్మణ్ కుమార్ నేతృత్వంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాబృందం చొప్పదండి మండల కేంద్రంలో మున్సిపల్ కమిషనర్ కె నాగరాజు సమక్షంలో సంక్షేమ పథకాలను వివరిస్తూ ఆట,పాటలతో అలరించారు చొప్పదండి మండలంలోని చాకుంటా, కొలిమికుంట గ్రామాలలోను కళా ప్రదర్శన నిర్వహించారు ఆయా గ్రామాల కార్యదర్శులు,ఆశావర్కర్లు, అంగన్వాడీలు,ఎఎన్ఎంలు భాగస్వాములయ్యారు కార్యక్రమంలో కళాకారులు దుర్గం మురళి,ఒల్లాల వాణి,పొద్దుపొడుపు శంకర్, కైరి తిరుపతిగౌడ్,గొల్లపల్లి శ్రీకాంత్ చారి,సోనీ పటేల్, రాధా,సంధ్య, పంతంగి అర్చన,ఉదయ, నవాజ్ తదితరులు పాల్గొన్నారు

## జ్ఞాన సరస్వతి సేవాదళ్ ఆధ్వర్యంలో హనుమాన్ చాలీసా పారాయణం

చొప్పదండి ప్రభాతవార్త



చొప్పదండి పట్టణంలోనిజ్ఞాన సరస్వతి సేవాదళ్ సభ్య లు దండే రమాదేవి ఆధ్వర్యంలో తీగల గుట్టపల్లి కోదండ రామాలయం లో హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించారు మధ్యాహ్నము కరీంనగర్లో పూసాల భూమేష్ వసంత స్వగృహం లోహనుమాన్ చాలీసా పారాయణము నిర్వహించారు. సాయంత్రం వెంకట్రావుపల్లి లో సీతారామ చంద్రమూర్తి ప్రతిష్టాపన సందర్భంగాహనుమాన్ భజన మండలి ఆధ్వర్యంలో అఖండ భజన కార్యక్రమము నిర్వహించారు గ్రామంలోని పుర ప్రముఖులు జ్ఞాన సరస్వతి సేవాదళ్ సభ్యులను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో దండే రమాదేవి గుర్రం జయప్రద విజయలక్ష్మి మంగ రమ పద్మ సరళ విజయ కవిత అరుణ సుదిష్ట తిరుమల భారతి సత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పోతారంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన డిసిఓ


మల్యాల ప్రభాతవార్త



మల్యాల మండలం పోతారంలో ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వారి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం జిల్లా సహకార అధికారి మనోజ్ కుమార్ సందర్శించారు, రైతులకు దేశంలో ఎక్కడలేని విధంగా సన్న రకం వరి ధాన్యం కు అదనంగా 500 బోనస్ ఇవ్వడం వలన రైతులకు అదనంగా ఆదాయం సమకూర్తుందన్నారు, కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేస్తున్నా మన్నారు, కాగా సహకార అధికారి మనోజ్ కుమార్ ని సింగల్ విండో చైర్మన్ సాగర్ రావు సన్మానించారు, కార్యక్రమంలో విండో సీఈవో గంగాధర్ పాల్గొన్నారు

## మహారాష్ట్రలో విజయంపై మల్యాల లో బిజెపి నాయకుల సంబరాలు

మల్యాల ప్రభాతవార్త



మహారాష్ట్ర లో జరిగిన ఎన్నికల్లో మహా యుతి ఘన విజయం సాధించడం పట్ల శనివారం మల్యాల మండల బిజెపి నాయకులు సంబరాలు నిర్వహించారు , మహారాష్ట్రలో మహా విజయం సాధించడం కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తీర్పుకు నిదర్శమని, వారు ఈ సందర్భంగా స్వీట్లు పంచి టాపాసులు పేల్చారు, కార్యక్రమం బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు వేణు, నాయకులు వెంకటస్వామి యాదవ్, మల్లేశం ,రాజశేఖర్, మైపాల్, జనగాం రాములు, గంగాధర్, చందు, రాజకుమార్, నీలం రవి, పాల్గొన్నారు

## బిజెపి నేతల సంబరాలు

**జమ్మికుంట, ప్రభాత వార్త:** మహారాష్ట్రలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి అత్యధిక మెజార్టీతో విజయం సాధించిందని, రాబోయే రోజుల్లో దేశమంతా బిజెపి విజయ దుందుభి మోగిస్తుందని జమ్మికుంట మాజీ జడ్పిటిసి డాక్టర్ శ్రీరాం శ్యాం, ఓబిసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్ అన్నారు. మహారాష్ట్రలో బిజెపి విజయం సాధించడం పట్ల జమ్మికుంట బిజెపి నాయకులు స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబిసి మోర్చా అధ్యక్షుడు దొంతరవేన రమేష్ యాదవ్, కైలాసకోటి గణేష్, నరిగే రాజేందర్, నిమ్మల శంకర్, కూర సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## జ్ఞాన సరస్వతి ఆలయంలో విద్యార్థుల పూజలు

చొప్పదండి ప్రభాతవార్త



చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో కరీంనగర్ నగరంలోని చైతన్య భారతి ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయులు ప్రత్యేక పూజలను నిర్వహించారు ఈ మేరకు ఆలయ ప్రధాన అర్చకులు సింహాచలం జగన్మోహన్ స్వామి శ్రీ భాష్యం నవీన్ కుమార్లు వారికి పూజా కార్యక్రమాలను నిర్వహించి ఆశీర్వచనాలను అందించారు ఈ సందర్భంగా విద్యార్థులు విద్యారంగంలో ఉన్నతులుగా ఎదిగి తల్లిదండ్రుల గురువుల పేరు నిలపాలని సూచించారు విద్యార్థులకు దైవ సంకల్ప బలం ఉండాలని దీవించారు కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బద్దం మైపాల్ రెడ్డి పాఠశాల ఇన్చార్జి సుజాత తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థినీలకు చట్టాలపై అవగాహన సదస్సు

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలంలోని కస్తూరిబా ప్రభుత్వ విద్యాలయంలో న్యాయ విజ్ఞాన సదస్సు ఆధ్వర్యంలో విద్యార్థినీలకు శనివారం చట్టాలపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిధిగా జూనియర్ సివిల్ జడ్జీ పి. అలేఖ్య, అడిషనల్ జ్యూడిషనల్ మెజిస్ట్రేట్ జి. స్వాతి, ఫస్ట్ అడిషనల్ జూనియర్ కం జడ్జీ పద్మ సాయి లు ముఖ్య అతిథిగా హాజరై బాలికలను ఉద్దేశించి మాట్లాడుతూ... ప్రస్తుత సమాజంలో బాలికలకు న్యాయ చట్టాల పై అవగాహన కలిగి ఉండాలని, ఎలాంటి ఇబ్బందులు తలెత్తిన వెంటనే రక్షణ సహాయానికై 100 నెంబర్ కి సంప్రదించాలని, బాలికలు ఎప్పుడు ధైర్యంగా ఉండాలని, ఉచిత న్యాయ సలహా కేంద్రాన్ని వినియోగించుకోవాలని, వివాహానికి కనీస వయసు అమ్మాయిలకు 18, అబ్బాయిలకు 21 సంవత్సరాలు ఉండాలని, ఫోక్సో చట్టం పై మహిళలు సమాజంలో హింసకు గురైతే, భర్త వేధింపులకు గురైతే భర్త నుండి రావాల్సిన భరణాన్ని, అలాగే వృద్ధ దంపతలకు తమ పిల్లల చేత వేధింపులకు గురైనట్లయితే, చట్టరీత్యా వారికి రావాల్సిన ఆస్తిని తిరిగి పొందవచ్చునని, వాహనాలు నడిపేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మైనర్ డ్రైవింగ్ వల్ల జరగబోయే ప్రమాదాలను నివారించాలని, డ్రగ్స్ కు బానిసలు కావద్దని, తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా ఉన్నత స్థాయిలో నిలవాలని, బాలికలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పై సవిరంగా వివరించారు. ఈ అవగాహన సదస్సులో అడ్వకేట్ అరుణ్ కుమార్, లోక్ అదాలత్ మెంబర్ తిరుపతి, భాను కిరణ్, న్యాయవాదులు, లీగల్ అడ్వైజర్ వెంకన్న, శైలజ, స్పెషల్ ఆఫీసర్ సునీత, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# రాజన్నను దర్శించుకున్న హంపి పీఠాధిపతి

వేములవాడ, ప్రభాతవార్త.



దక్షిణ కాశీగా పేరుగాంచిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయాన్ని హంపి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విరూపాక్ష విద్యారణ్య స్వామి శనివారం దర్శించుకున్నారు. స్వామివారికి ఆలయ అర్చకులు వేద ఉచ్చారణలతో స్వస్తి స్వాగతించారు. ఈ సందర్భంగా రాజరాజేశ్వర స్వామిని పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విరూపాక్ష విద్యారణ్య స్వామి దర్శించుకొని పూజలు చేశారు. స్వామివారి దర్శనం అనంతరం కల్యాణ మండపంలో ఆలయ సంప్రదాయ ప్రకారం పాద పూజ నిర్వహించగా, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఆలయ ఈఓ కె.వినోద్ రెడ్డి పాద పూజ చేసి ఆశీర్వచనాలు తీసుకున్నారు.రాజన్న ఆలయ అభివృద్ధి పనులకు సిఎం రేవంత్ రెడ్డిచే భూమి పూజ చేసిన చోట హంపి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విరూపాక్ష విద్యారణ్య స్వామి వారు పూజలు నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కుటుంబ సమేతంగా స్వామివారి ఆశీర్వాదం తీసుకున్నారు.

# నాడు తండ్రి... నేడు తల్లి మృతితో అనాథగా మారిన చిన్నారి

కోనరావుపేట: ప్రభాతవార్త:

రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం నిమ్మపల్లి,గ్రామంలో తల్లి దండ్రుల మృతితో 9వ తరగతి చదువుతున్న ఇస్లావత్ నవ్య శ్రీ, అనే అమ్మాయి అనాథగా మారింది. వివరాలలోకి వెళ్తే నిమ్మపల్లి,గ్రామానికి చెందిన ఇస్లావత్ భాస్కర్, భారతి, దంపతులకు నవ్య శ్రీ అనే కూతురు కలదు.సంతోషంగా బ్రతుకు తున్న వీరి జీవితాన్ని



విధి వక్రీకరించింది భాస్కర్, గత నాలుగు సంవత్సరాల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా భారతి తన కూతురితో కలిసి జీవిస్తుంది ఇదే క్రమంలో అనారోగ్యానికి గురికావడంతో హాస్పిటల్లో చికిత్స పొందుతూ మృతి చెందింది.దీంతో తన కూ తురు నవ్యశ్రీ అనాథగా



మారింది, కోనరావుపేట మో డల్ స్కూల్లో 9వ తరగతి చదువుతున్న నవ్యశ్రీ, గుం డెలు పగిలేలా రోదిస్తున్న తీరు చూసి గ్రామస్తులు కంట తడి పెట్టారు. నవ్యశ్రీ,ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## బల్లార్‌పూర్ బిజెపి అభ్యర్థిని కలిసిన బిజెపి జిల్లా అధ్యక్షుడు

వేములవాడ, ప్రభాతవార్త.



మహారాష్ట్రలోని బల్లార్‌పూర్ అసెంబ్లీ నియోజక వర్గం నుంచి విజయం సాధించిన బిజెపి అభ్యర్థి సుధీర్ ముంగంటివార్‌ను బిజెపి రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ చంద్రాపూర్‌లో కలిశారు. బిజెపి అభ్యర్థి సుధీర్ ముంగంటివార్ బల్లార్‌పూర్ నియోజక వర్గంలో విజయం సాధించడం పట్ల ఆయనకు శాలువా కప్పి సన్మానించి, అభినందనలు తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వాన్ని నమ్మి బిజెపి అభ్యర్థులను మహారాష్ట్ర ప్రజలు అఖండ మెజారిటీతో గెలిపించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## సౌజన్య కు 50 వేల ఆర్థిక సహాయం చేసిన పూర్వ విద్యార్థులు

ఓదెల ప్రభాతవార్త :



ఓదెల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల 2004 2005 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు వాళ్ల తోటి విద్యార్థురాలైన పాలు దాసరి సౌజన్య భర్త కుమార్ సుమారు 6 సంవత్సరాల క్రితం అనారోగ్యంతో మరణించగా ఆమె ఆర్థికపరిస్థితి బాగోలేనందున సౌజన్య తోటి చదువుకున్న పూర్వ విద్యార్థులు 2004 05 పదవ తరగతి బ్యాచ్ సంబంధించిన విద్యార్థులు 50 వేల రూపాయలను ఆమె కూతురు పెరుమీద పోస్టు ఆఫీసు నందు ఫిక్స్ డిపాజిట్ చేసి సౌజన్యకు అందజేసినారు 50 వేల ఆర్థిక సహాయం చేసి నాకు ధైర్యం కల్పించిన నాకు బాసటగా నిలిచిన పూర్వ విద్యార్థులకు పేరుపేరునా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు

## 25న ఎంఆర్‌పిఎస్ నూతన మండల కమిటీ ఎన్నిక

ముత్తారం, ప్రభాతవార్త.

ఈ నెల 25న ముత్తారం మండల ఎంఆర్‌పిఎస్ నూతన కమిటీని ఎన్నుకోనున్నట్లు ఎంఆర్‌పిఎస్ జిల్లా అధికార ప్రతినిధి, ముత్తారం మండల ఇన్‌ఛార్జి పొట్ల రమేష్ మాదిగ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి అనుబంధ సంఘాల సంస్థాగత నిర్మాణం, బలోపేతంలో భాగంగా ముత్తారం మండల కమిటీని ఎన్నుకోవడం జరుగుతుందని, అన్ని గ్రామాల ఎంఆర్‌పిఎస్ నాయకులు పాల్గొనాలని కోరారు.

## అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:



వేములవాడ పట్టణంలో శ్రీ అయ్యప్ప స్వామి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈనెల 16వ తేది నుండి జనవరి 5వ తేది వరకు జరిగే అన్నదాన కార్యక్రమంలో శనివారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొని స్వామి వాటికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. భక్తి భావం పెంపొందించేలాగా స్వాముల కార్యక్రమాలు ఉన్నాయని అన్నారు. అలాగే ఆ స్వామివారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండి అందరూ బాగుండాలని కోరుకున్నారు.

## సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా మడ్డి రాజ్ కుమార్

రామగిరి ప్రభాతవార్త:



ఐఎన్టియుసి సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా మడ్డి రాజ్ కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు ఐఎన్టీయూసీ కేంద్ర కమిటీ ఉత్తర్వులు జారీ చేశారు.ఆర్ జి త్రీ ఏరియా ఓసిపి 2 కి చెందిన మడ్డి రాజకుమార్ కాంగ్రెస్ పార్టీకి సంబంధించి గత ఎమ్మెల్యే, ఎంపీ, ఐఎన్టీయూసీ యూనియన్ ఎన్నికల్లో లో కీలక పాత్ర పోషించినందుకు తన సేవలను గుర్తించి రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు,మినిమం వేజ్ బోర్డు చైర్మన్ (ఐఎన్టియుసి సెక్రెటరీ జనరల్) జనక్ ప్రసాద్ సహకారంతో ఐఎన్టీయూసీ సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రెటరీగా నియమితులైన సందర్భంగా వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో ఇచ్చినటువంటి పదవికి తప్పకుండా కాంగ్రెస్ పార్టీకి,ఐఎన్టియుసి యూనియన్ కి ,కార్మిక వర్గానికి ఎల్లవేళలా సేవ చేస్తానని ఈ సందర్భంగా రాజ్ కుమార్ పేర్కొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడ్డ వారికి జరిమానా, జైలు శిక్ష

వేములవాడ, ప్రభాతవార్త.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడ్డ వారికి వేములవాడ కోర్టు జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ జరిమానా, జైలు శిక్ష విధించారని వేములవాడ రూరల్ ఎస్ఐ మారుతి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వేములవాడ రూరల్ మండల పరిధిలో ఇటీవల నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన 10 మందిని వేములవాడ కోర్టులో జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ముందు హాజరు పరిచినట్లు ఎస్ఐ తెలిపారు. కాగా 10 మందిలో ముగ్గురికి ఒక రోజు జైలు శిక్షతోపాటు వెయ్యి రూపాయల జరిమానా, మిగతా 7గురికి ఒక్కొక్కరికి 1500 రూపాయల చొప్పున జడ్జి జరిమానా విధించారని తెలిపారు. మద్యం సేవించి ఎవరూ వాహనాలు నడపవద్దని, రోడ్డు ప్రమాదాల రహిత సమాజం కోసం ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని అన్నారు.

# వేములవాడ వార్త




## గోవిందరాజుల స్వామివారిని దర్శించుకున్న ప్రభుత్వ విప్

చందుర్తి నవంబర్ 23 ప్రభాతవార్త:



చందుర్తి మండలం సనుగుల గ్రామంలోని శ్రీ శ్రీదేవి భూదేవి సమేత గోవిందరాజుల స్వామి వారిని శనివారం ప్రభుత్వ విప్,వేములవాడ శాసన సభ్యులు ఆది శ్రీనివాస్ దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు, స్థానిక నాయకులతో కలసి స్వామివారిని దర్శించుకున్నారు.. ఆలయ కమిటీ సభ్యులు ప్రభుత్వ విప్ కు ఘనస్వాగతం పలికారు.. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు..అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు.గోవింద రాజుల స్వామి వారి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని, సకాలంలో వర్షాలు సమృద్ధిగా కురిసి రైతులు పాడిపంటలతో సంతోషంగా ఉండాలని వేడుకున్నారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతపంంటి రామస్వామి, నాయకులు పొద్దుపొడుపు లింగారెడ్డి, ముస్కు ముకుంద రెడ్డి, గోట్టే ప్రభాకర్, ఎగోలపు శ్రీనివాస్,బాణాల రవీందర్ రెడ్డి,చేలుకల తిరుపతి,బుజ్జి మల్లేశం,మల్లారపు రాజయ్య, ఇందూరి మధు, ఈసరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభాత వార్తకు స్పందన -వినియోగంలోకి వచ్చిన వంటగది




కోనరావుపేట, ప్రభాతవార్త:

కొనరావుపేట మండలం ధర్మారం ఉన్నత పాఠశాలలో వంటగదిని అధికారులు శనివారం వినియోగంలోకి తెచ్చారు. బిల్లు రాలేదని వంటగదికి తాళం అన్న శీర్షికతో ఈ నెల 20న ప్రభాత వార్తకు వచ్చిన కథనానికి అధికారులు స్పందించారు. గ్రామ కార్యదర్శి శ్రీకాంత్ కాంట్రాక్టర్‌తో మాట్లాడి బిల్లు వచ్చేలా చేస్తానని చెప్పడంతో కాంట్రాక్టర్ రాములు వంటగది తాళం అప్పగించారు. కార్యదర్శి ఎంఈవో మురళీనాయక్ అప్పగించగా శనివారం ప్రారంబించి వినియోగంలోకి . తెచ్చారు. మధ్యాహ్న భోజన నిర్వాహకులకు అప్పగించారు.

## కరాటే శిక్షణా తరగతులను వినియోగించుకోవాలి

కోనరావుపేట: ప్రభాత వార్త

పాఠశాలలో చదివే విద్యార్థినుల కోసం ఏర్పాటు చేస్తున్న కరాటే శిక్షణా తరగతులను వినియోగించుకోవాలని ప్రధానోపాధ్యాయుడు షాబుద్దీన్ కోరారు. నిజామాబాద్ ఉన్నత పాఠశాలలో కరాటే శిక్షణా తరగతులను శనివారం ప్రారంబించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థినులకు ప్రస్తుత రోజుల్లో కరాటే శిక్షణ అత్యవసరమన్నారు. ఆత్మరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కరాటేలో శిక్షణ పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో శిక్షకులు మంగళగిరి శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సెక్యూరిటీ సిబ్బంది అనుక్షణం అప్రమత్తంగా ఉండాలి

**సెక్యూరిటీ జీఎం**

రామగిరి ప్రభాతవార్త:



సెక్యూరిటీ సిబ్బంది అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలని కార్పొరేట్ సెక్యూరిటీ విభాగం జనరల్ మేనేజర్ సిహెచ్.లక్ష్మీనారాయణ అన్నారు. శనివారం రామగుండం3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలలో వారు పర్యటించారు. ముందుగా రామగుండం3 ఏరియా ఇంచార్జ్ జనరల్ మేనేజర్ గుంజపడుగు రఘుపతిని కలిసి ఏరియాలో సెక్యూరిటీ పరంగా చేపడుతున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. సెక్యూరిటీ జనరల్ మేనేజర్ గా బాధ్యతలను స్వీకరించిన తర్వాత మొదటిసారిగా ఏరియాలో పర్యటించిన సందర్భంగా ఇంచార్జ్ జీ.యం. రఘుపతి ఇతర అధికారులతో కలిసి వారిని ఘనంగా సన్మానించారు. అనంతరం వారు అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్, ఓసిపి 1, 2 ఉపరితల గనులలో ఉన్న చెక్ పోస్టులు, స్టోర్స్, స్క్రాప్ యార్డ్, వ్యూ పాయింట్లను సందర్శించి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ యొక్క ఆస్తుల పరిరక్షణలో సెక్యూరిటీ విభాగం సిబ్బంది పాత్ర కీలకమని, గనులు, విభాగాలలో సింగరేణికి సంబంధించిన సామగ్రి దొంగతనం జరగకుండా చూడాలని అన్నారు. సెక్యూరిటీ సిబ్బంది బాధ్యతాయుతమైన విధులు నిర్వహిస్తూ, అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని అన్నారు. వారి పర్యటనను పురస్కరించుకొని ఏరియా సెక్యూరిటీ, పర్సనల్ విభాగం, ఓ.సి2 గని అధికారులు వారిని సన్మానించారు. పర్యటనలో భాగంగా వారితోపాటు అడ్రియాల ప్రాజెక్ట్ అధికారి కొలిపాక నాగేశ్వరరావు, ఓ.సి. 2 ప్రాజెక్ట్ అధికారి సిహెచ్.వెంకటరమణ, ఏరియా సెక్యూరిటీ అధికారి అబ్దుల్ షబ్బీరుద్దీన్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, పర్యావరణ అధికారి పి.రాజారెడ్డి, అధికారులు కె.చంద్రశేఖర్, గుర్రం శ్రీహరి, పి.రాజేశం, మధిన్ హుస్సేన్, జూనియర్ ఇన్స్ పెక్టర్ టి.లింగయ్య, ఇతర సెక్యూరిటి సిబ్బంది పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్**

మంథనిరూరల్ ప్రభాతవార్త

రైతుల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో మంథని మండలం గాజులపల్లి కేంద్రాన్ని సంఘ డైరెక్టర్ ఆకుల రాజబాపు, గుమ్నూరు కేంద్రాన్ని డైరెక్టర్ లెక్కల కిషన్ రెడ్డి, లక్కేపూర్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సింగిల్విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ, సన్న వడ్లకు రూ.500 బోనస్ చెల్లింపు చేయడం తమ ప్రభుత్వం రైతులకు ఇస్తున్న ప్రాధాన్యతకు నిదర్శనమని అన్నారు. ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా తగు చర్యలు చేపడుతున్నామని అన్నారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు చేసిన ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలిస్తూ వెనువెంటనే ట్యాబ్ లో రైతువారి ధాన్యం, ట్రాన్స్పోర్ట్ వివరాలు నమోదు చేసి రైతుల బ్యాంక్ ఖాతాల్లో డబ్బులు జమ అయ్యేలా చూస్తున్నామని అన్నారు. సన్న వడ్లకు బోనస్ చెల్లింపు చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబులకు రైతుల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో సంఘ డైరెక్టర్ కొత్త శ్రీనివాస్, ఉడుత మాధవిపర్వతాల్ యాదవ్, మున్సిపల్



చైర్పర్సన్ పెండ్రి రమసురేష్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ముస్కుల సురేందర్ రెడ్డి, మాజీ ఎంపిపి కొండ శంకర్, నాయకులు పర్యవేన మోహన్, వేల్పుల రాజు, తొగరి ఓదెలు, ఇసంపల్లి శ్రీనివాస్, దాది క్రాంతి, పొనగంటి రమేష్, ఎరుకల నరేష్ రైతులు, సంఘ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ కరాటే పోటీల్లో మంథని విద్యార్థుల ప్రతిభ

మంథని – ప్రభాతవార్త

జాతీయ కరాటే పోటీల్లో మంథనికి చెందిన జపాన్ షిటోరియా కరాటే విద్యార్థులు సినీనటుడు కృష్ణంరాజు స్మారకార్థం నిర్వహించిన పోటీల్లో ప్రతిభ కనభర్చిన వారికి సినీ నటుడు సుమన్ బహుమతులు అందించారని శిక్షకులు కావేటి సమ్మయ్య తెలిపారు. శనివారం ఉమ్మడి కరీంనగర్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన జాతీయ కరాటే పోటీల్లో సబ్జూనియర్ కాటా పోటీల్లో, కుమతి విభాగంలో అత్యంత ప్రతిభ కనభర్చి బంగారు, వెండి పథకాలు సాధించారు. బంగారు పథకాలు సాధించిన విద్యార్థుల్లో తుల్చే గారి సహస్ర, వి.అథితి, అట్టెం రాఘవ, వెండిపథక సాధించిన వారిలో జడగాల మనస్వినీ, కాంస్య పథకం సాధించిన వారిలో సుంకరి లక్ష్మి ప్రియ, ఐలి సౌమత్య, గంధం లక్ష్మి ప్రసన్న, అట్టెం రక్షిత్, బండారి మణికంఠ, బెజ్జంకి అక్షయ్ కీర్తన్, పొగుల శివసాకేత్, మారుదుకొండ రిషి, మంథని భరద్వాజ్లు పతకాలు సాధించారని ఆయన తెలిపారు. పతకాలు సాధించిన విద్యార్థులను సినీనటుగు సుమన్ తో పాటు జపాన్షిటోరియా జాతీయ ఉపాధ్యక్షుడు పాపయ్య, కార్యనిర్వాహణ అధ్యక్షుడు గుంటుపల్లి



సమ్మయ్య, కాయ్ రాష్ట్ర అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్, ప్రధానకార్యదర్శి నరేందర్, కోశాధికారి సాయికుమార్, గౌరు రాజిరెడ్డి, కావేటి శివగణేష్, నాగిలి రాకేష్, జగడాల శివాని, మొట్టు హాసిని అభినందించారు.

# ఓటు హక్కు నమోదుకు చివరి అవకాశం

**మానకొండూర్. ప్రభాతవార్త :**

18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు ఓటర్ నమోదు కోసం చివరి అవకాశాన్ని ఈనెల 28 వరకు ప్రభుత్వం కల్పించిందని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మానకొండూరు మండల తాసిల్దార్ రాజేశ్వరి తెలిపారు. శనివారం భారత ఎన్నికల సంగం, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం మండలంలో నిర్వహించారు. మండల పరిధిలోని లింగాపూర్, వెల్ది, గ్రామాలలో ప్రత్యేక ఓటర్ నమోదు కేంద్రాలను మండల తాసిల్దార్ తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరూ ఓటర్లుగా నమోదు చేసుకోవడానికి అర్హులని తెలిపారు. ఓటర్ నమోదుకై ఈనెల 28 వరకు మీ స్థానిక డిఎల్ఓ, ఏ ఈ ఆర్ ఓ,ఈ ఆర్వో, డిఈఓ కి వద్ద దర ఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఓటరు నమోదులో తప్పులుంటే సరి చేసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమాన్ని రెండు రోజులపాటు కొనసాగనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ఓటర్ నమోదు కోసం కల్పించిన చివరి అవకాశాన్ని సద్వినియో గం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నవాబ్ తాసిల్దార్ రాకేష్, ఆర్ ఐ 2 ఫహీమొద్దీన్, రికార్డ్ అసిస్టెంట్ వీరేందర్, బి ఎల్ వోలు పద్మజలు, తదితరులు పాల్గొన్నారు.

# పిడిఎస్ బియ్యం పట్టివేత

**బోయినిపల్లి, ప్రభాత వార్త:**

బోయినిపల్లి మండలం మల్కాపూర్ గ్రామంలో పెట్రోలింగ్ చేస్తుండగా ఏపి 15 ఏ 2276 గల బైక్ పై ఒక సంచి వేసుకొని రాగా అతడిని ఆపి చెక్ చేయగా అందులో పిడిఎస్ బియ్యం ఉన్నాయి. కాగా మల్కాపూర్ గ్రామానికి చెందిన గంట అనిల్ చుట్టుపక్కల గ్రామాలు తిరుగుతూ పిడిఎస్ బియ్యం కొని ధిల్లి కృష్ణ గ్రామం పూడూర్ చిట్టి రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, గ్రామం తిప్పాయపల్లి పూడూరి ప్రభాకర్ అను వారికి అమ్ముతున్నానని తెలిపారు. అతనిని విచారించగా 13 క్వింటాళ్ళ పిడిఎస్ బియ్యం నలుగురి వద్ద దొరికాయని, వెంటనే ఆ వ్యక్తులను, బైక్ ను, బియ్యంను పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చి నలుగురి పై కేసు నమోదు చేయడం జరిగిందని మండల ఎస్ఐ పృథ్వీధర్ గౌడ్ తెలిపారు.

మంథని వార్త



# ప్రజాపాలన విజయోత్సవాలపై కళాకారుల అవగాహన

మంథనిరూరల్ ప్రభాతవార్త :



తెలంగాణ ప్రభుత్వం ప్రజాపాలన విజయోత్సవాల సందర్భంగా మంథని, మంథని మండలంలోని ఎక్లాస్పూర్,గ్రామంలో ప్రభుత్వం చేపట్టిన 6 గ్యారంటీలు మరియు ప్రజా సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల పైన ప్రజా పాలన విజయోత్సవ వారోత్సవాల్లో భాగంగా శనివారం నాడు మొదటి రోజు చాలా ఉత్సాహంగా తెలంగాణ సాంస్కృతి సారధి పెద్దపల్లి కళాకారులచే ఆట పాటల కళ ప్రదర్శనల ద్వారా ప్రచార వాహనంలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాలు ఈనెల 19 నుండి డిసెంబర్ 7 వరకు ప్రతిరోజు రోజుకు మూడు గ్రామాల చొప్పున సాంస్కృతిక సారధి కళాకారులు జిల్లా వ్యాప్తంగా కళా ప్రదర్శనలు ఇవ్వడం జరుగుతుందని సాంస్కృతి సారధి కళాబృందం తెలిపారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సారథి కళాకారులు దయా నర్సింగ్, ఈదునూరి పద్మ, జనగామ రాజనర్సు, కొండ్ర వెంకన్న, సొనగుండా రవీందర్, జిన్నా రమ, దీకొండ శ్రావణ్, మంథని స్పందన, జెన్ని శ్వేత, ఉప్పు స్పందన, పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమం నవంబర్ 25కు వాయిదా

**జిల్లా ఇంచార్జి పౌర సంబంధాల అధికారి బి.జగన్**

మంథని ప్రభాతవార్త :

మంథని లో నవంబర్ 24న జరగాల్సిన ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమం నవంబర్ 25కు వాయిదా పడిందని జిల్లా ఇంచార్జి పౌర సంబంధాల అధికారి బి.జగన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తవుతున్న నేపథ్యంలో ప్రజాపాలన ప్రజా విజయోత్సవ కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తుందని, ఇందులో భాగంగా నవంబర్ 24న మంథని లో జరగాల్సిన ప్రజా ప్రభుత్వం పిలిచింది కార్యక్రమం నవంబర్ 25 వాయిదా పడిందని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నవంబర్ 25న మంథని శివ కిరణ్ గార్డెన్స్ లో ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమం నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు జరుగుతు న్నాయని, ఈ కార్యక్రమానికి మంత్రులు, ఎమ్మెల్యేలు , ఎమ్మెల్సీలు ప్రజా ప్రతినిధులు హాజరవుతారని, ప్రజలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా ఇంచార్జి పౌర సంబంధాల అధికారి బి.జగన్ తెలిపారు.

# ప్రజల సమస్యలకు పరిష్కారం చూపిన డిఎం

మంథని – ప్రభాతవార్త

మంథని డిపో పరిధిలోని ప్రయాణికులు తమ సమస్యలను డయల్ యువర్ డిఎం కార్యక్రమంలో డిఎం రాజశేఖరంకు వివరించగా వారికి డిఎం పరిష్కార మార్గం చూపారు. శనివారం డయల్ యువర్ ఆర్టీసీ డిఎం కార్యక్రమంలో భాగంగా పలువురు తమ సమస్యలను డిఎం దృష్టికి తీసుకవచ్చారు. వీరిలో కొంతమంది మంథని నుండి జమ్మికుంటకు బస్సు సర్వీసును పునరుద్దరించాలని కోరారని, కొంత మంది మంథని నుండి ఆరెందకు నైట్ సర్వీసు పునరుద్దరించాలని కోరారని డిఎం తెలిపారు. కాగా మంథని డిపోకు కొత్త బస్సులు వస్తున్నాయని వచ్చిన తరువాత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చూపిస్తామన్నారు. అదేవిధంగా మరికొంత మంది కరీంనగర్ నుండి మంథనికి రాత్రి 10 తరువాత ఒక బస్సును పెట్టాలని కోరారని దీనిని బస్సుల టైమింగ్ను బట్టి ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు. డయల్ యువర్ డిఎం కార్యక్రమంలో ప్రయాణికులు వారి సమస్యలను తమ దృష్టికి తీసుకవచ్చినందుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# కార్మికుల సమస్యల పరిష్కారంలో ముందుండేది టిబిజికెఎస్

**- టిబిజికెఎస్ ఆర్జీ 2 ఉపాధ్యక్షులు ఐలి శ్రీనివాస్**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారంలో ముందుండే ఒకే ఒక యూనియన్ టిబిజికెఎస్ అని యూనియన్ ఆర్జీ 2 ఉపాధ్యక్షులు ఐలి శ్రీనివాస్ అన్నారు. శనివారం సింగరేణి ఆర్జీ 2 ఏరియాలోని వకీలుపల్లి గనిని ఆయన సందర్శించి, కార్మికులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్మిక సమస్యల పరిష్కారమే ధ్యేయంగా టిబిజికెఎస్ పని చేస్తుందని అన్నారు. గత సంవత్సరం 18 నెలల కాలంలో యాజమాన్యం అవసరం నిమిత్తం సర్ఫేస్‌లో విధులు కేటాయించిన కార్మికులకు అండర్ గ్రౌండ్ అలవెన్స్ కట్ చేయడం వల్ల తీవ్రమైన ఆర్థిక నష్టం జరిగిందని, 190 మస్టర్లు నిండక బదిలీ వర్కర్లు జనరల్ మజ్దూర్ ప్రమోషన్ పొందే అర్హత కోల్పోయే పరిస్థితులు ఏర్పడ్డాయని, వివిధ అనారోగ్య కారణాల వల్ల సీనియర్ కార్మికులు అవసరం నిమిత్తం సర్ఫేస్ పనిలో యాజమాన్యం కేటాయిస్తే ఒక యూనియన్‌కు సంబంధించి నాయకులు వారిని ఇబ్బందులు పెట్టడం శోయనీయమని అన్నారు. సర్ఫేస్‌లో ఏర్పడిన టెక్నిషియన్స్ ఖాళీలను వెంటనే పూరించాలని, మెడికల్ గ్రౌండ్ కింద ఉన్న జనరల్ మజ్దూర్



ఖాళీలను సీనియారిటీ కోటాలో భర్తీ చేయాలని విజ్ఞప్తి చేయనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో నాయకులు వెంకటేష్, రాములు, కూర తిరుపతి, శ్రీనివాస్, లెనిన్, రాజారాం, శ్రీనివాస్, సురేందర్, శ్రీకాంత్, రంజిత్ తదితరులున్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తుంది

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :

క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తుందని జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజ్యం అన్నారు. శనివారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జిల్లాలోని దివ్యాంగులకు క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి పి లక్ష్మీ రాజ్యం మాట్లాడుతూ క్రీడలతో ఉపాధి అవకా శాలు కలుగుతాయి. భవిష్యత్తులో మరింత శక్తితో ముందుకు వెళ్లడానికి తోడ్పడుతుందన్నారు. గ్రామీణ స్థాయి నుంచి మండల స్థాయి జిలా ్లస్థాయి రాష్ట్రస్థాయి జాతీయ స్థాయి నుంచి అంతర్జాతీయ స్థాయికి వెళ్ళవచ్చు అని సూచించారు. జాతీయ స్థాయిలో అంతర్జాతీయ స్థాయిలో రాష్ట్రస్థాయిలో ఎంపిక అవడం వలన విద్య ఉద్యోగ ఉపాధి లో మరింత మెరుగైన అవకాశాలు లభిస్తాయని అన్నారు. అత్యంత ప్రతిభ చూపిన క్రీడాకారులకు ఉద్యోగాలు స్పోర్ట్స్ మెరిటోరియస్ స్పెషల్ ప్రకటనలు కూడా ఉంటాయని తెలిపారు. బధిర, మానసిక, శారీరక, అంధ దివ్యాంగులకు వివిధ రకాలైన క్రీడా పోటీలను ప్రారంభించారు. క్యారం, షాట్ పుట్, రన్నింగ్, వీల్ చైర్ రన్నింగ్ లాంటి ఆటల పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో



జిల్లా దివ్యాంగుల సమితి నాయకులు మామిడాల నరేష్ మాదాసు రాజేష్ బాబు, వినయ్, రాము, శ్రీనివాస్ పరశురాములు, సిడిపిఓ లు ఉమారాణి, సుచరిత డిహబ్ కోఆర్డినేటర్ రోజా, సఖి అడ్మిన్ పద్మ, చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ పరమేశ్వర్, ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ఆన్లైన్ ఎంట్రీని పకడ్బందీగా చేయాలి

**-తహశీల్దార్ శ్రీలత**

రుద్రంగి ప్రభాతవార్త:



రుద్రంగి మండల కేంద్రంలోని సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా చేపడుతున్న వివరాలు ఆన్లైన్ ఎంట్రీని పకడ్బందీగా నిర్వహించాలని తాసీల్దార్ శ్రీలత అన్నారు. సోమవారం రుద్రంగి మండల కేంద్రంలోని తాసీల్దార్ కార్యాలయంలో ఆన్లైన్ ఎంట్రీపై తాసీల్దార్ శ్రీలత సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రొఫార్మా ప్రకారం సర్వే వివరాలు ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు. అనంతరం మండల కేంద్రంలో ఓటరు నమోదును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసీల్దార్ యాదగిరి, సీనియర్ అసిస్టెంట్ మధు, జూనియర్ అసిస్టెంట్ రాజకిషన్, ఆపరేటర్ శ్రీధర్ మరియు సాయి రెవెన్యూ సిబ్బంది, ఉన్నారు.

# పోగొట్టుకున్న సెల్ ఫోన్‌లు అప్పగింత

మానకొండూర్, ప్రభాతవార్త :

సెల్ ఫోన్లు పోగొట్టుకున్న బాధితుల ఫిర్యాదు మేరకు సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా పోయిన సెల్ఫోన్లను గుర్తించి 13 మంది బాధితులకు సెల్ ఫోను అందజేయడం జరిగిందని మానకొండూరు సిఐ లక్ష్మీనారాయణ శనివారం తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం.. కరీంనగర్ కు చెందిన గాజంగి నవీన్, మానకొండూరుకు చెందిన, పురం శ్రీకాంత్,దరిపెల్లి రాజు,బీహార్ కు చెందిన రోషన్ కుమార్,పచ్చునూర్ కు చెందిన నిలవేణి సాయిరాం,ఉత్తర ప్రదేశ్ కు చెందిన మమ్మద్ సులేఖాన్ పాటు పలు కొందరు తమ ఫోన్లు పోయాయని స్థానిక పోలీస్ స్టేషన్లో బాధితులు ఫిర్యాదు చేశారు. ఇచ్చిన ఫిర్యాదు మేరకు సీఈఐఆర్ పోర్టల్లో వివరాలు నమోదు చేసి పోయిన సెల్ఫోన్లను గుర్తించి వారికి అందజేయడం జరిగిందని తెలిపారు. ఎవరైనా తమ సెల్ఫోన్ పోగొట్టుకున్నా, దొంగతనానికి గురైనా ఫోన్ వివరాలు సీఈఐఆర్ పోర్టల్లో నమోదు చేసుకోవాలని సూచించారు. పోర్టల్ ద్వారా మొబైల్ తిరిగి పొందే అవకాశం ఉందని, దీనిని ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ సీఈఐ ఆర్ ఆపరేటర్ తిరుపతి ఉన్నారు

# సంక్షేమ కార్యక్రమాలపై కళాకారుల అవగాహన

సుల్తానాబాద్ ప్రభాతవార్త...



తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా మండలంలోని గర్రెపల్లి, చిన్నకల్వాల ,నారాయణపూర్, కొదురుపాక గ్రామాలలో తెలంగాణ సాంస్క ృతిక సారథి కళాబృందం ఆధ్వర్యంలో ప్రభుత్వం అందిస్తున్న ఆరు గ్యారంటీలు ,ప్రజా సంక్షేమ పథకాలు ,అభివృద్ధి కార్యక్రమాల పై గ్రామాలలో డబ్బు చప్పుళ్ళు ఆట పాటలతో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈనెల 19 నుండి 7 వరకు విజయోత్సవ కళాయాత్ర జిల్లావ్యాప్తంగా కొనసాగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో కళాకారులు మల్లేష్ గౌడ్, గుండ్ల స్నేహలత, బుర్ర శంకర్ గౌడ్, సలేంద్ర రాజన్న, ఢిల్లీ వెంకటస్వామి, నారగోని సరిత , కన్నురి రేణుక, సాయిళ్ళ శ్రీనివాస్, జక్కుల సప్న , శ్రీవల్లి తదితరులు పాల్గొన్నారు

# ఐఎన్‌టియుసి ఫిట్ కమిటీల ఏర్పాటు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సింగరేణి ఆర్జీ 2 ఏరియాకుకు సంబంధించి ఐఎన్‌టియుసి అన్ని గనుల, డిపార్ట్‌మెంట్‌ల ఫిట్ కమిటీలను ఏర్పాటు చేశారు. ఐఎన్‌టియుసి ఆర్జీ 2 వైస్ ప్రెసిడెంట్ కొత్త సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో యూనియన్ కార్యాలయంలో శనివారం సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా యూనియన్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ధర్మపురి హాజరై ఫిట్ కమిటీలను ప్రకటించారు. కార్యక్రమంలో విశిష్ట అతిథులుగా యూనియన్ జనరల్ సెక్రటరీ అక్రమ్, 15వ డివిజన్ కార్పొరేటర్ శంకర్ నాయక్, కాంట్రాక్ట్ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వడ్డెపల్లి దాస్, ఆర్జీ 1వైస్ ప్రెసిడెంట్ సదానందం, మార్కండేయ, అవినాష్ పాల్గొన్నారు. ఓసిపి 3 ప్రాజెక్ట్ సెక్రటరీగా ప్రసాద్, వికెపికి నున్న జగదీష్, ఏరియా వర్క్‌షాప్‌కు వంగ సురేష్, బేస్ వర్క్‌షాప్ ఓసిపి 3కి కరక శ్రీనివాస్, సిహెచ్‌పి3కి తిరుపతి, ఎస్అండ్‌డి ఫిట్ సెక్రటరీగా అరె శ్రీనివాస్, డ్రాగ్‌లైన్ సెక్షన్‌కు గొడిశెల సంపత్, ఆర్జీ 2 ఏరియా ఎస్అండ్‌పిసికి అరకాల శ్రీనివాస్, ఓసిపి 3 స్టోర్స్‌కు పాషా, జిఎం ఆఫీస్‌కు ఆడేపు సందీప్, 7ఎల్ఇపికి తాటి రాయమల్లులను ప్రకటిస్తూ నియామకపు ఉత్తర్వులు అందజేశారు.

# మృతురాలి కుటుంబానికి పరామర్శ

రామగిరి ప్రభాతవార్త:



రామగిరి మండలం కల్వచర్ల గ్రామానికి చెందిన చెందిన సుద్దాల పద్మ కుటుంబ సభ్యులను శనివారం మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరామర్శించారు. సీనియర్ బీఆరెస్ నాయకుడు ఆసం తిరుపతి అక్క పద్మ గుండెపోటుతో మృతిచెందగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి,తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్, మండల బీఆరెస్ పార్టీ అధ్యక్షుడు శెంకేషి రవీందర్,నాయకులు జక్కు రాకేష్, కాపురవేన భాస్కర్, మేడగొని రాజన్న, శేఖర్, సైండ్ల సత్యం, రాము, మట్ట రాజు తదితరులు ఉన్నారు.

# మండేపల్లిలో ఉచిత గుండె వైద్య శిబిరం

తంగళ్ళపల్లి,నవంబర్ 23,ప్రభాతవార్త:



తంగళ్ళపల్లి మండలం మండేపల్లి గ్రామంలో కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో శనివారం గౌడ సంఘం సభ్యులకు ఉచిత గుండె వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ శిబిరాన్ని గౌడ సంఘం నాయకులు ప్రారంభించారు.ఈ శిభిరంలో 150 మందికి బీపీ, షుగర్, ఈసీజీ,మొదలగు సూపర్ స్పెషాలిటీ డాక్టర్ హర్షిత్ వైద్య పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్బంగా మెడికవర్ సెంటర్ హెడ్ గుర్రం కిషన్ మాట్లాడుతూ గౌడ సంఘం సభ్యులకు, స్థానిక ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించాలన్న లక్ష్యంతోనే ఈ వైద్య శిబిరం నిర్వహించామని అన్నారు. అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ వైద్యాన్ని అందుబాటులోకి తేవడమే కాకుండా నిరంతర సేవలు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘ అధ్యక్షుడు గుర్రం బలరాం గౌడ్,పెద్ది లక్ష్మయ్య గౌడ్,పెద్ది బాలచంద్రం,ఆసుపత్రి మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్, శ్రీకాంత్, లక్ష్మీ రాజం తదితరులు పాల్గొన్నారు..

# ప్రభుత్వ పాఠశాలకు స్టీల్ వాటర్ క్యాన్‌లు అందజేత

తంగళ్ళపల్లి,నవంబర్ 23,ప్రభాత వార్త:



తంగలపల్లి మండలం జిల్లెల్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలకు ఎర్ర రాజు ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఎర్ర వినయ్,సభ్యులు స్టీల్ వాటర్ క్యాన్‌లను శనివారం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల సౌకర్యార్థం స్టీల్ వాటర్ క్యాన్లను అందించడం జరిగిందన్నారు. అనంతరం పాఠశాల సిబ్బంది ఎర్రరాజు ఫౌండేషన్ సభ్యులను శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమం 25కు వాయిదా

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

మంథని ప్రాంతంలో నవంబర్ 24న జరగాల్సిన ప్రజా పాలన విజయోత్సవాల కార్యక్రమంబ 25కు వాయిదా పడిందిన జిల్లా ఇన్‌ఛార్జి పౌర సంబంధాల అధికారి బి.జగన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తవుతున్న నేపథ్యంలో ప్రజా పాలనప్రజా విజయోత్సవాల కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తుందని, ఇందులో భాగంగా ఈ నెల 24న మంథనిలో జరగాల్సిన ప్రజా ప్రభుత్వం పిలిచింది కార్యక్రమం ఈ నెల 25కు వాయిదా పడిందని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు 25న మంథని శివ కిరణ్ గార్డెన్స్‌లో ప్రజా పాలన ప్రజా వియోత్సవాల కార్యక్రమం నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు జరుగుతున్నాయని, ఈ కార్యక్రమానికి మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ప్రజాప్రతినిధులు హాజరవుతున్నారని, ప్రజలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని పేర్కొన్నారు.

# విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాల పెంపుకు కృషి చేయాలి

**- విద్యా బోధనలో ప్రత్యేక శ్రద్ధ వహించాలి - విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించాలి**
**- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా - గంభీరావుపేట విద్యాలయాల ఆకస్మిక తనిఖీ**





**గంభీరావు పేట, ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలు, రెసిడెన్షియల్ విద్యాలయాల లో విద్యార్థుల అభ్యసనా సామార్థ్యాల పెంపుకు కృషి చేయాలని ఉపాధ్యాయులను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. శనివారం గంభీరావుపేట మండల కేంద్రంలోని కేజీ టు పీజీ మరియు దమ్మన్నపేటలోని మోడల్ స్కూల్ జూనియర్ కళాశాలలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను పలు అంశాలపై ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. వారి సందేహాలు నివృత్తి చేశారు. పాఠశాలలను తనిఖీ చేసి విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించారు. విద్యార్థుల హాజరుపై ఆరా తీశారు. ఉపాధ్యాయులు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి మ్యాథ్స్, సైన్స్, ఇంగ్లీష్ అంశాల్లో నిష్ణాతులను చేయాలిని సూచించారు. అనంతరం విద్యాలయ ఆవరణలో పరిశుభ్రత పనులు పరిశీలించారు. కిచెన్‌లోకి వెళ్లి కూరగాయలు, పండ్లు ఇతర పదార్థాల నాణ్యతను తనిఖీ చేశారు. పలు కూరగాయలు, పండ్లు నాణ్యతలను పరిశీలించారు. అనంతరం తరగతి గదులలోకి వెళ్లి ఉపాధ్యాయులు విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్న తీరును కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ వెంట పలువురు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# తెలంగాణ దర్శినిపై కలెక్టర్ సమీక్ష

**కరీంనగర్, ప్రభాతవార్త:** కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో శనివారం తెలంగాణ దర్శిని కార్యక్రమంపై పర్యాటక శాఖ కమిటీ సమావేశం కలెక్టర్ పమేలా సత్పతి అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమం కింద ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను పర్యాటక, చారిత్రక ప్రాంతాల సందర్శనకు తీసుకెళ్లనున్నారు. రెండో తరగతి నుంచి డిగ్రీ వరకు చదివే విద్యార్థులను నాలుగు కేటగిరీలుగా విభజించాలన్నారు..వారిని ఎకో టూరిజం, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్, వారసత్వ, సాంస్కృతిక ప్రదేశాలకు, పార్కులకు తీసుకెళ్లనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 202425 ఆర్థిక సంవత్సరంలో లక్ష మంది విద్యార్థులను పర్యాటక ప్రాంతాలకు తీసుకెళ్ళనున్నారు. కలెక్టర్ మాట్లాడుతూ పర్యాటక ప్రాంతాలకు విహారయాత్రలకు వెళ్లడం ద్వారా సంస్కృతి సంప్రదాయాలు, చారిత్రక ప్రదేశాలపై విద్యార్థులకు అవగాహన కలుగుతుందన్నారు. అనంతరం విద్యార్థులను తీసుకెళ్లే పర్యాటక ప్రాంతాల గురించి చర్చించారు. వీరితో పాటు అదనంగా జిల్లా నుంచి గిరిజన విద్యార్థులు 70 మంది వెళ్ళనున్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ (స్థానిక సంస్థలు), ట్రైనీ ఐఏఎస్ అజయ్ యాదవ్, బీసీ సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ నాగార్జున, ఆర్టీసీ ఆర్ఎం సుచరిత, డీఐఈఓ జగన్మోహన్ రెడ్డి, ఆర్కియాలజీ ఏడీ సాగర్, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి జనార్ధన్, దేవాదాయ, విద్యా శాఖ అధికారులు పాల్గొన్నారు.

# నేడు హుజురాబాద్‌కు మాజీ మంత్రి హరీష్‌రావు రాక



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** హుజురాబాద్ నియోజకవర్గంలో రోజురోజుకు రాజకీయ రంగు పులుముకుంటున్న అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య రాష్ట్రంలో జరుగుతున్న కాంగ్రెస్ పాలన తీరుతెన్నులపై, హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలకు వివరించడానికి కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గానికి మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే, ట్రబుల్ షూటర్‌గా పేరు గాంచిన తన్నీరు హరీష్‌రావు నియోజకవర్గంలో పర్యటించనున్నారు. వీణవంక, జమ్మికుంట మండలాల మీదుగా, హుజురాబాద్‌కు హరీష్‌రావు రావడానికి ఏర్పాట్లు చేసారు. హరీష్‌రావు వస్తున్న సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో గులాబి దండు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసారు. హరీష్‌రావు హైద్రాబాద్ నుండి నేరుగా ఆదివారం ఉదయం వీణవంకకు చేరుకుంటారు. అక్కడ అల్పహారం చేసిన అనంతరం సందర్శకులతో మాట్లాడి, జమ్మికుంట మీదుగా హుజురాబాద్‌కు బయలుదేరుతారని ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

**హరీష్ రాక.. రాజకీయ శ్రేణుల్లో చర్చ..** మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు హుజురాబాద్ నియోజకవర్గంలో పర్యటించడంపై రాజకీయ వర్గాల్లో ఆసక్తితో పాటు అనేక అంశాల్లో చర్చనీయాంశంగా మారింది. స్థానిక ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి దూకుడుతో, ఇప్పటికే అటు రాష్ట్రంలో, ఇటు నియోజకవర్గంలో అధికార, ప్రతిపక్ష పార్టీల నేతలు ఆరోపణలు, ప్రత్యారోపణలతో నియోజకవర్గం ముందుకు సాగిపోతుంది. ఇప్పుడు ట్రబుల్ షూటర్‌గా పేరుగాంచిన మాజీ మంత్రి హరీష్‌రావు, నియోజకవర్గంలో ఆకస్మికంగా పర్యటించడం ఏ అంశంపై నియోజకవర్గంలో అధికార ప్రభుత్వంపై అరోపణలు గుప్పిస్తాడోనన్న చర్చలు, నియోజకవర్గంలో గ్రామాగ్రామాన చోటు చేసుకుంటున్నాయి. హరీష్‌రావు రాక.. నియోజకవర్గంలో అందులో దళితవర్గాల్లో ప్రాధాన్యత సంతరించుకుంది. బిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్, హరీష్‌రావు, కౌశిక్‌రెడ్డిలతో పాటు టిఆర్ఎస్ అధినాయకులు కాం గ్రెస్ ప్రభుత్వంపై ప్రతినిత్యం విమర్శల వర్షం కురిపిస్తున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలో అమలుచేయడంలోను, ముఖ్యంగా రైతుల రుణమాఫీపై మాట్లాడుతారన్న అంశాలు చర్చకు వస్తున్నాయి. ప్రస్తుతం రాష్ట్రంలో మహబూబ్‌నగర్ జిల్లాలో ఫార్మసీ భూముల కేటాయింపు వ్యవహారం, హైద్రాబాద్‌లో హైడ్రా కూల్చివేతలపై హరీష్‌రావు విమర్శలు ఎక్కుపెడుతారని నియోజకవర్గంలో ప్రజలు చర్చించుకుంటున్నారు. ఆయన పర్యటన నేపథ్యంలో హుజురాబాద్ గులాబి పార్టీ నేతల్లో నూతన ఉత్సాహం, జోష్ చోటుచేసుకున్నాయి.

## పరిశ్రమల పరిధిలోని గ్రామాల్లో అవసరమైన వసతులు కల్పించాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష - ప్రతినిధులతో కన్వర్జెన్స్ సమావేశం**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** పరిశ్రమల పరిధిలో గల గ్రామాలు, మున్సిపల్ ఏరియాలలో కనీస వసతుల కల్పన బాధ్యతగా స్వీకరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ పరిధిలోని ఎన్టీపీసీ, సింగరేణి, ఆర్ఎఫ్‌సిఎల్, కేశోరాం సిమెంట్ ప్రతినిధులతో కన్వర్జెన్స్ సమావేశం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీతో కలిసి నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ జిల్లాలో ఎన్టీపీసీ, సింగరేణి, కేశోరాం సిమెంట్, ఆర్ఎఫ్‌సిఎల్ పరిశ్రమల పరిధిలో ఉన్న గ్రామాలలో పారిశుధ్యం, తాగునీటి సరఫరా, స్ట్రీట్ లైట్స్ మొదలగు అంశాల బాధ్యతను సదరు పరిశ్రమలు చేపట్టాల్సి ఉంటుందని కలెక్టర్ ఆదేశించారు. రామగిరి మండలం సెంటినరీకాలనీలో తాగునీటి సరఫరా పనులకు ప్రతిపాదనలు తయారు చేసి సమర్పించాలని కలెక్టర్ ఈఈ మిషన్ భగీరథ గ్రిడ్‌ను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి వీరబుచ్చయ్య, సంబంధిత అధికారులు, తదితరులున్నారు.




విలేకరులు కావలెను

ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.

అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత

పెద్దపల్లి : పెద్దపల్లి టౌన్, పెద్దపల్లి రూరల్,
ఎడ్యుకేషన్, మున్సిపల్ కార్పొరేషన్,
అంతర్గాం, రామగుండం,
జ్యోతి నగర్ ఎన్టిపిసి, సింగరేణి ప్రతినిధి.

సంప్రదించ వలసిన చిరునామా

జె. వెంకట రత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364

## దొంగను పట్టుకున్న మాతా శిశు ఆరోగ్య కేంద్రం సిబ్బంది

పెద్దపల్లి క్రైం, ప్రభాతవార్త.

పెద్దపల్లి మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో పేషంట్ల వద్ద నుంచి మొబైల్ ఫోన్స్, ఇతర సామగ్రిని వరుసగా దొంగిలిస్తున్న దొంగను శనివారం ఆసుపత్రి సిబ్బంది పట్టుకున్నారు. గత కొద్ది రోజులుగా ఆసుపత్రిలో వరుస దొంగతనాలు జరుగుతున్నాయని తెలిపారు. రోగులకు సంబంధించిన మొబైల్‌ఫోన్స్, ఇతర వస్తువులు అపహరించుకుపోతున్నారని చెప్పారు. ఈ నేపథ్యంలో శనివారం ఉదయం 4గంటల ప్రాంతంలో దొంగ ఆసుపత్రిలోనికి ప్రవేశించి రోగులకు సంబంధించిన మొబైల్ ఫోన్స్‌ను ఎత్తుకెళ్తుండగా, ఆసుపత్రి సిబ్బంది గుర్తించి అతన్ని పట్టుకొని స్థానిక పోలీసులకు అప్పగించారు. దీంతో పెద్దపల్లి పోలీసులు దీనిపై విచారణ కొనసాగిస్తున్నారు.

## మృతుని కుటుంబానికి బియ్యం అందజేత

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం కార్పొరేషన్ 10వ డివిజన్ పరిధి ఒజ్జా కత్తరయ్య అనే ఆటో డ్రైవర్ తండ్రి వొజ్జ చంద్రయ్య ఇటీవల మృతి చెందగా, గోదావరిఖని లక్ష్మీనరసింహ ఆటో యూనియన్ సభ్యుల విజ్ఞప్తి మేరకు శనివారం విహెచ్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, ఆటో యూనియన్ సభ్యులున్నారు.

## ఘనంగా ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ జన్మదిన వేడుకలు

భీమారం,ప్రభాతవార్త :

భీమారం మండలం వెంకట్రావుపేట గ్రామంలో బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ జన్మదినం పురస్కరించుకొని కేక్‌కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జర్నీ స్వచ్ఛంద



సంస్థ చైర్మన్,మాజీ సర్పంచ్ అంగడి ఆనంద్‌కుమార్,దళిత బహుజన సంఘాల నాయకులు బంగారు దీపక్,బిఆర్ఎస్ నాయకులు ఎండి నజీర్,కట్ట శేఖర్,మల్లారెడ్డి, రమేష్,తిరుపతి, రవీందర్,గంగాధర్,రాజు, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## చింతకుంట చెరువులో వింత చేప

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

జగిత్యాల పట్టణంలోని చింతకుంట చెరువులో చేపల వేటకు 100 మంది గంగపుత్రులు చేపలు పట్టడానికి వెళ్లగా జగిత్యాల పట్టణంలోని తులసినగర్‌కి చెందిన గంగపుత్రుడు కల్లూరి నవీన్‌కు సక్కనమౌత్ క్యాట్ ఫిష్ అరుదైన చేప వలకు చిక్కడం జరిగింది.ఆ చేపని చేపల మార్కెట్‌లోకి అమ్మకానికి తీసుకొని రాగా చేపలు కొనుగోలు చేయడానికి వచ్చిన వారు ఇలాంటి చేపను అరుదుగా చూడడం జరిగిందని అనుకుంటున్నారు.ఇలాంటి చేపలు అరుదుగా ఉంటాయని ఇవి ఎక్కువగా ఉష్ణ మండలంలోని మంచినీటిలో ఉంటాయి అని కల్లూరి నవీన్ చెప్పడం జరిగింది.దీనిని ఇంకా కామన్ ప్లేకో లేదా హైపో స్టోమస్ అని కూడా అంటారని వివరించారు.ఈ అరుదైన చేపని చూడడానికి ప్రజలు వచ్చి ఆసక్తికరంగా చూస్తున్నారు.

### నూతనంగా నియమించబడ్డ పశువైద్య అధికారులకు సన్మానం

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా పశువైద్య,పశు సంవర్ధక శాఖలో శనివారం నూతనంగా జగిత్యాల జిల్లాకు నియమింపబడ్డ పశువైద్య అధికారులకు వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్స్ సర్వీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుభాకాంక్షలు తెలిపి సన్మానం చేయడం జరిగిందని జగిత్యాల జిల్లా వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ సర్వీస్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ కొమ్మెర మనీషా పటేల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి మనోహర్,అసిస్టెంట్ డైరెక్టర్ డా.భోనగిరి నరేష్,పశువైద్యులను ఉద్దేశించి దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేషన్ ఉపాధ్యక్షులు డా.రాజేందర్‌రెడ్డి,జిల్లా అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ డా.శ్రీనివాస్,కోశాధికారి డా.సునీల్,ఉపాధ్యక్షులు డా.హిమజ,జాయింట్ సెక్రెటరీ డా.అశోక్,జిల్లా పశువైద్య అధికారులు అందరు పాల్గొన్నారు.

====

## 7 క్వింటాల రేషన్ బియ్యం పట్టివేత

కమలాపూర్, ప్రభాత వార్త:



మండలంలోని ఉప్పల్ గ్రామానికి చెందిన మాట్ల అశోక్, మాట్ల రమేష్, పోలు రమేష్ అనే ముగ్గురు వ్యక్తులు అక్రమంగా రేషన్ బియ్యాన్ని తరలిస్తున్నట్లు సమాచారం మేరకు వరంగల్ టాస్క్ ఫోర్స్, కమలాపూర్ పోలీసులు పట్టుకున్నట్లు కమలాపూర్ సిఐ హరికృష్ణ తెలిపారు. ఉప్పల్ రైల్వే స్టేషన్ సమీపంలో ఏడు క్వింటాల రేషన్ బియ్యాన్ని స్వాధీనపరుచుకొని మాట్ల అశోక్, మాట్ల రమేష్ అనే ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేయగా పోలు రమేష్ పరారీలో ఉన్నట్లు తెలిపారు. అక్రమ రేషన్ దందాను ఆపకపోతే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ తెలిపారు.

## ప్రభుత్వ పథకాల అమలు,అభివృద్ధి పనుల పరిశీలనకు శిక్షణ కలెక్టర్లు

.తంగళ్ళపల్లి,నవంబర్ 23,ప్రభాతవార్త

ఐఎఎస్ శిక్షణ కలెక్టర్లు శాఖపరమైన శిక్షణ కార్యక్రమంలో భాగంగా తంగళ్ళపల్లి మండలం బద్దెనపల్లి గ్రామంలో ప్రభుత్వ పథకాలు అమలు అభివృద్ధి పనుల పరిశీలన కై శనివారం శిక్షణ కలెక్టర్ టీం గ్రామానికి వచ్చారు.వీరు గ్రామంలో తేదీ 27 వరకు ఉండి వివిధ పనుల అమలు తీరును, అభివృద్ధిని పరిశీలిస్తారు.వీరి వెంట ఎంపీడీవో సత్యనారాయణ, సూపరిడెంట్ రమేష్ తదితరులు ఉన్నారు..

## 5 అంశాలపై భీమారం ఎమ్మార్వోకు వినతిపత్రం

భీమారం,ప్రభాతవార్త :



ధర్మ సమాజ్ పార్టీ అధినేత డా.విశారదన్ మహరాజ్ ఆదేశాల మేరకు శనివారం రోజు 5 అంశాలపై జగిత్యాల జిల్లా భీమారం మండల ఎమ్మార్వోకు వినతిపత్రం అందించారు.డిఎస్పి భీమారం మండల అధ్యక్షులు కోటేష్ మహరాజ్ మాట్లాడుతూ పేద ప్రజల జీవితాలు మౌలిక మార్పులు తీసుకురానటువంటి,ఈ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం,పేద ప్రజల జీవితాల్లో సమూలమైన మౌలిక మార్పులు రావాలి అంటే ధర్మ సమాజ్ పార్టీ ప్రవేశపెడుతున్న 5 గ్యారెంటీలు నాణ్యమైన ఉచిత వైద్యం,విద్య,ఉపాధి ఇల్లు భూమి అనే అంశాలపై ప్రభుత్వం శ్రద్ధ వహించి అర్హులైన తెలంగాణ ప్రజలందరికీ అమలయ్యేలా చూడాలని కోరారు.ఈ కార్యక్రమంలో అరవింద్ మహరాజ్,బాబు మహరాజ్,వెంకటేష్‌మహరాజ్,ప్రశాంత్ మహరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గాయత్రి యజ్ఞం

ఎండపల్లి,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కేంద్రంలోని కొత్తపేట గ్రామంలో కొత్తగా నిర్మించిన శివ భక్త మార్కండేయ ఆలయంలో ప్రతి ఒక్కరూ దైవ చింతనను అలవర్చుకోవాలని పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా కార్తీక పౌర్ణమి సందర్భంగా శ్రీవేదమాత గాయత్రి ట్రస్ట్ శాంతి కుంజ్ ఆల్ వరల్డ్ గాయత్రి వారి ఆధ్వర్యంలో శ్రీగాయత్రి యజ్ఞంలో అధిక సంఖ్యలో భక్తులుపాల్గొని అనంతరం అన్న ప్రసాదాలు స్వీకరించారు.

## వెనుగుమట్లలో బిజెపి నాయకులు సంబరాలు

గొల్లపల్లి,ప్రభాతవార్త :



మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి అఖండ విజయం సాధించడంతో గొల్లపల్లి మండలంలోని వెనుగుమట్ల గ్రామంలో బిజెపి నాయకులు స్వీట్లు పంపిణీ చేసుకొని టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా బిజెపి జగిత్యాల జిల్లా మాజీ కార్యవర్గ సభ్యులు ఏలేటి లింగారెడ్డి మాట్లాడుతూ దేశానికి మోదీ సారాధ్యమే అవసరమని ప్రజలు నిరూపించారన్నారు.ఈ కార్యక్రమంలో నేరెళ్ల లక్ష్మీనారాయణ,మార్త లవన్‌కుమార్,మెడి జగన్,నేరెళ్ల తిరుపతి,సామ అనంతరెడ్డి,దోమల చంద్రశేఖర్,నేరెళ్ల ఉమాకర్,జంగిలి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## నలుగురిపై కేసు నమోదు

కరీంనగర్ టౌన్, ప్రభాత వార్త:



మోసపూరితంగా,నకిలీ ధ్రువపత్రాలతో భూమి రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, యజమాని షేక్ అబూబకర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు,శనివారం కరీంనగర్ టూ టౌన్ పోలీసులు, నలుగురిపై కేసు నమోదు చేశారు...పోలీసుల కథనం మేరకు కరీంనగర్ ఫతేపురకు చెందిన షేక్ అబూబకర్ 1992 సంవత్సరంలో రేకుర్తి శివారులోని సర్వే నంబర్ 79/2 లో గల 8.12 ఎకరాల భూమిని, సాలెహా బి నుండి కొనుగోలు చేసి, ఆ భూమిని 1996 లో వెంచర్ గా మార్చి పలువురికి విక్రయించానని బాధితుడు తెలిపాడు. అయితే అందులో గల ప్లాట్ నెంబర్ 311 గా గల 200 గజాల స్థలాన్ని 1996 లో గొర్ల లక్ష్మి కి , ఆమె ఆ స్థలాన్ని 2010 లో మేడి శెట్టి లచ్చయ్య కు , మేడిశెట్టి లచ్చయ్య అతని అవసరాల నిమిత్తం 2011 లో గుర్రం బాలనరేందేర్ కు విక్రయించాడని బాధితుడు ఇచ్చిన ఫిర్యాదులో తెలిపాడు. ఆ ప్లాట్ నెంబర్ 311 పక్కనే గల 312, 313 ప్లాట్లు గా గల 400 గజాల స్థలం యజమాని అయిన షేక్ అబూబకర్ ఎవరికీ విక్రయించకుండా,తన పేరునే వుంచుకున్నాట్లు వివరించారు. ఈ 400 గజాల స్థలాన్ని కాజేయాలనే దురుద్దేశంతో తన స్థలానికి పక్క ప్లాట్ యజమాని గా ఉన్న గుర్రం బాలనరేందర్ (37) , గుర్రం రాజయ్య , ఉప్పు శ్రీనివాస్ , చీటీ ఉపేందర్ రావు లు పథకం ప్రకారం రేకుర్తి గ్రామ పంచాయతీ కార్యదర్శి సంతకం ఫోర్జరీ చేసి తప్పుడు ఇంటి నెంబర్ సృష్టించి, 2022 లో గంగాధర సబ్ రిజిస్ట్రర్ కార్యాలయం నుండి గిఫ్ట్ డీడ్ ద్వారా రెజిస్ట్రషన్ చేయించుకున్నారు. ఏ తర్వాత సప్లిమెంట్ డీడ్ ద్వారా 312, 313 ప్లాట్లను రిజిస్టర్ ఆఫీస్ నందు నమోదు చేపించి 312 ప్లాట్ ను చీటీ ఉపేందర్ రావు పేరున , 313 ప్లాట్ ను ఉప్పు శ్రీనివాస్ పేరున రిజిస్ట్రేషన్ చెపించుకున్నారు... ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు విచారణ చేపట్టి, ఫిర్యాదు చేసిన వ్యక్తి చెప్పిన విషయాలు నిజమేనని,నిర్ధారణ అవడంతో నలుగురు నిందితులు గుర్రం బాలనరేందర్,ఉప్పు శ్రీనివాస్,చీటీ ఉపేందర్ రావు,గుర్రం రాజయ్య లపై కేసు నమోదు చేసినట్లు టూ టౌన్ పోలీసులు తెలియజేశారు...అందులో గుర్రం రాజయ్య పరారీలో ఉండగా,మిగితా ముగ్గురిని రిమాండ్ కి తరలించినట్లు పోలీసులు వెల్లడించారు.

## మార్కెట్ యార్డ్ నిర్మాణానికి మంత్రికి వినతి

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండల కేంద్రంలో నూతన మార్కెట్ యార్డ్ నిర్మించాలని కోరుతూ గ్రామ పురోహితులు రాచర్ల పార్థసారథి శర్మ శనివారము మంత్రికి వినతి పత్రం అందజేశారు. మండలంలో పూర్తయిన అభివృద్ధి పనుల ను కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ప్రారంభించగా మార్కెట్ యార్డ్ మరియు లింగన్నపేట వాగు పై నిర్మిస్తున్న హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం పనులు సత్వరం పూర్తిచేసేలా కృషి చేయాలని వినతిపత్రంలో కోరారు. ప్రతినిత్యం మండల కేంద్రంలో కూరగాయల క్రయ విక్రయాలు జరుగుతుండి మార్కెట్ యార్డ్ లేక విక్రయదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారని వినతిపత్రంలో వివరించారు. మార్కెట్ యార్డ్ నిర్మాణము, హై లెవెల్ బ్రిడ్జి పనులు పూర్తి అయ్యేలా కృషి చేయాలని మంత్రికి అందజేసిన వినతిపత్రంలో విజ్ఞప్తి చేశారు.

## జాబితాపూర్‌లో రోడ్డు ప్రమాదం ఒకరికి తీవ్ర గాయాలు

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :

జగిత్యాల మండలంలోని రూరల్ గ్రామం జాబితాపూర్‌లో మెయిన్ రోడ్డు వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది.తిమ్మాపూర్ గ్రామానికి చెందిన ద్విచక్ర వాహనదారుడు జాబితాపూర్ గ్రామానికి చెందిన మహిళా రోడ్డు క్రాస్ చేస్తుండగా ద్విచక్ర వాహనదారుడు అపస్మారక స్థితిలోకి వెళ్లాడు.పరిస్థితి విషమించడంతో హైదరాబాద్ ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం. మహిళకు కాలుకి గాయంతో పాటు కాలు విరగడం జరిగింది.ప్రస్తుతం ఆమె పరిస్థితి నిలకడగా ఉంది.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## పెద్దపల్లి జిల్లా కోర్టు భవన నిర్మాణానికి 81 కోట్లు మంజూరు

### ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

పెద్దపల్లి ప్రభాతవార్త



పెద్దపల్లి: ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీని నెరవేర్చేందుకుగాను పెద్దపెల్లి జిల్లా కోర్టు భవన సముదాయ నిర్మాణానికి 81 కోట్ల రూపాయల నిధులు ప్రభుత్వం మంజూరు చేసిందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు ఒక ప్రకటనలో తెలిపారు. కోర్టు కాంప్లెక్స్ తో పాటు ఫ్యామిలీ కోర్టు, పోక్సో పోర్ట్ భవనాలను కూడా నిర్మించనున్నారని ఆయన పేర్కొన్నారు. పెద్దపెల్లి జిల్లా ఏర్పడిన తర్వాత జిల్లా కోర్టు ఏర్పడిందని, ఆ కోర్టు ప్రస్తుతం పాత కోర్టు భవనంలో కొనసాగుతున్నదని పేర్కొన్నారు. నూతన కోర్టు భవన నిర్మాణానికి కావలసిన స్థలాన్ని కూడా సేకరిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల సందర్భంగా కోర్టు భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయిస్తానని ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి 81 కోట్ల నిధులు మంజూరు చేయించాను అని పేర్కొన్నారు. కోర్టు భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి, జిల్లాకు చెందిన రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు గారికి, ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి గారికి ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అతి త్వరలో కోర్టు భవనానికి స్థల సేకరణ చేసి నూతన నిర్మాణాన్ని చేపడతామని ఎమ్మెల్యే విజయరమణ రావు పేర్కొన్నారు.

## కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి పరామర్శ

బచ్చన్నపేట, నవంబరు 23 (ప్రభాతవార్త) :

బాధిత కుటుంబాలను డీసీసీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి పరామర్శించారు. రోడ్డు ప్రమాదంలో మరణించిన మృతులు దూసరి సాయిబాబా, ఎనుగుల కరుణాకర్ తోపాటు ముసిని శ్రీనివాస్‌ల కుటుంబాలను, అలాగే అనారోగ్యానికి గురైన గడిపె సిద్దినర్సయ్య, తమ్ముడి శంకరయ్య లను కొమ్మూరి ప్రతాప్‌రెడ్డితోపాటు మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ శ్వేత వెంకటాచారి లు ఒక్కో కుటుంబానికి రూ.5వేలు చొప్పున అందచేశారు. మండలపార్టీ అధ్యక్షుడు నూకల బాల్‌రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ శ్రీనివాస్, మాజీ ప్రజాప్రతినిధులు వేముల వెంకటే, మసూద్, కట్కూరు గ్రామ శాఖ అధ్యక్షులు పుట్ట నర్సింహులు, పిట్టల శ్రీనివాస్, జ్యోతి భాస్కర్, ఎద్దు హరీష్, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలపై ప్రచార యాత్ర

రఘునాథపల్లి, నవంబరు 23 (ప్రభాతవార్త) :

ప్రజాపాలన ప్రజా విజయోత్స వాలను పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ సారథ్యంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల సందర్భంగా కళాయాత్రను ప్రభుత్వం నిర్వహిస్తుంది. ఈసందర్భంగా శనివారం రఘునాథపల్లి మండలంలోని గోవర్ధనగిరి, కోమల్ల, కంచనపల్లి గ్రామపంచాయతీల వద్ద ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలపై మహాలక్ష్మీ పథకం ద్వారా మహిళలకు ఉచిత సౌకర్యం, 200యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, వడ్డీలేని రుణాలు, రైతుల రుణమాఫీ, స్కిల్‌డెవలప్మెంట్ వేలాది ఉద్యోగాల కల్పన ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేసునతన్న సంక్షేమ పథకాలను, సాంస్కృతిక సారథి కళాకారులు ఆట పాటలతో ఆలపించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. పాల్గొన్న సాంస్కృతిక సారథి కళాకారులు, జనగామ శంకర్, పినమల సాంబయ్య, గడిపె బాలయ్య, భావండ్ల పల్లి చిరంజీవి, తిప్పర్తి శ్రీనివాసులు, ఎడవల్లి విజయ, ముక్కెర సంపత్‌కుమార్, బొమ్మెర రవి ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన సంక్షేమ గురుకుల బాలికల కళాశాల ఆకస్మిక తనిఖీ

పాలకుర్తి, నవంబరు 23 ప్రభాతవార్త :

పాలకుర్తి మండలం గూడూరు గ్రామంలో గిరిజన సంక్షేమ గురుకుల బాలికల కళాశాలను ఎంపీడీవో రాములు ఆకస్మిక తనిఖీ చేశారు. పరిసరాల పరిశుభ్రత, విద్యార్థులు ఆరోగ్యం, వంటగది సిబ్బంది పనితీరు స్టోర్ రూమ్‌ను పరిశీలించారు. అనంతరం ప్రిన్సిపాల్ రేణుక, ఎంపీడీవో విద్యార్థితో కలిసి సహపంక్తి భోజనం చేశారు. తరగతి గదులను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడి వారికి భవిష్యత్ మార్గ నిర్దేశం చేశారు.

## కొరకు సన్నాహక సమావేశం

బోనకల్. ప్రభాతవార్త,

డిసెంబర్ 1న జరిగే మాలల సింహగర్జన సభ కోసం బోనకల్ మండల కేంద్రంలో గల సాయిబాబా కళ్యాణ మండపం నందు రేపు ఉదయం 11 గంటలకు మాల మహానాడు మండల సన్నాక సమావేశం ఏర్పాటు చేసినట్లు మాల మహానాడు మండల కన్వీనర్ బందెల ముత్తయ్య తెలిపారు

## బిసి, ఎస్‌సి, ఎస్‌టి, మైనార్టీ జిల్లా కార్యదర్శిగా బుర్ర సోము


బోయినిపల్లి, ప్రభాత వార్త:



బోయినిపల్లి మండలం ఆల్ ఇండియా తెలంగాణ బిసి, ఎస్‌సి, ఎస్‌టి, మైనార్టీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లాకు చెందిన ప్రముఖ సోషల్ వర్కర్ తడగొండ గ్రామానికి చెందిన బుర్ర సోము ని కరీంనగర్ జిల్లా కార్యదర్శిగా నియమించారు. ఆల్ ఇండియా బిసి, ఎస్‌సి, ఎస్‌టి, మైనార్టీ సంక్షేమ సంఘం, శాశ్వత తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కొత్త విజయ భాస్కర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జ్యోతి రావు పూలే, బాబా సాహెబ్ అంబేద్కర్, కొమురం భీమ్, అబ్దుల్ కలాం ఆశయాలకు అనుగుణంగా రాష్ట్రంలోని బిసి, ఎస్‌సి, ఎస్‌టి, మైనార్టీలకు నా వంతు సేవలు ఎల్లప్పుడు అందిస్తానని బుర్ర సోము హామీ ఇచ్చారు.

## భారీ బందోబస్తు నడుమ చెక్కులను పంపిణీ చేసిన ప్రణవ్

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలంలో మన ఊరు - మన కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేస్తానని శుక్రవారం హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జీ వొడితల ప్రణవ్ ప్రకటన చేయగా వెంటనే స్థానిక ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అడ్డుకుంటామని సవాల్ చేయడంతో శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా శనివారం ఏఎస్పి శ్రీనివాస్ జీ ఆదేశానుసారం జమ్మికుంట రూరల్ సిఐ సురేష్, ఎస్ఐ తోట తిరుపతి ఆధ్వర్యంలో 80 పోలీసులను బందోబస్తు ఏర్పాటు చేయగా నియోజకవర్గ ఇంచార్జీ ప్రణవ్ మండలంలో కనపర్తి, వల్భాపూర్, వీణవంక, రెడ్డిపల్లి, ఎలబాక తో పాటు 13 గ్రామాల్లో 9 లక్షల 20వేల విలువ గల 26 చెక్కులను ఇంటింటికి వెళ్ళి లబ్ధిదారులకు అందజేశారు.

### -- గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా.... ప్రణవ్...

గ్రామ సమస్యల పరిష్కారమే తమ ప్రభుత్వ ప్రధాన ఉద్దేశ్యమని, ప్రజల్లోకి వెళ్ళి సంక్షేమ పథకాలను అందజేస్తున్నామని హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ అన్నారు. మన ఊరు మన కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా కార్యకర్తలకు, ప్రజలకు భరోసా ఇస్తూ గ్రామాల్లో ప్రధాన సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నామని అన్నారు. అలాగే సమగ్ర కులగణన ద్వారా మరిన్ని ప్రయోజనాలు తీసుకురావడానికి ఉపయోగపడుతుందని, ఈ సర్వే పట్ల అవగాహన లేని వ్యక్తులు సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారం చేస్తున్నారని, దీని పై ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదన్నారు. మండలానికి 78 లక్షల అభివృద్ధి నిధులు వచ్చాయని, మరిన్ని నిధులు తీసుకువచ్చి అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ పిసిసి మెంబర్ భగవాన్ రెడ్డి, సీనియర్ నాయకులు సాహెబ్ హుస్సేన్, గంగాడి తిరుపతి రెడ్డి, చిన్నాల ఐలయ్య, రఘుపాల్ రెడ్డి, మాజీ డైరెక్టర్ నల్ల కొండల్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ లు శ్రీపతి రెడ్డి, సునీల్, సతీష్, రషీద్, నల్లగోని వీరయ్య, నాగిడి రాం రెడ్డి, పత్తి సమ్మిరెడ్డి, పైడి కుమార్ తో పాటు వివిధ గ్రామాల నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు దాతల సహకారం

బచ్చన్నపేట, నవంబరు 23 (ప్రభాతవార్త) :

బచ్చన్నపేట మండలంలోని ప్రాథమికోన్నత పాఠశాల దబ్బకుంటపల్లిలో ఇటీవల బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయుల సహకారంతో విద్యార్థిని విద్యార్థులకు స్కూల్ డ్రెస్సులు, టై బెల్టు ఐడీ కార్డులు, పాఠశాల పూర్వ విద్యార్థి గొండ్ల దినేష్ సహకారంతో రూ.20వేలు విలువైన మైకోసెట్ పాఠశాలకు అందించారు. దినేష్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి దాతలు ముందుకు రావాలని కోరారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అమీర్, ఉపాధ్యాయులు గొట్టె కనకయ్య, శ్రీవిద్య, దీక్షిత, మమత, బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు రత్నం, రఘుమూర్తి, రజిత, ప్రవీణ్ పాల్గొన్నారు.

## రేపు కమలాపూర్ మార్కెట్ కమిటి ప్రమాణ స్వీకారోత్సవం

### -- హాజరు కానున్న మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్

కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటి నూతనంగా ఎన్నికైన పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమం నవంబర్ 25న మధ్యాహ్నం 2.30 గంటలకు కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ యార్డులో జరగనుంది. ఈ వేడుకకు పలువురు ప్రముఖులు హాజరవుతారు. వీరితో సహ ముఖ్య అతిథిగా రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, మానకొండూరు శాసన సభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ, కూడా చైర్మన్ ఇనుగాల వెంకట రామిరెడ్డి, హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు, ఇతర ముఖ్య కాంగ్రెస్ నాయకులు హాజరవుతున్నారు. ఈ కార్యక్రమానికి రైతులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ఇతర భాగస్వాములు అధిక సంఖ్యలో హాజరుకానున్నారు. ప్రమాణ స్వీకార కార్యక్రమం కొత్త పాలకమండలి పదవీకాలం ప్రారంభాన్ని సూచిస్తుంది. ఇది ఈ ప్రాంతంలో ఒక ముఖ్యమైన సంఘటనగా భావిస్తున్నారు. కావున ఈ కార్యక్రమానికి సంబంధిత వర్గాలందరూ అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని గుండపు చరణ్ పటేల్, మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు బాలసాని రమేష్ గౌడ్, మాజీ ఎంపిటిసి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోరారు.

## ఫుట్‌పాత్‌లు ఆక్రమిస్తే కఠినచర్యలు తప్పవు

జనగామ టౌన్, నవంబరు 23 ప్రభాతవార్త :

జనగామ పట్టణంలో రైల్వేస్టేషన్ నుంచి బస్టాండ్ సెంటర్‌లో ఫుట్‌పాత్‌లను ఆక్రమించి వ్యాపారాలు చేసే వారిపై కఠినచర్యలు తీసుకుంటామని జనగామ సీఐ పి.దామోదర్‌రెడ్డి హెచ్చరించారు. రైల్వేస్టేషన్ ప్రాంతంలో ఫుట్‌పాత్‌లను ఆక్రమించి వ్యాపారాలు చేస్తున్న వారికి పోలీసులు, మున్సిపల్ అధికారులు శనివారం కౌన్సిలింగ్ నిర్వహించారు. అనంతరం ఫుట్‌పాత్ ఆక్రమణలను తొలగింపచేశారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చేయడంలో వ్యాపార, వాణిజ్య వర్గాలతోపాటు ప్రజలు కూడా పోలీసులకు, మున్సిపల్ వారికి సహకరించాలని సీఐ దామోదర్‌రెడ్డి సూచించారు. ఫుట్‌పాత్ ఆక్రమణలు తొలగించే కార్యక్రమంలో ఎస్ఐలు రాజేష్, చెన్నకేశవులు సిబ్బంది పాల్గొన్నారు.

## సర్వే సమాచారమును తప్పులు లేకుండా డేటా ఎంట్రీ చేయాలి

### - తహసిల్దార్ జ్యోతి

మేళ్లచెరువు నవంబర్ 23 (ప్రభాతవార్త)

స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో, మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఆన్‌లైన్ డేటా ఎంట్రీ కార్యక్రమాలను తహసిల్దార్ పోలేని జ్యోతి పరిశీలించారు.ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల వివరాలు ప్రతి ఇంటిలో నమోదు చేసిన కుటుంబ సమాచారాన్ని ఆన్‌లైన్ డేటా ఎంట్రీలో తప్పులు లేకుండా, పొరపాట్లు లేకుండా శ్రద్ధగా నమోదు చేయాలని డేటా ఎంట్రీ ఆపరేటర్లను కోరారు. మండలంలోని అన్ని కుటుంబాల సమాచారాను ముమ్మరంగా ఆన్‌లైన్ డేటా ఎంట్రీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ఖాజా అజ్గర్ అలీ, డేటా ఎంట్రి ఆపరేటర్లు పాల్గొన్నారు.

## ఎండిఆర్ పాఠశాలలో విద్యార్థులకు ఉచిత దంత వైద్యపరీక్షలు

### - సిరి డెంటల్ హాస్పటల్ ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య పరీక్షల నిర్వహణ

హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 23 (ప్రభాతవార్త)



హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన సిరి డెంటల్ హాస్పటల్ ఆధ్వర్యంలో శనివారం ఎండిఆర్ పాఠశాల విద్యార్థులకు ఉచిత దంత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో డెంటల్ డాక్టర్ కె.మల్లీశ్వరి విద్యార్థినీ, విద్యార్థులకు దంత సంరక్షణ తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించడంతోపాటు పళ్లు పుచ్చిపోకుండా తినే ఆహారపదార్థాలను, అలవాట్లను వివరించారు. 450 మంది విద్యార్థులకు ఈ సందర్భంగా వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు, పేస్టులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిరి డెంటల్ హాస్పటల్ మేనేజ్మెంట్ డైరెక్టర్ సన, మౌనిక, ఎండిఆర్ స్కూల్ కరస్పాండెంట్ మేరెడ్డి దామోదర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ నలబోలు భూపాల్‌రెడ్డి, ఏవో పింగళి నర్సిరెడ్డి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.